ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

శ్రీకాకుళం

16

ఆదివారం 7 జనవరి 2018

శనివారం గరిష్ట ఉష్ణోగ్రత 24.0 । కనిష్ఠం 14.0





శ్రీకాకుళంలో మొదటి బహుమతి విజేత ఆశాజ్యోతి వేసిన ముగ్గు

ముగ్గు మనోహరం

- కన్నులపండువగా 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ముత్యాల ముగ్గులపోటీలు
- శ్రీకాకుళం, పలాస కేంద్రాలకు భారీగా తరలివచ్చిన నారీమణులు


పలాసలో ముగ్గులను పరిశీలిస్తున్న మంత్రి అచ్చెన్న, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష, ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జి పూడి రాజేశ్వరరావు

(శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి/ శ్రీకాకుళం సిటీ/ పలాస, జనవరి 6)

జిల్లాకు ముందే సంక్రాంతి పండగ వచ్చేసింది. రంగురంగుల హరివిల్లులు కొత్త కాంతులను తీసుకువచ్చాయి. 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ఆధ్వర్యంలో శనివారం శ్రీకాకుళం, పలాస కేంద్రాల్లో నిర్వహించిన ముగ్గుల పోటీలకు భారీ ఎత్తున మహిళలు తరలివచ్చారు. విభిన్న ఆకృతులు, సందేశాలతో ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. తెలుగుజాతి సంస్కృతి, సంప్రదాయాలు గుర్తుకుతెచ్చేలా ముగ్గులతో సందడి - మిగతా 2లో


శ్రీకాకుళం: ముగ్గులపోటీలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు


పలాసలో మొదటి బహుమతి విజేత సునీత వేసిన ముగ్గు

మంత్ర ముగ్గులు! మధ్యపేజీలో


రాజాం సీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు

కేజీబీవీ విద్యార్థినుల ఇంటిబాట

- మూడు రోజుల సెలవులు
- పెరిగిన బాధితుల సంఖ్య
- అధికారులు, నాయకులు పరామర్శ

6లో

పండగ వస్తోంది.. పైసల్లేవ్!

- జిల్లాలోని బ్యాంకుల్లో తీవ్ర నగదు కొరత
- ఎఫ్‌డిఆర్ ప్రభావంతో ప్రజలకు ఇక్కట్లు

శ్రీకాకుళంలో ఏటీఎం వద్ద రద్దీ



(శ్రీకాకుళం లీగల్)

సంక్రాంతి సమీపిస్తోంది. ఖాతాల్లో డబ్బులు ఉన్నా.. చేతిలో చిల్లిగవ్వలేని దుస్థితి. ఇప్పుడంతా నగదురహిత సేవలు కావడం..ఏటీఎంల్లో డబ్బులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వారంరోజులుగా ఏటీఎంలలో నగదు నిల్వలు లేవు. జిల్లాలో సుమారు 35బ్యాంకులు 378 శాఖల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. 410 ఏటిఎంల ద్వారా ఆర్థిక లావాదేవీలు చేపడుతున్నాయి. వీటిలో నగదు నిల్వలు లేక వేలాది మంది ఖాతాదారులు ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రతీరోజూ ఏటీఎంల వద్దకు వెళ్లడం... నగదు - మిగతా 14లో


నిర్వాసితుల కాలనీలో పర్యటిస్తున్న జేసీ చక్రధర్‌బాబు

ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పిస్తాం

- అర్హులందరికీ ప్యాకేజీలు
- నిర్వాసితుల కాలనీల్లో మౌలిక వసతులు
- జేసీ చక్రధరబాబు

7లో

సంక్రాంతి ప్రాధాన్యం ...



సంక్రాంతి ప్రాధాన్యం తెలియజేసేలా 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి' ప్రతిఏటా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం. 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక మనసును హత్తుకునే వార్తాకథనాలు ఇవ్వడంతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు కృషిచేయడం ప్రశంసనీయం. వచ్చే ఏడాది 'ఆంధ్రజ్యోతి' ముగ్గుల పోటీలకు నేనే స్వయంగా యువతులు, మహిళలకు శిక్షణ ఇచ్చి పంపుతా.

- జి.లక్ష్మీదేవి,ఎమ్మెల్యే, శ్రీకాకుళం


'ఆంధ్రజ్యోతి' కృషి ప్రశంసనీయం



'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి' ప్రతిఏటా ముత్యాలముగ్గుల పోటీలు నిర్వహించి మన పురాతన సంప్రదాయాలను గుర్తుకు తెస్తుంది.ముగ్గులు జీవితంలో భాగస్వామిగా ఉన్నాయి. చుక్కలు కలిపిన విధంగానే జీవితం కూడా సక్రమంగా కలుపుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇటువంటి పోటీలు మహిళలకు చాలా అవసరం.

- కొర్ల కన్నారావు, గాయత్రి మాన్సన్స్ ఎస్టేట్స్ ఎండీ

మంచి సంప్రదాయం



ముగ్గులు పోటీలు నిర్వహించడం మంచి సంప్రదాయం. ఇళ్ల ముందు ముగ్గులు వేసే మహిళలను ఒకే వేదిక పైకి తీసుకువచ్చి రంగవల్లులు వేయించడం సాహసమైన నిర్ణయం. దీనివల్ల ఇతరులకు ముగ్గులు వేయాలన్న ఆలోచన వస్తుంది.

-కె.కవిత,మాజీ ఎంపీపీ, మందస

కొత్తగా ఉంది



ఒకేవేదికపై వందలాది మహిళలు ముత్యాలాంటి ముగ్గులను ఆసక్తిగా వేయడం కొత్తగా అనిపించింది. సంక్రాంతి శోభ అప్పుడే వచ్చిందన్న భావన కలిగింది. ఇంతమంచి అవకాశాన్ని కల్పించిన 'ఆంధ్రజ్యోతి' యాజమాన్యానికి ధన్యవాదాలు.

-సీదిరి శ్రీదేవి, గాయత్రి ఎస్టేట్స్

కొత్త ముగ్గులు రావాలి



మహిళలు కొత్త ముగ్గులు వేయడానికి ముందుకు రావాలి. ప్రస్తుతం నిర్వహిస్తున్న పోటీలతో ఎన్నో కొత్త విషయాలు తెలుసుకున్నాం. ముఖ్యంగా విద్యార్థులు కూడా ముగ్గులు వేయడానికి ఆసక్తి చూపిస్తుండడం అభినందనీయం.

- టి.ప్రవీణకుమారి, లెక్చరర్, ఎస్‌బీఎస్‌వైఎం కళాశాల

సంస్కృతిని కాపాడుకుందాం

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ముగ్గుల పోటీలు నిర్వహించిన 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి' కి అభినందన
- సంప్రదాయాలను కాపాడడంలో ముందుందని ప్రశంస

పలాస, జనవరి6: 'మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది. ప్రపంచ దేశాలు హిందూ సంస్కృతి, సంప్రదాయాల వైపు తొంగిచూస్తున్నాయి. ప్రత్యేకంగా 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి' ప్రతి ఏటా నిర్వహిస్తున్న సంక్రాంతి ముగ్గుల పోటీలు మన సంప్రదాయాలను గుర్తుకు తెస్తున్నాయి' అని రాష్ట్ర బీసీ, రవాణాశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి' ఆధ్వర్యంలో గాయత్రి మాన్సన్స్ ఎస్టేట్స్‌లో శని వారం నిర్వహించిన ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథులుగా మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, గతంలో డిసెంబరు నెల వస్తే ఏ వీధి లో చూసినా ముత్యాల ముగ్గులు, గంగిరెద్దులు, గంటల సాయిబు వంటివి కనిపించేవని, కాని నేడు అవన్నీ కనుమరుగవడం ఆవేదన కలిగిస్తుందన్నారు. ఇది చాలా ప్రమాదకరమని, ప్రభుత్వం మన సంస్కృతిని కాపాడేందుకు, సంప్రదాయ కళలను బతికించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా సంప్రదాయాలను కాపాడడంలో ముందున్న 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి'ని మంత్రి అచ్చెన్నాయుడు అభినందించారు.



మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

సామాజిక స్పృహ గొప్పది



'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి' సామాజిక స్పృహ ఎంతో గొప్పది. తమను ముగ్గుల పోటీల్లో భాగస్వామ్యం చేయడం సంతోషంగా ఉంది. శ్రీకాకుళం జిల్లా మహిళలు వైజాగ్‌కు ధీటుగా ఫ్యాషన్స్‌కు మొగ్గుచూపడం మంచి ట్రెండ్.

- గోపీనాథ్‌రెడ్డి, ఎస్ఆర్ షాపింగ్ మాల్ అధినేత

ముగ్గు.. మనోహరం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాలముగ్గుల పోటీలకు టేస్ట్ పార్టనర్‌గా గోల్డ్‌డ్రాప్, ఫ్యాషన్ పార్ట్‌నర్‌గా డిగ్‌సేల్, హెల్త్ పార్ట్‌నర్‌గా అమృతబిందు వ్యవహరించాయి. శ్రీకాకుళం పట్టణంలో నిర్వహించిన పోటీలకు ఎస్.ఆర్.షాపింగ్ మాల్, పలాసలో పోటీలకు గాయత్ని మాన్సన్స్ ఎస్టేట్ స్పాన్సర్లుగా సహకారమందించాయి. శ్రీకాకుళంలోని ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో పోటీలు జరగ్గా 68 మంది, పలాసలో గాయత్రి మాన్సన్స్ ఎస్టేట్ మైదానంలో జరిగిన పోటీల్లో 127 మంది పాల్గొన్నారు. వీరంతా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి ఉత్సాహంగా రకరకాల ముగ్గులు వేశారు. శ్రీకాకుళంలో ఉంటోన్న ఓ స్కాట్లాండ్ మహిళ ఈ పోటీలు గురించి తెలుసుని స్వయంగా వచ్చారు. ముగ్గుల పోటీలను చూసి ముచ్చటపడి తనుకూడా స్వయంగా ముగ్గువేశారు. పలాస-కాశీబుగ్గ జంటపట్టణాల్లో ఉన్న అనేక డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థినిలతో పాటు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారు.

ఈ కార్య క్రమాల్లో.. శ్రీకాకుళంలో ఆంధ్రజ్యోతి బ్రాంచి మేనేజర్ ఆర్.సోమశంకరరావు, బ్యూరో ఇన్‌చార్జి చుక్కా అప్పారావు, యాడ్ మేనేజర్ ఉమామహేశ్వరరావు, సర్క్యులేషన్ మేనేజర్ అనంతకుమార్, స్టాఫ్ రిపోర్టర్ సురేష్, శేఖర్, పలువురు నగర విలేకరులు పాల్గొన్నారు. పలాసలో ఎడిషన్ ఇన్‌చార్జి పూడి రాజేశ్వరరావు, గాయత్రి ఎస్టేట్స్ డైరెక్టర్ కొర్ల కన్నారావు, సీదిరి శ్రీదేవి, మందస మాజీ ఎంపీపీ కొర్ల కవిత, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, దువ్వాడ శ్రీకాంత్, బోర క్రిష్ణారెడ్డి, తమ్మినాన గంగారామ్, గాయత్రి మాన్సన్స్ ఎస్టేట్స్ సిబ్బంది దుంపల శంకరరావు, కంచరాన కుశరాజు, చిగిలపల్లి పాపారావు, జి.ఉపేంద్ర, ఎ.ప్రసాదరావు, కాశీబుగ్గ డీఎస్పీ ఎస్.రాఘవ, సీఐ కె.అశోక్‌కుమార్, ఆంధ్రజ్యోతి విలేకరులు, సర్క్యులేషన్, యాడ్స్ సిబ్బంది.. బి.రవీంద్ర, వి.సత్యం, జి.శ్రీనివాసరావు, బి.ప్రసాదరావు, ఎస్.హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయనిర్ణేతలు, ముఖ్యఅతిథుల పర్యవేక్షణలో..

శ్రీకాకుళం, పలాస.. కేంద్రాల్లో ముగ్గుల పోటీలను న్యాయనిర్ణేతలు, ముఖ్యఅతిథులు పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. శ్రీకాకుళంలో పోటీలకు జిల్లా ఖజానాశాఖ డిప్యూటీ డైరెక్టర్ నిర్మలాకుమారి, జిల్లా ప్రణాళిక అధికారి ప్రసన్న, ఉమెన్స్ కళాశాల వైస్‌ప్రిన్సిపల్ జ్యోతిఫ్రెడ్రిక్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే గుండలక్ష్మీదేవి, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ వి.శ్యామలాదేవి హాజరయ్యారు. ఈ పోటీలను జిల్లాపరిషత్‌చైర్మన్ చౌదరిధనలక్ష్మి, ఎస్ఆర్‌షాపింగ్ మాల్ అధినేత గోపీనాథ్‌రెడ్డి తిలకించారు. కాగా ఎస్ఆర్ షాపింగ్‌మాల్ అధినేత గోపీనాథరెడ్డి అందరినీ ఆశ్చర్యపరుస్తూ పోటీల్లో పాల్గొన్నవారందరికి తమ షాపింగ్ మాల్ తరుపున బహుమతులు ఇవ్వనున్నట్టు ప్రకటించారు. పాల్గొన్నవారి ఫోన్ నెంబర్లకు సంక్షిప్త సందేశాలు పంపి బహుమతులు అందజేస్తామని చెప్పి వారిలో ఆనందం నింపారు.

● పలాసలో మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గౌతుశిరీష, ప్రముఖ వైద్యులు సీదిరి అప్పలరాజులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా హిస్టరీ అధ్యాపకురాలు టి.ప్రవీణకుమారి, తెలుగుఉపాధ్యాయురాలు ఎ.కవిత, జువాలజీ లెక్చరర్ ఎం.ప్రమీల వ్యవహరించారు. మందస మండలం పట్టులోగాం ఆశ్రమ పాఠశాలల విద్యార్థినులు ప్రదర్శించిన థింసా నృత్యం ముత్యాలముగ్గుల పోటీలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మధ్యాహ్నం 1గంట నుంచి అరగంట పాటు థింసా నృత్యాన్ని ప్రదర్శించడం ఆహూతులంతా ఆనందభరితులయ్యారు. రాష్ట్ర బీసీ, రవాణాశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్నాయుడు థింసా నృత్యం చేస్తున్న వారిని అభినందించడంతో పాటు వారితో కాలుకలిపారు. ఆంధ్రజ్యోతి పలాస కంప్యూటర్ ఆపరేటర్ ఈశ్వర్‌పాత్రో తన మిమిక్రీతో అలరించారు.



శ్రీకాకుళంలో విజేతలు వీరే..

విజేతలు వీరే...

శ్రీకాకుళం కేంద్రంలో.. గుడివీధికి చెందిన మొసలకంటి ఆశాజ్యోతి ప్రథమ విజేతగా నిలిచారు. బలిజేపల్లివారి వీధికి చెందిన వీకే జ్యోతి ద్వితీయస్థాయి, నరసన్నపేటకు చెందిన వైశ్యరాజు మణిమాల తృతీయస్థాయి విజేతగా నిలిచారు. పలాస కేంద్రంలో.. స్థానిక 12వవార్డుకు చెందిన జి.సునీత ప్రథమ స్థానం, మందస మండలం హరిపురానికి చెందిన జె.అనూష ద్వితీయ స్థానం, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 15వవార్డుకు చెందిన కె.హారిక తృతీయస్థానాల్లో నిలిచారు. ఈ రెండు కేంద్రాల్లోనూ బహుమతులుగా ప్రథమస్థాయి విజేతకు రూ.5వేలు, ద్వితీయ విజేతకు రూ.3వేలు, తృతీయ విజేతకు రూ.2 వేలు చొప్పున అందజేశారు. శ్రీకాకుళంలో మరో ఐదుగురికి ప్రోత్సాహక బహుమతులను ఎస్సార్ షాపింగ్ మాల్ అధినేత గోపీనాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మీదేవి చేతుల మీదుగా, పలాసలో నగదు బహుమతులను స్థానిక నేత సీదిరి అప్పలరాజు, స్పాన్సర్ కన్నారావు చేతుల మీదుగా అందించారు.



శ్రీకాకుళంలో ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న ఎస్ఆర్ షాపింగ్‌మాల్ అధినేత గోపీనాథ్‌రెడ్డి, ఆంధ్రజ్యోతి బీఎం సోమశంకరరావు తదితరులు



పలాసలో మంత్రి అచ్చెన్నకు జ్ఞాపికను అందజేస్తున్న కొర్ల కన్నారావు



ముగ్గులను పరిశీలిస్తున్న దృశ్యం

కళలు అంతరించిపోకూడదు



సంప్రదాయ కళలు అంతరించిపోకూడదు. వీటిని రక్షించే బాధ్యత పత్రికలు కూడా తీసుకోవాలి. ప్రభుత్వ పరంగా సంప్రదాయ కళలను ప్రోత్సహించాలి.

- ఎ.కవిత, తెలుగు ఉపాధ్యాయురాలు, జడ్పీ హైస్కూల్, కాశీబుగ్గ.

ప్రభుత్వం చొరవ తీసుకోవాలి



సంస్కృతి, సంప్రదాయలను కాపాడే ప్రతి అంశాన్నీ ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవాలి. వాటిని రక్షించే ప్రయత్నం చేస్తేనే భావితరాలకు మన సంపద అందించే వారం అవుతాం.

-ఎం.ప్రవీణ, లెక్చరర్, మేథా కళాశాల, కాశీబుగ్గ



శ్రీకాకుళంలో కన్సోలేషన్ బహుమతులు అందజేస్తున్న దృశ్యం

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

కోటబొమ్మాళి, జనవరి 6 : ఆర్‌డబ్ల్యూఎస్‌లో కాంట్రాక్ట్ బోర్ మెకానిక్‌గా పనిచేస్తున్న పి.శేఖర్(30) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్టు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శేఖర్ మృతదేహం మూలపేట, లక్కందిడ్డి గ్రామాల మధ్యలోని రైల్వేట్రాక్ వద్ద పడి ఉన్నట్టు సమాచారం. శేఖర్ రెండు రోజులుగా విధులకు హాజరుకాలేదని, రైల్వేట్రాక్‌పై మృత దేహం ఉన్నట్టు శనివారం సమాచారం వచ్చిందని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కనకేశ్వరరావు తెలిపారు. మృతదేహాన్ని పలాస జీఆర్‌పీ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది. శేఖర్ ప్రమాదవశాత్తూ మృతిచెందాడా, హత్యకు గురయ్యాడా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శేఖర్‌కు ఈ ఏడాది మేలో వివాహం కావాల్సి ఉంది. ఆయన తండ్రి కొద్ది రోజుల క్రితమే మృతిచెందగా, తల్లితో పాటు కోటబొమ్మాళిలో నివాసముంటున్నాడు.

రోడ్డు ప్రమాదంలో 15 మందికి గాయాలు



ఆసుపత్రిలో చికిత్స పొందున్న విజయలక్ష్మి బెహరా

నరసన్నపేట, జనవరి 6: సత్యవరం జంక్షన్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మందస మండలం హొంసరాలి గ్రామానికి చెందిన 15మంది పెను ప్రమాదం నుంచి త్రుటిలో తప్పించుకున్నారు. రెండు రోజుల క్రితం విహారయాత్రకు వెళ్లి స్వగ్రామానికి శనివారం వస్తుండగా సత్యవరం జంక్షన్ వద్ద వీరి వాహనం ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహానాన్ని తప్పించబోయి అదుపు తప్పి సమీపంలోని ఓ చెరువులోకి దూసుకెళ్లింది. దీంతో అందులో ఉన్న విజయలక్ష్మి బెహరా, తున్నీ బెహరా, రఘునాథ్ బెహరా, సంతోష్‌బెహరాకు తీవ్రంగా గాయాలు కాగా మరో 11 మందికి స్వల్పంగా గాయాలయ్యాయి. నరసన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సను అందించారు.

వేర్వేరు ఘటనల్లో ఏడుగురిపై కేసులు

భామిని, జనవరి 6 : సతివాడ గ్రామానికి చెందిన పతివాడ పగడాలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పి.భూపతి, సంజీవితో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ ఎం.ముకుందరావు తెలిపారు. పగడాలమ్మ ఇంటి సమీపంలో కాలువ ఏర్పాటుకు భూపతి సంజీవి జేసీబీతో ప్రయత్నించగా పగడాలమ్మ అడ్డుకుంది. దీంతో ఇరువురి మధ్య తగాదా చోటు చేసుకోగా, తనపై చేయి చేసుకున్నారని ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ చెప్పారు. చేతబడి చేస్తున్నాననే నెపంతో ఎం.శశిరేఖ, రాంబాబు తనపై దాడి చేశారని నేరడికి చెందిన కార్తీక్ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రిమాండ్ ఖైదీ మృతదేహానికి

రిమ్స్‌లో పోస్టుమార్టమ్

పాలకొండ టౌన్, జనవరి 6: స్థానిక సబ్‌జైలులో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన రిమాండ్ ఖైదీ కలిపింది సీతంనాయుడు మృతదేహానికి శనివారం శ్రీకాకుళం రిమ్స్‌లో పోస్టుమార్టమ్ నిర్వహించారు. శుక్రవారం పాలకొండ ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టమ్ నిర్వహించాల్సి ఉండగా ఆసుపత్రిలో స్పెషలిస్టు వైద్యులు డ్యూటీలో లేరు. దీంతో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. జ్యుడీషియల్ విచారణకు వచ్చిన అధికారుల బృందం సూచనల మేరకు ఏరియా ఆసుపత్రి వైద్యులు రిమ్స్‌కు తరలించి స్పెషలిస్టుల ఆధ్వర్యంలో పోస్టుమార్టమ్ నిర్వహించినట్టు తెలిసింది. అనంతరం భార్య సరోజినికి మృతదేహాన్ని అప్పగించినట్టు తెలిసింది.

సంయుక్త కమీషనరు మరియు కార్యనిర్వాహణాధికారి వారి కార్యాలయము

మాన్సాస్ సంస్థ-కోట-విజయనగరం

ఆర్.సెం.206/2017,తే.25.12.2017దీ

ఫోన్:08922-222550
సెల్: 9491000709
e-mail:endow-comansas@gov.in

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా విజయనగరం జిల్లా మరియు పట్టణములో కోటనందు గల మహారాజా అలక్‌నారాయణ సొసైటీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ (మాన్సాస్)కు చెందిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములు దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టము 30/87నందలి సెక్షన్ నెం.80(1)(బి) ప్రకారము టెండరు కమ్ బహిరంగ వేలములో విక్రయించుటకు ప్రతిపాదించుచూ ఈ ప్రకటన ప్రకటింపబడిన నాటి నుండి 30 దినములలోగా ఆసక్తి గల వారి నుండి లిఖితపూర్వక సూచనలను (లేక) అభ్యంతరములను కమీషనరు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, గొల్లపూడి, విజయవాడ వారికి పంపవలసినదిగా కోరడమైనది.

షెడ్యూలు

SL No.	Name of the Village, Mandal and Dist. where the land is situated	Sy.No.	Extent Ac.cts	Nature of Land	Boundaries
1	Jalantrakota (V), Kanchili (M), Srikakulam District	117/1,2	9-90	Wet	East : Janagayi Village Boundary West : Sy.No.118 South: Sy.No.120, 121 North: Sy.No.116
	-do-	122	8-87	Wet	East : Janagayi Village Boundary West: Sy.No.113, 119 South: Sy.No.126 North: Sy.No.120, 121
2	Moiglikoturu (V), Sompeta (M), Srikakulam District	223/3	0-15	Dry	East : Road West : Road South: Water Tank North: Private Houses
3	Miriyapalli (V), Sarubujjili (M), Srikakulam District	80/1	0-25	Wet	East : Sub division 3 South: Sub division 3 West : Sy.No.76 North: Peddakota Village Boundary
	-do-	80/1/1	0-08	-do-	East : Sy.No.3 South: Sy.No.3 West : Sy.No.76 North: Peddakota Village Boundary
	-do-	80/2	0-32	-do-	East : Sub division 3 South: Sub division 3 West : Sub division 3 North: Peddakota Village Boundary
	-do-	80/2/1	0-10	-do-	East : Sub division 3 South: Sub division 3 West : Sub division 3 North: Peddakota Village Boundary
	-do-	80/3	1-26	-do-	East : Sy.No.103 South: Sub division 4 West : Sy.No.76 North: Sy.No.80/1 &2
	-do-	80/3	0-42	-do-	East :Sy.No.103 South: Sub division 4 West : Sy.No.76 North: Sy.No.80/1&2
	Miriyapalli (V), Sarubujjili (M), Srikakulam District	80/4	1-42	Wet	East : Sy.No. 103 South: Sy.No.80/5 West : Sy.No.76 North: Sv.No.80/3
	-do-	80/5	2-15	-do-	East : Sy.No.80/9 South: Sy.No. 6, 7 West : Sy.No.79 North: Sy.No. 80/4
	-do-	80/5/1	0-71	-do-	East : Sy.No. 80/9 South: Sy.No. 6, 7 West : Sy.No.79 North: Sy.No.80/4
	-do-	80/6/1	0-12	-do-	East : Sy.No. 80/7 South: Sy.No.82 West: Sy.No.79 North: Sy.No.80/5
	-do-	80/7	0-17	-do-	East : Sy.No.80/5 South: Sy.No.80/8 West : Sy.No.80/ 6 North: Sv.No.80/5
	-do-	80/7/1	0-06	-do-	East : Sy.No.80/5 South: Sy.No.80/8 West : Sy.No. 80/6 North: Sy.No.80/5
	-do-	80/8	0-15	-do-	East : Sy.No. 84 South: Sy.No. 82 West : Sy.No.79 North: Sy.No.80/6, 7
	-do-	80/8/1	0-05	-do-	East : Sy.No. 81 South: Sy.No. 82 West : Sy.No. 79 North: Sy.No. 80/6, 7
	-do-	80/9	0-22	-do-	East : Sy.No. 83 South: Sy.No. 81 West : Sy.No.80/5 North: Sy.No. 103
	-do-	80/9/1	0-07	-do-	East : Sy.No.83 South: Sy.No. 81 West : Sy.No.80/5 North: Sy.No. 103
4	Omni (V) Rajam (M) Srikakulam District	5-1	4-09	Wet	East : Sy.No. 12 South: Sy.No. 13 West: Sy.No. 14 North: Sy.No. 5/2, 5/5
5	N.G.R. Puram (V), G.Sigadam (M), Srikakulam District	1/1A to 1/19A	2-83	Dry	East : Sy.No. 2 South: Sv.No. 5 West : Banam Village Boundary North: BanamVillage Boundary
	-do-	2/1A to 2/21A	3-20	-do-	East : Sy.No. 3 South: Sy.No. 4, 5 West : Sy.No.1 North: Banam Village Boundary
	-do-	3/2A to 3/22A	3-40	-do-	East : Banam Village Boundary South: Sy.No. 10 West : Sy.No. 2, 4, 8 North: Banam Village Boundary
	do	4/1A to 4/11A	3-80	-do-	East : Sy.No. 3 South: Sy.No.8 West : Sy.No.5, 6 North: Sy.No.2
		5/1A to 5/14A	3-16	-do-	East : Sy.No.4 South: Sy.No. 6 West : Banam Village Boundary North: Sy.No.1 & 2
	N.G.R. Puram (V), G. Sigadam (M), Srikakulam District	6/1A to 6/13A	1-65	-do-	East : Sy.No.4, 8 South: Sy.No.7 West : Banam Village Boundary North: Sy.No.5
	-do-	7/1A to 7/15A	1-55	-do-	East : Sy.No.8 South: Sy.No.9 West : Banam Village Boundary North: Sy.No.6
	-do-	8/1 A to 8/15A	1-66	-do-	East : Sy.No.9, 10 South: Sy.No.9 West : Sy.No.6, 7 North: Sy.No.4
	-do-	9/1A to 9/15A	2-24	-do-	East : Adapaka Village Boundary South: Adapaka Village Boundary West : Banam Village Boundary, & Sy.No.7, 8 North: Sy.No.10
	-do-	10/2A to 10/12A	[illegible]	-do-	East : Thanam Village Boundary South: Sy.No.9, 11 West : Sy.No.8 North: Sy.No.3, 4
	-do-	11/1A to 11/10A	3-09	-do-	East : Thanam Village Boundary South: Adapaka Village Boundary West : Sy.No.9 North: Sy.No.10
6	Kothakota (V), Laveru (M), Srikakulam District	88/3	0-07	Wet	East : Sy.No.88/4 South: Sy.No.88/4 West : Sy.No.88/2 North: Sy.No.96
	-do-	88/4	0-07	Wet	East : Sy.No.88/1 South: Sy.No.88/4 West : Sy.No.88/2 North: Sy.No.96
	-do-	88/5	0-42	Wet	East : Sy.No.88/1 South: Sy.No.88/6, Sy.No.87 West : Sy.No.88/4 North: Sy.No.88/1
	-do-	88/7	0-08	Wet	East : Sy.No.86 South: Sy.No.87 West : Sy.No.88/8 North: Sy.No.87
	-do-	88/8	0-57	Wet	East : Sy.No.89 South: Sy. No. 88/7, Sy.No.88 West : Sy.No.88/9 North: Sy.No.88/6
	-do-	88/9	0-59	Wet	East : Sy.No.89 South: Sy.No.88/8 West : Sy.No. 88/10, 12 North: Sy.No.88/2
	-do-	88/10	0-25	Wet	East : Sy.No. 88/12 South: Sy.No. 88/9 West : Sy.No. 88/3 North: Sy.No.88/2
	-do-	88/11	0-47	Wet	East : Sy.No. 88/13 South: Sy.No. 88/10 West : Sy.No. 88/14 North : Sy.No. 88/5
	Kothakota (V), Laveru (M), Srikakulam District	88/12	0-50	Wet	East : Sy.No.89 South SvNo.88/9 West Sy.No.88/ 13 North: Sy.No.88/10
	-do-	88/13	0-30	Wet	East : Sy.No.95 South: Sy.No.88/ 12 West: Sy.No.88/ 14 North: Sy.No.88/3
	-do-	88/14	1-41	Wet	East : Sv.No.95 South: Sv.No.88/ 11, 13 West : Sy.No.96 North Sv.No.88/4
	-do-	147/1 to 4 IB	9-54	Wet	East Adapaka Village Boundary South: Sy.No.149, 150 West SyNo.156 North: Sy.No.158
7	Bejjipuram (V), Laveru (M), Srikakulam District	272/1	0-10	Wet	East SyNo. 288 South: Sy.No.272/2, 4, 5 West: Sy.No.271 North: Sy.No.288
	-do-	272/2	0-27	-do-	East : Sy.No.272/4, 5 South: Sy.No.272/3 West: Sy.No.271 North: Sy.No.272/ 1
	-do-	272/3	0-24	-do-	East : Sy.No.272/4, 5 South: Sy.No.272/ 5 West : Sv.No.272/6, 5 North: Sy.No.272/2
	-do-	272/4	0-96	-do-	East : Sy.No.287 South: Sy.No.272/5 West : Sv.No.272/5 North: Sy.No.272/1
	-do-	272/5	0-28	-do-	East : Sv.No.287 South: Sy.No.272/8, 9 West : Sy.No.272/7 North: Sv.No.272/3
	-do-	272/6	0-21	-do-	East : Sy.No.272/5 South: Sv.No.272/7 West : Sy.No.270 North: Sv.No.271
	-do-	272/7	0-30	-do-	East : Sy.No.272/5 South: Sy.No.273 West : Sy.No.270 North: Sv.No.272/6
	-do-	272/8	0-35	Wet	East : Sv.No.272/9 South: Sv.No.272/ 10 West : Sy.No.273 North: Sv.No.272/5
	-do-	272/9	0-31	-do-	East : Sy.No.287 South: Sv.No.272/ 10, 11 West : Sv.No.272/8 North: Sy.No.272/5
	-do-	272/10	0-03	-do-	East : Sv.No.272/ 11 South: Sy.No.272/ 11, 273 West : Sv.No.273 North: Sy.No. 272/8, 9
	-do-	272/11	0-22	-do-	East : Sv.No.28/ South: Sv.No.272/ 13 West : Sv.No.273 North: Sv.No.272/9, 10
	-do-	272/12	1-00	-do-	East : Sy.No.287 South: Sv.No.11 West : Sv.No.272, 11 North: Sy.No. 11
8	Adapaka (V), Laveru (M), Srikakulam District	385	14-76	Dry	East : Sy.No.389, 388 South: Sy.No.386 West : Sy.No.384 North: Sy.No.381
	-do-	386	4-31	Wet	East : Sy.No.385, 388 South: Chiguru Kottapalli Village Boundary West : Chiguru Kottapalli Village Boundary North: Chiguru Kottapalli Village Boundary, &Sy.No.387
	-do-	387	2-80	Wet	East : Bejjipuram Village Boundary South: Chiguru Kottapalli Village Boundary West Chiguru Kottapalli Village Boundary North Sy.No.386, 388
	-do-	389	20-14	Wet	East : Bejjipuram Village Boundary South: Sy.No.388, 390, Bejjipuram West : Sy.No.385 North: Sy.No.388, 381, 390
9	Srikurmam (Mendapeta) (V), Gara (M), Srikakulam District	43/1	4-14	Wet	East : Sy.No.43/2 South: Sy.No.42, 44, 45, 46 West : Sy.No.47, 48 North: Sy.No.37
	-do-	43/2	2-00	Wet	East : Sy.No.41 South: Sy.No.42, 41 West: Sy.No.43 /I North: Sy.No.37, 38

సం/- **కె.రామచంద్రమోహన్**
సంయుక్త కమీషనరు మరియు కార్యనిర్వాహణాధికారి

పలాస
నియోజకవర్గం

టీడీపీతోనే మత్స్యకారులకు న్యాయం



చినకొత్తూరు(వజ్రపుకొత్తూరు),జనవరి6: టీడీపీతోనే మత్స్యకార గ్రామాలు అభివృద్ధి చెందాయని, మత్స్యకారులకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు వంక నాగేశ్వరరావు తెలిపారు.శనివారం చినకొత్తూరులో ఎంపీటీసీ సభ్యుడు ఇరోతు హేమంత రాజుతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ త్వరలో నెరవేరనున్నాయన్నారు.

సంక్షిప్తం



మాట్లాడుతున్న మామిడి మాధవరావు

కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పింఛన్లు ఇవ్వండి

హరిపురం, జనవరి 6: ఉద్దానంలో కిడ్నీవ్యాధిబారి పడిన ప్రతి ఒక్కరికీ ఆర్థిక భరోసా పింఛన్లు అందించి ఆదుకోవాలని ఉద్దాన రైతాంగ పోరాటకమిటీ అధ్యక్షుడు మామిడి మాధవరావు కోరారు.శనివారం మందస మండలంలోని హరిపురం మార్పు ట్రస్టు భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఆదుకుంటామని ప్రకటనలే తప్ప ఎటువంటి ప్రయోజనం లేదని వాపోయారు. పింఛన్లు అందక, వ్యాధి కారణాలు కనుక్కోలేక కాలయాపన చేస్తున్నారని ఆందోళనవ్యక్తంచేశారు. వంశధారను ఇచ్ఛాపురం వరకు పొడిగించాలని, జంతిబందను రిజర్వాయర్‌గా అభివృద్ధిచేసి ఉద్దానం రైతులను ఆదుకోవాలని కోరారు. కొబ్బరి, జీడి పంటలకు మద్దతు ధర ప్రకటించి పత్తికల్లో దరలు ప్రకటించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మామిడి కృష్ణారావు, ముడిమంచి ముకుందరావు, పాతిన శేషగిరి, నల్ల హడ్డి, ఎం.శ్రీరాములు, చిత్త గున్నయ్య, మోహనరావు, మామిడి సింహాద్రి, పులారి తవిటయ్య పాల్గొన్నారు.

గుర్తింపు కార్డులు ఇవ్వండి

వజ్రపుకొత్తూరు, జనవరి 6:చేనేత కార్మికులకు నేరుగా గుర్తింపుకార్డులు ఇవ్వాలని టీడీపీ చేనేత రాష్ట్ర విభాగ సభ్యుడు సీము చంద్రశేఖరరావు శనివారం మంత్రి అచ్చెన్నాయుడుకు వినతిపత్రం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చేనేతకార్మికులు అధికంగా ఉన్నారని, వీరికి గుర్తింపు కార్డులు అందకపోవడంతో ప్రభుత్వ రాయితీలు పొందలేకపోతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు.

హరిపురంలో బాలకృష్ణమ్మ వర్ధంతి

హరిపురం, జనవరి 6:మందస మండలంలోని హరిపురం మార్పుట్రస్ట్ భవనం, బిన్నలలోని స్వగృహంలో శనివారం మార్పు బాలకృష్ణమ్మ ఆరోవర్ధంతిని కుటుంబ సభ్యులు, ఏపీటీఎఫ్ సంఘ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో కృష్ణమూర్తి, మాధవరావు పాల్గొన్నారు.

వైసీపీ పట్టణాధ్యక్షుడిగా జయప్రకాశ్

మందస, జనవరి 6: మందస వైసీపీ పటణాధ్యక్షుడిగా బరాటం జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శిగా తలగాన హరికృష్ణను పలాస నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ సీదిరి అప్పలరాజు శనివారం నియమించారు. కార్యదర్శులుగా ఎండ సూర్యారావు, కంచి బెహరాను నియమించినట్లు ఆయన తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

టీడీపీ జిల్లా అధ్యక్షురాలు శిరీష

అంబుగాం(హరిపురం) జనవరి 6: జన్మభూమి కార్యక్రమంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష తెలిపారు. శనివారం మందస మండలంలోని మండలంలోని దున్నూరు, అంబుగాం, లోహరిబంద, బేతాళపురం గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు లబ్బ రుద్రయ్య, మురళీచౌదరి, అందాల కుందనాలు, జుత్తు ఊర్వశి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ దాసరి జయలక్ష్మితాతారావు, గౌతు శిరీష మాట్లాడారు. ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు, పింఛన్లు, దీపం గ్యాస్ వంటి పలు పథకాలు అందజేస్తుందని తెలిపారు.ఈసందర్భంగా మరుగుదొడ్ల బిల్లులు చెల్లించాలని అంబుగాంలో అధికారులను నిలదీయగా, స్వచ్ఛతా సేవా కార్యక్రమంలో భాగంగా నిర్మించిన ప్రతిఒక్కరికీ బిల్లులు చెల్లించాలని అధికారులను శిరీష ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పడాల చంద్రకుమారి, తహసీల్దార్ పీవీ శ్యామసుందరరావు, ఈవోఆర్డీ బి.రాజేశ్వరరావు, ఎంఈవో సీహెచ్ శ్రీనివాసరావు, ఆర్‌ఐ అమరనాథ్, ఐసీడీఎస్ పీవో రంగలక్ష్మి, లత, శారదాబాయి, ఏపీఎం లలిత, ఏపీవో శ్రీనివాసరావు, కారి ఈశ్వరరావు, కిల్లి ఉమాభారతి, బి.రవి, మజ్జి లత, తామాడ గురుమూర్తి, జుత్తు లోకనాదం, అందాల శేషగిరి, దాసరి తాతారావు, రట్టి లింగరాజు, జుత్తు చిరంజీవి, అమ్మినాయుడు, సార దూర్వాసులు, మండల లచ్చయ్య, సాలిన మాధవరావు, పుల్లా వాసు, కృష్ణారావు, గుజ్జల రామన్న పాల్గొన్నారు.

అమలపాడులో...

ఉద్దానరామకృష్ణాపురం, అమలపాడు (పూండి):వజ్రపుకొత్తూరు మండలంలోని ఉద్దానరామకృష్ణాపురం, అమలపాడు, కంబాలరాయుడుపేట, గోవిందపురంల్లో ఎంపీడీవో తిరుమలరావు, తహసీల్దార్ రమణయ్య ఆధ్వర్యంలో శనివారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగాయి. ఉద్దానరామకృష్ణాపురంలో 70ఇళ్లకు దరఖాస్తు చేసినా పూర్తిస్థాయిలో మంజూరు కాలేదని గ్రామానికి చెందిన చింత రజనీ ఆవేదన వ్యక్తంచేశారు.అనంతరం సంక్రాంతి చంద్రన్న కానుకలను పంపిణీచేశారు. ▸▸ అమలపాడులో జరిగిన జన్మభూమిలో అడంగళ్ల సక్రమంగా ఇవ్వడం లేదని, ఇచ్చినా తప్పులు దొర్లుతుండడంతో సరిచేయాలని సర్పంచ్ పాలిన శ్రావణి అధికారులను కోరారు. ▸▸ కంబాలరాయుడుపేట జన్మభూమిలో మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కారి నీలవేణి, వెంకటరావు వినతపత్రం అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ జి.వసంతరావు, మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్.సూర్యనారాయణ, మాజీ టీడీపీ అధ్యక్షుడు యు.ఉదయ్‌కుమార్, ఎఎంసీ ఛైర్మన్ పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



అంబుగాంలో వినతిపత్రం స్వీకరిస్తున్న శిరీష

పెదంచలలో నిలదీత

పెదంచల(పలాస),జనవరి6: పెదంచల శనివారం జరిగిన జన్మభూమి గ్రామసభలో అధికారులను నిలదీశారు. 2012 సంవత్సరానికి సంబంధించి ఉపాధిహామీ పథకం జాబ్ కార్డులు ఏమయ్యాయని, వీటికి సంబంధించిన నిధులు ఎవరి దగ్గర ఉన్నాయని గ్రామస్తులు టి.నర్సింహమూర్తినాయుడు, టి.శ్రీరాములు అధికారులకు ప్రశ్నించారు. జన్మభూమి వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదని, గ్రామాల్లోకి వచ్చి కాలయాపన చేయడం తప్ప ప్రజలకు మేలు జరగడలేదని ఆరోపించారు. సమావేశంలో వైసీపీ నాయకులతో పాటు తహసీల్దార్ టి.కళ్యాణచక్రవర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు హరిపురంలో జన్మభూమి

హరిపురం:మందస మండలంలోని హరిపురం, నారాయణపురం పంచాయతీల్లో ఎంపీడీవో పి.చంద్రకుమారి, బాహాడపల్లి, రాంపురం పంచాయతీల్లో తహసీల్దార్ పీవీ శ్యామసుందరరావు ఆధ్వర్యంలో ఆదివారం జన్మభూమి-మా ఊరు గ్రామ సభలను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

యూనిఫారాల పంపిణీ

మంచినీళ్లపేట(పూండి),జనవరి6: పాఠశాల అభివృద్ధికి గ్రామస్థుల సహకారం ప్రశంసనీయమని మంచినీళ్లపేట సర్పంచ్ గుల్ల చిన్నారావు అన్నారు. శనివారం మంచినీళ్లపేట ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం పి.వెంకట్రావు అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏకరూప దుస్తులను సర్పంచ్ చిన్నారావు, ఎంపీటీసీ సభ్యుడు సన్న మాధవరావు అందజేశారు. రూ.15వేల విలువ గల మైకుసెట్‌ను గ్రామస్థుడు కొండ గోపాలరావు, పాఠశాలలో బొమ్మలు వేసేందుకు రూ.15వేలను అభయాంజనేయ సంఘ ప్రతినిధులు, పాఠశాలలో పెయింటింగ్ చేసేందుకు రూ.ఐదు వేలు సింగిరి జగదీష్ విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ ఆకుల భాస్కరరావు, ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు ఆకుల పాపారావు పాల్గొన్నారు.

ధర్మపురం(వజ్రపుకొత్తూరు),జనవరి6: ధర్మపురం ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులకు ఉపసర్పంచ్ రెళ్ల దానయ్య యూనిఫారాలు, భోజన ప్లేట్లను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జి.ఆనందరావు, ఉపాధ్యాయులు కె.జయరామ్, శ్రీనివాస్‌బాబ్జీ, యతిరాజు, విజయలక్ష్మి కవిత పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న చిన్నారావు



కాశీబుగ్గ బస్టాండులో పేరుకుపోయిన చెత్త పరిశీలిస్తున్న పూర్ణచంద్రరావు

చెత్త తొలగింపునకు చర్యలు: ఛైర్మన్

పలాస,జనవరి6: పేరుకుపోతున్న చెత్త తొలగింపునకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ ఛైర్మన్ కోత పూర్ణచంద్రరావు తెలిపారు. శనివారం వేకువజామున ఆయన మున్సిపల్ కమిషనర్ ఎస్.రమేష్‌నాయుడుతో కలిసి పర్యటించారు.

9న క్విజ్‌పోటీలు

హరిపురం:మందస మండలంలోని లోహరిబంద పంచాయతీ పరిధిలో గల గొల్లలపాలెంలో ఈనెల తొమ్మిదో తేదీన వివేకానంద జయంతి పురస్కరించుకొని జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు వివేకనంద యువజనసంఘ సభ్యులు తెలిపారు. హైస్కూల్‌స్థాయి విద్యార్థులతో ఒక్కో గ్రూపునకు ఐదుగురు సభ్యులు చొప్పున పాల్గొనాలని కోరారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాలుగో బహుమతులు రూ. 3016, రూ.2016, రూ2016, రూ.1016లతోపాటు షీల్డులు అందజేయనున్నట్లుతెలిపారు.వివరాలకు 7989682847, 9704 74484 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

రైలు కింద పడి వృద్ధుడి మృతి

పలాస,జనవరి6: పలాస రైల్వేస్టేషన్ తాళభద్ర రైలుగేటు వద్ద రైలు కింద పడి కె.రాజారావు(63) శనివారం మృతిచెందాడు. రెండో వార్డు జయరామచంద్రపురానికి చెందిన రాజారావు రైల్వేశాఖలో పని చేస్తూ పదవీ విరమణ పొందారు. పలాస రైల్వేపోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పశువైద్య కేంద్రంలో సమస్యల పాగా

రైతులకు తప్పని ఇబ్బందులు

మందస, జనవరి6: మందసలో పశువైద్యకేంద్రంలో సమస్యలు పాగావేశాయి. ప్రస్తుతంఉన్న భవనం పురాతనమైనదికావడంతో ద్వారాలు, కిటికీలు చెదలు పట్టాయి. ప్రహరీ లేకపోవడంతో పందులు, ఇతర జంతువులు లోపలకు వస్తుండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. సిబ్బందికి మరుగుదొడ్డి, తాగునీటి సౌకర్యం కూడా లేదు. కార్యాలయంలో పని వేళల్లో తాగునీటిని దూరప్రాంతాల నుంచి తీసుకవస్తున్నారు. పశువులకు ప్రథమ చికిత్స నిమిత్తం అవసరమైన ట్రవీస్ పరికరం పూర్తిగా పనికిరాకుండాపోయింది. రైతులు ఆసుపత్రి పనిమీద వచ్చేవారికి మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందిపడుతున్నారు. ఐదేళ్ల కిందట మరమ్మతులు చేయించినా, ప్రస్తుతం ఎటువంటి ఉపయోగం లేకుండాపోయింది.ఈ పశు వైద్య కేంద్రానికి ప్రహరీ లేకపోవడంతో పందులు కార్యాలయం చుట్టూ సంచరించి అపరిశుభ్రవాతావరణానికి కారణమవుతున్నాయి. తక్షణమే అధికారులు స్పందించి పశువైద్య కేంద్రానికి మౌలిక సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



మందస పశువైద్య కేంద్రం


సిబ్బంది లేక ఇబ్బంది



మందస పశువైద్య కేంద్రం నిర్మించి సుమారు 30 సంవత్సరాలు దాటడంతో కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. ఇరుకైన గదుల్లో పని చేయడానికి సిబ్బందికి ఇబ్బందిగా మారింది.మౌలిక వసతులు లేకపోవడంతో సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

-గిన్ని తిరుపతిరెడ్డి సంఘ సేవకులు, మందస

సౌకర్యాలు కల్పించాలి



పశువైద్య కేంద్రానికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలి. పశువుల వైద్యం నిమిత్తం వచ్చిన రైతులకు ఎటువంటి నీడ లేకపోవడంతో వారంతా ఇబ్బందిపడుతున్నారు. తాగునీటి కొరత తీవ్రంగా వేధిస్తోంది. దీంతో పాటు ప్రహరీ లేకపోవడంతో పశువుల చొరబడుతున్నాయి.

-సాహుకారి మోహనరావు, రైతు, మందస

తప్పని ఇబ్బంది



మందసపశువైద్య కేంద్రానికి పనులపై వచ్చే రైతులకు సౌకర్యం లేక ఇబ్బందిపడుతున్నారు. సరైన రహదారి సౌకర్యం కూడా లేకపోవడంతో పశువులు, గొర్రెలతో వచ్చిన వారికి ఇబ్బందికరంగా మారుతోంది.

-మట్ట ఆనందరావు, రైతు, మందస

పలాస

ఘనంగా ధనుర్మాస పూజలు



ఉల్లాసపేట(పలాస),జనవరి6:స్థానికఉల్లాసపేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసపూజలుఘనంగా శనివారం జరిగాయి. వేకువజామున నాలుగు గంటలకు మేలుకొలుపు హారతితో పూజలు ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నం అన్నదానం జరిగింది. కార్యక్రమంలో అర్చకుడు శ్రీనివాసాచార్యులు, ఆలయ ధర్మకర్త డోకి రామారావు, ఎంపీటీసీమాజీ సభ్యుడు దుర్గాప్రసాద్‌పాత్రో, కౌన్సిలర్ నాగరాణిపాత్రో, కాంతారావు, మురళీకృష్ణ, వైస్‌చైర్మన్ సూర్యనారాయణ పాల్గొన్నారు.



బైపల్లిలో మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న వైద్యులు అప్పలరాజు

మృతుల కుటుంబాలకు సీదిరి పరామర్శ

వజ్రపుకొత్తూరు, జనవరి6: మండలంలోని బైపల్లి, బాతుపురం, రెయ్యిపాడుల్లో ఇటీవల మృతి చెందిన తామాడ జోగులు, తామాడ ముఖలింగం, సైన కృష్ణమూర్తి కుటుంబాలకు వైసీపీ పలాస నియోజకవర్గం డాక్టర్ సీదిరి అప్పలరాజు శనివారం పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, కొండవూరు సర్పంచ్ కె.రమేష్, లండ రామలింగం, మద్దిల హరినారాయణ, మద్దిల తిరుపతిరావు ఉన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి...

పలాస, జనవరి 6: నందిగాం మండలంలోని మర్లపాడు గ్రామానికి మాజీ సర్పంచ్ దట్టిముఖలింగం మృతి చెందడంతో ఆ కుటుం బ సభ్యులను పలాస నియోజకవర్గ అఖిలభారత యాదవ సంఘం అధ్యక్షుడు రాపాక చిన్నారావు యాదవ్ పరామర్శించారు. అలాగే వజ్రపుకొత్తూరు మండలంలోని కొండవూరు సర్పంచ్ కొల్లి రమేష్, వజ్రపుకొత్తూరు పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మద్దిల హరినారాయణలు కూడా సంతాపం తెలిపారు.

పలాసలో సినిమాలు

హరిశంకర్-ఎంసీఏ
రవిశంకర్-ఒక్క క్షణం
శ్రీవెంకటేశ్వర- హలో
అన్నపూర్ణ- 2 కంట్రీస్

మందస

మహేంద్ర- హలో



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9440543464 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.



ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం...సులభతరం...ఇదో మంచి నినాదం...వాస్తవం కూడా...కానీ అదే సమయంలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రజలకు అనుకోని ఆపద వస్తే...తీవ్ర అస్వస్థతకు గురైతే పరిస్థితి ఏమిటి...ప్రమాదాలు జరిగి ఏ ఆస్పత్రి అందుబాటులో లేని ప్రాంతంలో క్షతగాత్రులైతే బాధ్యత ఎవరిది...ఈ విషయంలో మాత్రం ఆర్టీసీ సంపూర్ణంగా విఫలమౌతుందనే చెప్పాలి.


ఆరోగ్య..

భద్రత కరవు..!

- ఆర్టీసీ బస్సుల్లో కానరాని ప్రథమచికిత్స కిట్లు
- పెట్టెల్లో అందుబాటులో ఉండని మందులు
- పలాస డిపోలో అన్ని బస్సుల్లో అదే పరిస్థితి
- ప్రయాణంలో ప్రమాదమొస్తే ఆస్పత్రికే..



తెలుగువెలుగు సర్వీసుల్లో ఖాళీగా పెట్టె



ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో కానరాని కిట్లు

(పలాస/వజ్రపుకొత్తూరు/మందస/హరిపురం)

పలాస డిపో నుంచి నిత్యం వందలాది బస్సులు...వేలాది ప్రయాణికులు...వేలాది కిలోమీటర్లు ప్రయాణిస్తున్న బస్సుల్లో అనుకోకుండా ప్రమాదం జరిగితే మాత్రం అక్కడ నుంచి ఎక్కడో ఉన్న ఆసుపత్రికి పరుగులు తీయాల్సి వస్తోంది. నష్టాల నుంచి బయటపడడానికి, ఆదాయ మార్గాలు పెంచుకోవడానికి సంస్థ చూపెడుతున్న శ్రద్ధ ప్రయా ణికుల భద్రతపై మాత్రం చూపడం లేదు. నిత్యం ఏదో ఒక చోట చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతునే ఉంటాయి. ప్రయాణికులు చిన్నగానో, పెద్దగానో గాయపడుతునే ఉంటారు. కానీ ఆ సమయంలో కనీసం ప్రాథమిక చికిత్స కూడా అందదు. ఇంత జరుగుతున్నా బస్సుల్లో ప్రథమ చికిత్స పెట్టెలు ఏర్పాటుచేసేందుకు ఆర్టీసీ సంస్థ కనీస చర్యలు చేపట్టడం లేదు. ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతున్న ఆర్టీసీ ప్రథమ చికిత్స కిట్లు సైతం ఏర్పాటుచేయకపోవడంపై ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంస్థ అధికారులు ప్రథమ చికిత్సకిట్లుఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు.

మందుల్లేని ఖాళీ పెట్టెలు....

ప్రతి బస్సులోనూ దాదాపు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ కనిపిస్తుంది. కానీ, అందులో మందులు ఉంటాయనుకుంటే పొరపాటే. చిన్న ప్రమాదం జరిగినా బస్సులో ప్రయాణించే వారికి అందించేందుకు ఎటువంటి సౌకర్యమూ లేదు. కానీ అన్ని బస్సుల్లో ఇవి మాత్రం అలంకార ప్రాయంగా కనిపిస్తాయి. వాస్తవానికి ప్రథమ చికిత్స చేసేందుకు అవసరమైన కనీస మందులు బస్సుల్లో ఉండాలి. అయోడిన్, ప్లాస్టర్లు,కాటన్, ఆయింట్‌మెంట్, టీటీ ఇంజక్షన్లు, డిస్పోజబుల్ సిరంజీలు, నొప్పి నివారణ మందులు, బ్యాండేజీ వంటివి ప్రథమ చికిత్స పెట్టెల్లో ఉండాలి. కానీ ఎక్కడా ఉన్న దాఖలాలు లేవు. పలాస డిపో నుంచి భద్రాచలం, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ వంటి దూర ప్రాంతా లకు లగ్జరీ బస్సులతో పాటు పరిసర మండలాలైన మందస, వజ్రపుకొత్తూరు, నందిగాం, మెళియాపుట్టి, పాతపట్నం, కొత్తూరు, పర్లాకిమిడి, మందస, కవిటి, సోంపేట, కంచిలి, ఇచ్ఛాపురం, బరంపురం తదితర ప్రాంతాలకు తెలుగువెలుగు బస్సులు వెళ్తుంటాయి. ఎక్స్‌ప్రెస్‌లు, డీలక్స్‌లు, సూపర్‌లగ్జరీ, లగ్జరీ బస్సులు ఉంటాయి. కానీ ఆర్టీసీ గరుడ బస్సులు మినహా మిగతా బస్సుల్లో ఇవి మచ్చుకైనా కానరావు.



●గ్రామీణ ప్రాంతాలకే అత్యవసరం....

పలాస డిపో నుంచి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ సర్వీసులు అత్యధికం. ఆర్టీసీకి ఈ సర్వీసుల వల్ల నష్టం వాటిల్లుతున్నా బస్సులు నడు స్తున్నాయి. అది మంచి పరిణామమే. అయితే వైద్య వనరులు పరిమితంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా ఆపద జరిగితే ఆసుపత్రికి వెళ్లేందుకు బాధితులు నానాఅవస్థలు పడుతున్నారు. ఇక ఇటువంటి సందర్భాల్లో డ్రైవర్లకు, కండక్టర్లకు ఎటు వంటి శిక్షణ ఇవ్వలేదు. ప్రమాదం జరిగితే ఏం చేయాలో సిబ్బందికి కూడా తెలియదు. అంతేకాకుండా ప్రమాదాలు జరిగినప్పుడు బస్సులో ప్రయాణిస్తున్న వారికి ఎటువంటి ప్రమాదం జరగకపోవచ్చు. కానీ ప్రమాదం జరిగిన అవతల ద్విచక్ర వాహన చోదకులకు గానీ, ఇతర వాహన దారులకు గానీ గాయపడవచ్చు. వారికి వైద్యం అందించడానికైనా కనీస మందులు ఆర్టీసీ బస్సుల్లో ఉండడం లేదు. వాస్తవానికి ప్రతి బస్సుకు ప్రాథమిక చికిత్స కిట్లకు, మందులకు ఏడాదికి ఒక బస్సుకు రూ. లక్ష వరకూ బడ్జెట్ ఉంటుంది. కానీ వెచ్చించడం లేదు. ఒక్క రూపాయి కూడా ఇందుకు వెచ్చించలేదు.

ముఖ్యమంత్రి తీరు బాధాకరం

వజ్రపుకొత్తూరు మండల మత్స్యకార నాయకులు

వజ్రపుకొత్తూరు, జనవరి6:విశాఖలో సీఎం చంద్రబాబునాయుడు మత్స్యకార నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేయడం బాధాకరమని మత్స్యకార మండల నాయకులు మాజీ సర్పంచ్‌లు పి.గురయ్యనాయుడు, వంకరాజు,లండ రామలింగం, ఎంపీటీసీ సభ్యులు కొమర సింహాచలం తెలిపారు. శనివారం వజ్రపుకొత్తూరులో వారు విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మత్స్యకారులకు ఎమ్మెల్సీ, 50 ఏళ్లు నిండిన ప్రతి మత్స్యకారుడికి పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చినా, నెరవేర్చలేదని విమర్శించారు. శాంతియుతంగా వినతిపత్రం ఇచ్చేందుకు ముఖ్యమంత్రిని కలిసేందుకు వెళ్లిన విశాఖ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌పైన తీవ్రపదజాలంతో చిందులు వేయడం సరికాదన్నారు.

సీఎం వ్యాఖ్యలు తగవు

దేవునల్తాడ(పూండి):మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని 20 రోజులుగా మత్స్యకారులు రిలే దీక్షలు చేస్తున్నా స్పందించకుండా సీఎం చంద్రబాబు వ్యాఖానించడం తగదని భావనపాడు పోర్టు వ్యతిరేక కమిటీ అధ్యక్షుడు ఎల్.దానేసు, వంక కొర్లయ్యలు ఆవేదన వ్యక్తంచేశారు.శనివారం వారు దేవునల్తాడలో విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు మత్స్యకారులను ఎస్టీలో చేర్చుతామని హామీఇచ్చినా అమలు చేయకపోవడం అన్యాయమన్నారు.



మాట్లాడుతున్న మత్స్యకార నాయకులు

మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలి

హుకుంపేట(పూండి):మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని శనివారం హుకుంపేటలో మత్స్యకార ప్రతినిధులు రిలే దీక్ష శిబిరం ప్రారంభించారు. మత్స్యకార ప్రతినిధులు మైలపల్లి చంద్రశేఖర్, సూరాడ జానకిరావు, సర్పంచ్ దున్న ధర్మారావు, ఎంపీటీసీ సూరాడ వెంకటరత్నంలు రిలే దీక్షల శిబిరాన్ని ప్రారంభించగా, మాజీ సర్పంచ్ ఎస్.పెంటయ్య, కొండ ధనరాజు, సూరాడ గురుప్రసాద్, ఎం.కోదండ, సూరాడ సాయిబు, కొమర కామేశు, కొమర ముసలయ్య, వంక చంద్రయ్య, చిన్నారావు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై వలంటీర్ల అవగాహన

పలాస, జనవరి 6:మండలంలోని పెంటిభద్ర, జయరామచంద్రపురం గ్రామాల్లో శ్రీమేధా జూనియర్ కళాశాల, శ్రీసాయిశిరీష డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో పరిసరాల ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనం-పరిశుభ్రతపై ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు శనివారం అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.చంద్రశేఖరరావు, ఎన్‌ఎస్‌ఎస్ పీవోలు ఆర్‌టి.భుజంగరావు, కె.మేఘూరావు పాల్గొన్నారు.



చెత్త ఎత్తుతున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

పట్టులోగాం విద్యార్థినులకు అభినందన

పట్టులోగాం(హరిపురం)జనవరి 6: పట్టులోగాం గిరిజన ఆశ్రమపాఠశాల విద్యార్థినులు పలాసలో జీఎంఈలో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల్లో థింసా నృత్యంలో ప్రతిభ చూపడంతో హెచ్‌ఎం వల్లభ మల్లయ్య శనివారం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ.సురేష్, శారద, శ్రీరాములు, సూర్యనారాయణ పాల్గొన్నారు.



విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్‌ఎం వల్లభ మల్లయ్య

ఇంటి బాట పట్టిన కేజీబీవీ విద్యార్థినులు

- మూడు రోజుల సెలవులు
- పెరిగిన బాధితుల సంఖ్య
- అధికారులు, నాయకులు పరామర్శ

రాజాంరూరల్/జి.సిగడాం, జనవరి 6: జి.సిగడాం కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు శుక్రవారం మధ్యాహ్నం పులిహోర తిని అస్వస్థతకు గురికావడంతో అధికారులు, అప్రమత్తమై రాజాం సామాజిక ఆసుపత్రికిరాత్రి తరలించారు. అస్వస్థతకు గురైన పొగిరి శ్రీదేవి, రెడ్డి రమణమ్మ,సీహెచ్ భువనేశ్వరీ, లెంక ఉష, ఎన్.భార్గవి, పి.రేణుక, డి.మౌనిక, పి.సుప్రజ, రౌతు శ్రీదేవి, పైలాడ నవ్య, ఎల్.నాగమణి, గౌరీతో పాటు మరికొంతమంది విద్యార్థినులు చికిత్సపొందుతున్నారు.ఈ నేపథ్యంలో సెలవులు ప్రకటించడంతో విద్యార్థినులు ఇంటి బాట పట్టారు. తొలుత వాంతులు, విరేచనాలు, కడుపులోనొప్పితో సిబ్బంది అప్రమత్తమై కేజీబీవీలో చికిత్సలు నిర్వహించారు. పరిస్థితి విషమించడంతో 38 మందిని సీహెచ్‌సీకి తరలించారు.వీరిలో బి.పావని పరిస్థితి విషమంగా ఉండడంతో శ్రీకాకుళం రిమ్స్‌కు మెరుగైన వైద్య కోసం తరలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎం.చంద్రశేఖరనాయుడు, సిబ్బంది విద్యార్థినులకు వైద్యచికిత్సలు నిర్వహించారు. ఆర్వీఎం పీవో ఎస్.త్రినాథరావు విషయం తెలుసుకొని శుక్రవారంరాత్రి జి.సిగడాం కేజీబీవీకి చేరుకొని విద్యార్థినులను రాజాం సీహెచ్‌సీకి తరలించారు. శనివారం ఉదయం వరకు ఉండి ఎప్పటికప్పుడు విద్యార్థినులను పర్యవేక్షించాలని సిబ్బందికి ఆదేశించారు. రాష్ట్ర ఈక్విటీ కన్సల్టెంట్ పి.గీత, జీసీడీవో భారతి, అసిస్టెంట్ జీసీడీవో సత్యవతి విష యం తెలుసుకొని సీహెచ్‌సీకి చేరుకున్నారు. కొంతమంది విద్యార్థినులు శనివారం కోలుకున్నారు. కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి ఆదేశాల మేరకు మూడురోజులపాటు సెలవు ప్రకటించడంతో ఇళ్లకు పంపించారు. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీవాణి శనివారం సీహెచ్‌సీలో సమీక్షించివిద్యార్థినులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వీరితో కేజీబీవీ ప్రత్యేకాధికారిని పి.శిరీష, సర్వశిక్ష అభియాన్ కోఆర్డినేటర్ కె.శ్రీనివాసరావు, సీఎంవో ఎం.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

సమన్వయ లేక...

జి.సిగడాం: జి.సిగడాం కేజీబీవీ పాఠశాలలో కలుషిత ఆహారం తిని శుక్రవారం 31 మంది అస్వస్థతకు గురి కాగా, శనివారం వీరి సంఖ్య మరోఆరుగురు పెరిగారు.ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు విద్యార్థినులను పాఠశాల నుంచి ఇళ్లకు తీసుకువెళ్తున్నారు. విద్యార్థినుల అస్వస్థత విషయంలో అధికారులు, సిబ్బంది మధ్య సమ్వనయం కొరవడింది. అధికారులు ఒక విధంగా చెబితే, సిబ్బంది మరో విధంగా చెబుతున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మూడురోజుల పాటు సెలవు ప్రకటించినట్లు ఆర్వీఎం పీవో ఎస్.త్రినాథరావు తెలిపారు. పరిస్థితి అదుపులోకి రాకపోతే సెలవులను పొడిగించాల్సి ఉంటుందని చెప్పారు.

● పాఠశాలకు చేరిన అధికారులు

విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటన జిల్లాలో కలకలం సృష్టించింది. ఈ విషయం తెలుసుకున్న అధికార యంత్రాంగం పాఠశాలకు చేరి పరిస్థితి సమీక్షించారు.ఆర్వీఎం పీవో ఎస్.త్రినాథరావు, తహసీల్దార్ టి.నర్సయ్య, ఎంఈవో రవి, డీటీ ప్రసాదరావు పాఠశాల వద్ద పరిస్థితి సమీక్షించారు. కాగా రాజాం సీహెచ్‌సీలో చికిత్సపొందుతున్న విద్యార్థినులను ఎంపీపీ డొంక సూరీడమ్మ, వైస్ ఎంపీపీ బి.వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కుమరాపు రవికుమార్, నక్క మురళీధరరావు, బగ్గు జ్ఞానేశ్వరరావు, టీడీపీ మండల విప్ బెవర జగన్నాథరావు, మండల ఉపాధ్యక్షుడు కామోజుల సీతారాం, పొగిరి అక్కలనాయుడు, పలిశెట్టి సూర్యనారాయణ, ఏఎంసీ ఉపాధ్యక్షుడు భూపతి శ్రీరామ్మూర్తి పరామర్శించారు.



ఇళ్లకు వెళ్లిపోతున్న విద్యార్థినులు, విద్యార్థినికి పరామర్శిస్తున్న మహిళాకమిషన్ సభ్యురాలు

యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన...

జి.సిగడాం కేజీబీవీలో విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న ఇంధన శాఖ మంత్రి కిమిడి కళావెంకటరావు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. బాలికల ఆరోగ్యంపై అశ్రద్ధ చూపకుండా కోలుకునే వరకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో బాధితులతో పాటు తల్లిదండ్రు లకు సౌకర్యాలు కల్పిం చాలని తెలిపారు.

సంక్షిప్తం



గాయపడిన దుర్యోధన

అడవిపంది దాడిలో ఒకరికి గాయాలు

పెడంగో, హరిపురం, జనవరి 6: మందస మండలంలోన పెడంగోలో అడవి పంది దాడిచేయడంతో శనివారం ఎం.దుర్యోధన గాయపడ్డాడు. ఉదయం తోటలో పనికోసం వెళ్తుండగా.. పందిదాడి చేసింది. దీంతో కేకలు వేయడంతో పొలాల్లో ఉన్న రైతులు దాన్ని తరిమివేశారు. గాయపడిన దుర్యోధనను 108లో పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా ఉద్దానంలో అడవి పందులు తరచూ దాడి చేస్తుండడంతో గ్రామీణులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే అటవీ శాఖ అధికారులు అటవీ పందులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

దుకాణాలు తొలగించవద్దు

పర్లాకిమిడి: రాజవీధిలోగల చిరువ్యాపారాలు చేస్తున్న వారంతా తమ దుకాణాలు తొలగించవద్దని కలెక్టరేట్ వద్ద శనివారం నిరసన తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ రంజన్‌కుమార్ బిశ్వాల్‌కు వినతిపత్రం అందజేశారు. చిరువ్యాపారులకు బీజేపీనాయకులు సిద్ధేశ్వర్ మిశ్రో జగన్నాధ్ మహాపాత్రో, బీజేపీ కుశాక్ మోర్చా అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్ పాలో మద్దతు తెలిపారు.



ధర్నా చేస్తున్న చిరు వ్యాపారులు

ఒడిశా



క్రీడాజ్యోతి వెలిగిస్తున్న డిప్యూటీ వీసీ ప్రియా పట్నాయక్

గజ జ్యోతి వార్షిక క్రీడలు ప్రారంభం

పర్లాకిమిడి: పర్లాకిమిడిపరిధిలో గల సెంచూరియన్ యూనివర్శిటీకి చెందిన ఏడో ఇంటర్ లెవల్ ఫ్లేమ్ 2కే 18 గజజ్యోతి వార్షిక క్రీడాపోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. తొలుత విద్యార్థులు గజపతి ప్యాలస్ వద్ద గజజ్యోతి వెలిగించి పట్టణమంతా ఊరేగించి వర్శిటీ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా యూనివర్శిటీ డిప్యూటీ వీసీ ప్రియా పట్నాయక్ క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలు ప్రారంభించారు. అనంతరం సివిల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్‌విద్యార్థుల మధ్యక్రికెట్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా టాస్‌గెలిచిన సివిల్ ఇంజనీరింగ్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో మూడువికెట్ల నష్టానికి 118 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కంప్యూటర్ సైన్స్‌జట్టు 13 ఓవర్లల్లో ఐదు వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ సందర్భంగా డిప్యూటీ వీసీ ప్రియపట్నాయక్ మాట్లాడుతూ బాస్కెట్ బాల్, చెస్,టెన్నీస్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నీస్, క్రికెట్, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల ధర్నా

పర్లాకిమిడి: గజపతి జిల్లా ఆరోగ్య మిషన్ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ వద్ద ధర్నా శనివారం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రి నుంచి 200 మంది ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ సమస్యలపై వినతిపత్రాన్ని ఆరోగ్యమంత్రికి పంపించేందుకు అధికారులకు అందజేశారు.

పింఛన్ల పంపిణీ

పర్లాకిమిడి: గజపతి జిల్లా గుమ్మా సమితి కార్యాలయం ఆవరణలో 350 మంది లబ్ధిదారులకు వృద్ధాప్య ఫింఛన్లను ఎమ్మెల్యే కె.సూర్యారావు అందజేశారు.

రాష్ట్రంలో ప్రతిపక్షం ఎక్కడ?

● మంత్రి అచ్చెన్నాయుడు సూటి ప్రశ్న



చంద్రన్న కానుకలను అందజేస్తున్న మంత్రి, ఎంపీ

రంగోయి(పలాస), జనవరి 6: రాష్ట్రంలో ప్రతిపక్షం ఎక్కడా లేదని, వారి నాయకులు పాదయాత్రలు, విమర్శలకు మాత్రమే పరిమితమయ్యారని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. మండలం రంగోయి గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బంగాళాఖాతంలో కలిసిపోగా, ఆ పార్టీలో ఉన్న నాయకులు మరో పిల్ల పార్టీలో చేరి రాష్ట్రంలో కనుమరుగయ్యారని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలంటే వారికి కనీసం గౌరవం లేదని, కనుకనే వాటికి హాజరుకాలేకపోతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన తెలిపారు. టెక్కలి డివిజన్‌లో పూర్తి స్థాయి సాగునీరు అందించే ఆఫ్‌షోర్ రిజర్వాయరును జూలై నాటికి పూర్తిచేస్తామన్నారు. ఎంపీ రామ్మోహన్నాయుడు మాట్లాడుతూ రుణమాఫీ రాని వారికి ప్రజాదర్బారు నిర్వహించి మాఫీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. మహిళల సామూహిక సీమంతాల్లో మంత్రి, ఎంపీ పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షురాలు గౌతు శిరీష, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్‌రావు, మండల ప్రత్యేకాధికారి బాలసుబ్రహ్మణ్యం, జన్మభూమి పరిశీలకులకు కూన సూర్యనారాయణ, సర్పంచ్ బత్తిన శాంతమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు బత్తిన రూపవతి, తహశీల్దార్ కళ్యాణచక్రవర్తి, ఎంపీడీవో పి.సూర్యనారాయణతో పాటు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

జన్మభూమి గరం గరం

వంగర, జనవరి 6 : కొట్టిశలో శనివారం నిర్వహించిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమం రసాబసాగా మారింది. మరుగుదొడ్లు నిర్మించాలని తహసీల్దారు మంగు కోరడంతో గ్రామస్థులు మూకుమ్మడిగా సమస్యలు ఏకరవు పెట్టారు. నాలుగేళ్లుగా ఉపాధి పనులు కల్పించడంలేదని, కుంటుసాకులు చెబుతూ కాలయాపన చేయడం ఎంతవరకు సమంజమని ప్రజలు ఆమెను ప్రశ్నించారు. సమస్యలు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని, గ్రామసభ వద్ద అంటూ యువత పట్టుబట్టారు. అధికారులు నచ్చజెప్పినా ఫలితం లేకపోయింది. దీంతో తూతూ మంత్రంగా గ్రామసభను

'జన్మభూమి' బహిష్కరణ

సీతంపేట రూరల్. జనవరి 6: మండలంలోని కడగండి, శంభాం, సోమగండి పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలను గిరిజనులు శనివారం బహిష్కరించారు. పభుత్వం గిరిజనులకు తీరని అన్యాయం చేస్తుందని, బోయవాల్మీ కులాలను ఎస్టీల్లో చేర్చడం, అర్హులైన వారికి పథకాలు అందకపోవడం జరుగుతుందని సర్పంచ్‌లు ఎస్.గోపాల్, ఎస్.రాము, తుండక కాంతమ్మలు తెలిపారు. దీంతో ఎంపీడీవో రాధాకృష్ణ, తహసీల్దార్ శ్రీనివాసరావు, వివిధశాఖలకు చెందిన అధికారులు వెనుదిరిగారు.

సంక్షిప్తం



'నిర్వాసితులను ఆదుకుంటాం'

ఆమదాలవలస రూరల్, జనవరి 6 : ప్యాకెజీలో లబ్దిపొందని నిర్వాసితులకు న్యాయం చేస్తామని జేసీ చక్రధరబాబు అన్నారు. ప్యాకేజీలో నమోదు కాని వారికి ఎన్టీఆర్ ఇళ్ల మంజూరుతో పాటు ఇంటిపనిలో ఉపాధి కూలీ చెల్లింపులు నిర్వహిస్తామన్నారు. శనివారం కొల్లివలస సమీపంలో నిర్వాసితుల కాలనీని రామ్‌శంకర్ ఆధ్వర్యంలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాసితులకు చంద్రన్న సరుకులను పంపిణీ చేశారు. ఆయన వెంట ఆర్డీవో బి.దయానిధి, పౌర సరఫరాల మేనేజర్ ఆర్.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ ఎస్.బాబ్జీరావు, సీఎస్‌టీడీ జి.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన

నరసన్నపేట, జనవరి 6 : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ.301కోట్లతో ప్రతిపాదనలు పంపించామని సర్వశిక్షాభియాన్ ప్రాజెక్టు ఉత్తరాంధ్ర జిల్లాలు ఈఈ చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రతీ పాఠశాలకు రక్షణగోడ, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపించామన్నారు. 40శాతం ప్రభుత్వం మంజూరు చేయగా గుత్తేదారులే 60శాతం అప్పుగా తీసుకువచ్చి పనులు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ మొత్తాన్ని వడ్డీతో పాటు ఐదేళ్ల తర్వాత ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.

సీఎల్‌నాయుడు బీఈడీ కళాశాలకు జాతీయస్థాయి గుర్తింపు

పాలకొండ రూరల్, జనవరి 6 : స్థానిక సీఎల్‌నాయుడు బీఈడీ కళాశాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. దేశంలో సుమారు 13,500 ఉపాధ్యాయ కళాశాలల్లో ఉత్తమ ఉపాధ్యాయ విద్యను అందించే కళాశాలలపై బెంగుళూరుకు చెందిన హైయ్యర్ ఎడ్యుకేషన్ రివ్యూ మ్యాగజైన్ కమిటీ సర్వే నిర్వహించగా... వీటిలో 20 కళాశాలలను గుర్తించగా అందులో సీఎల్‌నాయుడు బీఈడీ కళాశాల ఉండటం విశేషం. ఈ మేరకు శనివారం కళాశాలలో కరస్పాండెంట్ సీఎల్‌నాయుడు ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం నిర్వహించి ప్రిన్సిపాల్ స్వర్ణలత, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో సీహెచ్.వెంకటరావు, నారాయణరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా టీడీపీ : విప్ రవికుమార్


పొందూరు, జనవరి 6 : సంక్షేమం, అభివృద్ధి టీడీపీకి రెండు కళ్లని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ అన్నారు. మండలం గోకర్ణపల్లిలో శనివారం నిర్వహించిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగాకార్యక్రయాలు రూపొందిస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి ఇంటి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని కాపాడదామని పిలుపునిచ్చారు. అలాగే గోరింట, కోటిపల్లిలో జన్మభూమి సభలు నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి ఎం వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, సర్పంచులు ఎస్.అనిత, సీహెచ్.శ్రీలక్ష్మి, జి.ఉషామతి, ఎంపీటీసీలు పద్మావతి, ఎస్.రమణలు పాల్గొన్నారు.



రుణమాఫీ పత్రాలు అందిస్తున్న విప్

దేశానికే ఆదర్శం.. 'జన్మభూమి' : కలెక్టర్

దీర్ఘాశి(పోలాకి), జనవరి 6: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపడుతున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ ధనంజయరెడ్డి అన్నారు. శనివారం మండలం దీర్ఘాశిలో సర్పంచ్ పల్లి ఝూన్సీరాణి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి సభలో పాల్గొన్న ఆయన మట్లాడారు. జన్మభూమిని 13వేల పంచాయతీల్లో నిర్వహించడం, సమస్యలను అక్కడే పరిష్కరించడం శుభపరిణామమన్నారు. రైతులకు రెండో పంటకు సాగునీరు అందించే విధంగా వంశధార, మడ్డువలస రిజర్వాయర్లను అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఫైబర్ బ్రిడ్ కార్యక్రమం ద్వారా 82 గ్రామాలకు నెట్‌వర్క్ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే బగ్గరమణ మూర్తి మాట్లాడుతూ పేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయమన్నారు. పంచాయతీ అధికారి గరిమెళ్ల రవికుమార్, అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

'విశ్వబ్రాహ్మణులను ఆదుకోవాలి'

● స్వర్ణకార సంక్షేమ జిల్లా అధ్యక్షుడు చిన్నారి



పలాస, జనవరి 6 : విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్వర్ణకార సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి చిన్నాచారి అన్నారు. శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. చేతివృత్తుల వారిని అన్ని విధాలుగా ఆదుకుంటున్న ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులపై ఆదరణ చూపకపోవడం దురదృష్టకరమన్నారు. బంగారు ఆభరణాలు రడీమేడ్‌గా దొరుకుతుండడంతో.. చేతివృత్తి పనులు తగ్గాయని, జీవనోపాధి లేక బతుకులు దుర్భరంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మా సామాజిక వర్గాన్ని రాజకీయంగా, అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు.

గ్రీవెన్స్, డయల్ యువర్ కలెక్టర్ రద్దు

శ్రీకాకుళం సిటీ, జనవరి 6 : జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 8వ తేదీ సోమవారం నిర్వహించాల్సిన డయల్ యువర్ కలెక్టర్, గ్రీవెన్స్‌సెల్ కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్టు కలెక్టర్ కె.ధనంజయరెడ్డి తెలిపారు. ఆ రోజున ప్రజలు జన్మభూమి కార్యక్రమంలో తమ వినతులు అందించవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని ఆయన కోరారు. అలాగే ఆదివారం జన్మభూమి - మాఊరు గ్రామసభలు నిర్వహించనున్న గ్రామాల్లో పాఠశాలలు తెరవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకాన్ని అందించాలన్నారు.

ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పిస్తాం

● అర్హులందరికీ ప్యాకేజీలు ● నిర్వాసితుల కాలనీల్లో మౌలిక వసతులు ● జేసీ చక్రధరబాబు



నిర్వాసితుల కాలనీలో పర్యటిస్తున్న జేసీ

ఎల్.ఎన్.పేట, జనవరి 6 : వంశధార ప్రాజెక్టు నిర్వాసితులకు అన్ని విధాలుగా అందుకుంటామని, ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించే దిశగా చర్యలు చేపడతామని జేసీ చక్రధరబాబు అన్నారు. మండలంలోని శ్యామలాపురం, కరకవలస గ్రామాల వద్ద తులగాం, పాడలి నిర్వాసితులకు ఏర్పాటు చేసిన పునరావాస కాలనీల్లో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వాసితులకు చంద్రన్న కానుకలను అందజేసారు. అలాగే జిల్లా రైస్‌మిల్లర్ల యాజమాన్యం సౌజన్యంతో కుటుబానికి 20 కేజీల బియ్యాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్వాసిత కాలనీల్లో రెండు నెలల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. నిర్వాసితులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఆవులు, గొర్రెలు, కోళ్ల పెంపకానికి బీసీ, ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే అభివృద్ధి పనులు పర్యవేక్షించేందుకు వివిధ శాఖలకు చెందిన అధికారులు తరుచూ వచ్చేలా చూస్తామన్నారు. ఇప్పిటి వరకు యూత్ ప్యాకేజీ... పింఛన్లు, రేషన్‌కార్డుల సమస్యలను పరిష్కారం చూపిస్తామని ఆయన భరోషా ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన ప్యాకేజీ డబ్బులు అయిపోయానని, ఇళ్లు కట్టుకునేందుకు ఇబ్బందులు పడుతున్నామని ఎన్.కల్యాణి, ఎస్. ఎంకమ్మలు జేసీ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందిస్తూ 1800 ఇళ్లు నిర్వాసితులకు ఇచ్చామని, వాటి నిర్మాణానికి రూ.1.50లక్షలు మంజూరు చేశామన్నారు. డీఎస్‌వో జి.మోహన్‌రావు, ఆర్డీవో బి.దయానిధి, సీఎస్ డీటీ కూర్మారావు, జిల్లా రైస్‌మిల్లర్ల సంఘం ఉపాధ్యక్షుడు ఎల్. శ్రీక్రిష్ణ, మండల అధ్యక్షుడు ఎ. ధనుంజయరావులు పాల్గొన్నారు.

మహాసింగి (కొత్తూరు), జనవరి 6: వంశధార పునరావాసకాలనీల్లో నిర్వాసితులకు అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జేసీ చక్రధర్‌బాబు తెలిపారు. శనివారం మహాసింగి పునరావాసకాలనీని ఆయన సందర్శించి పరిశీలించారు. పునరావాసకాలనీలో కొత్తగా పంచాయతీలు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నట్టు తెలిపారు. ఒక్కో పునరావాసకాలనీల్లో భజన మండలిలు ఏర్పాటుకు టీటీడీ రూ.8 లక్షలు మంజూరు చేసిందన్నారు.

మంత్ర ముగ్గులు..!

'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ముగ్గుల పోటీలకు విశేష స్పందన

(శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి/ శ్రీకాకుళం సిటీ/ పలాస, జనవరి 6) 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ఆధ్వర్యంలో (టాటా జెమినీ టీ ముత్యాలముగ్గుల పోటీలకు టేస్ట్ పార్టనర్‌గా గోల్డ్‌డ్రాప్, ఫ్యాషన్ పార్ట్‌నర్‌గా డిగ్‌సేల్, హెల్త్ పార్ట్‌నర్‌గా అమృతబిందు సహకారంతో) శనివారం శ్రీకాకుళం, పలాస కేంద్రాల్లో నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. శ్రీకాకుళం నగరంలో ఎన్టీఆర్ మున్సిపల్ గ్రౌండ్‌లో, పలాసలో గాయత్రి మాన్సన్స్ ఎస్టేట్ మైదానంలో నిర్వహించిన పోటీలకు మొత్తంగా 195 మంది పాల్గొన్నారు. శ్రీకాకుళంలో ఓ స్కాట్లాండ్ మహిళ ముగ్గులపై రంగులద్ది ఆశ్చర్యపరిచారు. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు తదితరులు పలాసలో మందస మండలం పట్టులోగాం ఆశ్రమ పాఠశాలల విద్యార్థినులు ప్రదర్శించిన థింసా నృత్యంలో పాల్గొన్నారు.

శ్రీకాకుళం...


ఆశాజ్యోతికి ప్రథమ బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, ఎస్ఆర్ షాపింగ్‌మాల్ అధినేత గోపీనాథ్‌రెడ్డి, ఆంధ్రజ్యోతి బ్రాంచి మేనేజర్ సోమశంకరరావు తదితరులు


ద్వితీయ, తృతీయ విజేతలు జ్యోతి, మణిమాలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం



ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన ముగ్గులతో విజేతలు జ్యోతి, మణిమాల

పలాసలో...


ప్రథమ బహుమతి విజేత జి.సునీతకు నగదు అందజేస్తున్న కొర్ల కన్నారావు, డా.సీదిరి అప్పలరాజు తదితరులు


ద్వితీయ, తృతీయ విజేతలు అనూష, హారికకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం


ద్వితీయ స్థానం పొందిన ముగ్గుతో విజేత అనూష


తృతీయ స్థానం పొందిన ముగ్గుతో విజేత హారిక



రాష్ట్రస్థాయి విజేతగా నిలవాలన్నదే లక్ష్యం

ఈ ఏడాది శ్రీకాకుళంలో 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి సాధించడం ఆనందంగా ఉంది. గతేడాది కూడా పోటీల్లో పాల్గొని కాన్సోలేషన్ బహుమతిని సాధించాను. ఈ ఏడాది ఎలాగైనా ప్రథమ బహుమతి సాధించాలన్న పట్టుదలతో ముందుకు సాగాను. విజయవాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయిలో పోటీల్లో విజేతగా నిలవాలన్నదే నా లక్ష్యం.

- మొసలకంటి ఆశాజ్యోతి, ప్రథమ బహుమతి విజేత, శ్రీకాకుళం



ఏటా పాల్గొంటున్నా..

ఏటా 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొంటున్నాను. 2014లో ప్రథమ బహుమతి సాధించి, హైదరాబాద్‌లో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నాను. చిన్నప్పటి నుంచి ముగ్గుల వేయడమంటే ఆసక్తి. ఈసారి ద్వితీయ బహుమతి సాధించడం సంతోషంగా ఉంది.

- వీకే జ్యోతి, ద్వితీయ బహుమతి విజేత, బలిజేపల్లివారి వీధి, శ్రీకాకుళం




విజేతగా నిలవాలన్న సంకల్పంతో...

'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీల్లో తృతీయ బహుమతి సాధించడం ఆనందంగా ఉంది. గత ఐదేళ్లుగా ఈ పోటీల్లో పాల్గొంటున్నాను. విజేతగా నిలవాలన్న సంకల్పంతో చాలా రోజులుగా ప్రాక్టీస్ చేశాను. సంప్రదాయం ఉట్టిపడేలా 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ముగ్గుల పోటీలు నిర్వహించడం హర్షణీయం.

- వైశ్యరాజు మణిమాల, తృతీయ బహుమతి విజేత, పెద్దపేట, నరసన్నపేట


ఉత్సాహంగా ముగ్గు వేస్తున్న వృద్ధురాలు






శ్రీకాకుళంలోని ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో పోటీలను పరిశీలిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి, ఆంధ్రజ్యోతి బ్రాంచి మేనేజర్ సోమశంకరరావు, ఇతర సిబ్బంది


రంగులద్దుతున్న విదేశీ వనిత



పలాసలో గాయత్రి మాన్సన్స్ ఎస్టేట్ మైదానంలో పోటీలను పరిశీలిస్తున్న దృశ్యం




పలాసలో స్పాన్సర్‌షిప్ లోగోలను ముగ్గుల రూపంలో వేసిన మహిళలు



ఎంతో ఆనందంగా ఉంది

నాకు ప్రథమస్థానం రావడం ఎంతో ఆనందంగా ఉంది. గతంలో 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' నిర్వహించిన ముత్యాలముగ్గుల పోటీల్లో పాల్గొన్నాను. తృతీయ స్థానం, కన్సోలేషన్ ప్రైజ్‌తోనే సరిపెట్టుకున్నా. ప్రస్తుతం కృషికి తగ్గ ఫలితం లభించింది. ఇటువంటి పోటీలు సంక్రాంతి మరిపించే విధంగా నిర్వహించడం అభినందనీయం.

- జి.సునీత, ప్రథమ బహుమతి విజేత, కాశీబుగ్గ



ఊహించని విధంగా...

ఊహించని విధంగా బహుమతి వచ్చింది. ముగ్గులను మరచిపోతున్న ఈ రోజుల్లో 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' పోటీలు నిర్వహించి సంక్రాంతిని గుర్తుకు తేవడం అభినందనీయం. ఇటువంటి పోటీలు మహిళలకు ముగ్గులపై ఆసక్తిని కలిగిస్తాయి.

- జె.అనూష, ద్వితీయ బహుమతి విజేత, హరిపురం



ఆసక్తి పెరిగింది

ముగ్గుల పోటీలు మహిళల్లో ఆసక్తిని పెంచాయి. ఇదొక కొత్త పరిణామం. అంతరించిపోతున్న మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే బాధ్యతను 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' తీసుకోవడం ప్రశంసనీయం.

- కె.హారిక, తృతీయ బహుమతి విజేత, కాశీబుగ్గ


శ్రీకాకుళంలో మహిళలు వేసిన విభిన్న రకాల రంగవల్లులు


యువతుల సందడి


శ్రీకాకుళంలో ముగ్గులను చూస్తున్న న్యాయనిర్ణేతలు


పలాసలో ఆకట్టుకున్న సంక్రాంతి ముగ్గు


ముగ్గులను పరిశీలిస్తున్న దృశ్యం


విద్యార్థినుల థింసా నృత్యంలో పాల్గొన్న మంత్రి, ఎంపీ

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్‌సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్క్‌హోమ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్‌డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హోమ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ వి.హైఖెలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్‌రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్(1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి.. 1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాన్‌త్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్నంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పు ధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాఫులంటారు. గ్రాఫుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్‌డ్యూయీ, అగస్టన్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.

అలోవేరా డ్రింక్

స్వయం ఉపాధి



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కనైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంద సేవా సంస్థలు ఆధారాలతో సహా నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లిచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్స్‌ఫైబర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్, కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

Why was the speaker happy?

UNIT -2 : WIT AND HUMOUR

Reading Comprehension

Read the following passages and answer the questions

1) I am wondering if they'll come at all.
   a) Who is the speaker of these lines ?
   Ans: Mr. Henry slater
   b) Whom does 'they' denote?
   Ans: Elizabeth and Ben Jordan
   c) Why did the speaker doubt about their arrival ?
   Ans: Because Mrs. Slater fought with Elizabeth earlier
2) They'll Stretch, won't they?
   a) Who is the speaker ?
   Ans: Mrs.Slater
   b) Who are these words addressed ?
   Ans: Mr. Slater
   c) What does 'they' denote ?
   Ans: Abel's slippers
3) What are they coming for? They have not been here for ages.
   a) What does 'for ages' mean?
   Ans: for so long
   b) 'They refer to ? '
   Ans: Mr and Mrs Jordan
4) Are you planning to pinch it ?
   a) Who is the speaker ?
   Ans: Victoria
   b)It refers to _______?
   Ans: Abel's bureau
5) I told him to put them on to stretch them; they were that new and hard
   a) Which phrase gives the meaning to wear ?
   Ans: put on
   b) Who is the speaker ?
   Ans: Amelia Slater
   c) Who had to put them on?
   Ans: Mr. Slater
6) Oh, grandpa, I'm so glad your are not dead!
   a) Who said this ?
   Ans: Victoria
   b) Why was the speaker happy?
   Ans: Because her grandpa was not dead
   c) Why was it assumed that grandpa was dead?
   Ans: Because grandpa was not moving
7) It didn't take you long to start dividing my things between you. I'll tell you what I am going to do. Since your mother died, I have lived part of time with you, Amelia, and part with you, Lizzie.
   a) Who shared the things between them?
   Ans: Amelia ad Elizabeth
   b) Why did they share things?
   Ans: Because they thought that their father died
   c) Whose mother died ?
   Ans: The mother of Amelia and Elizabeth
8) 'When I catch him, I'll tie him up under the tree all night.' He muttered to himself.
   a) Who is the speaker ?
   Ans: The potter
   b) Whom did he want to catch ?
   Ans: The donkey
   c) What did he want to do with him?
   Ans: He wanted to tie him up under the tree all night
9) 'Oh, how tall he is !' sighed the potter. 'I shall never be able to climb on his back.'
   a) Who is tall ?
   Ans: The horse
   b) Why did the potter sigh ?
   Ans: Because he found that the horse was tall and he couldn't climb it.
10) "Look how humble he is !" they said to each other
   a) Who does 'they' refer to ?
   Ans: People
   b) Who is humble ?
   Ans: The Potter
   c) Why did they think that he is humble?
   Ans: Because he was coming to the king on foot

SYNONYMS

Vigorous	-	Healthy, Strong, energetic
Plump	-	round, chubby
Vulgar	-	mean, paltry, rude
Precocious	-	Talented, premature
Amazed	-	surprised, wondered
Droop	-	sink, bend
Suppose	-	think
Briskly	-	quickly
Stretch	-	pull, magnify
Startled`	-	surprised, amazed
Stupefied	-	shocked, surprised
Daft	-	crazy, foolish
Shabby	-	poor, miserable

10th English



Pinch	-	steal, remove
Fetch	-	bring
Appeal	-	request, plea
Stout	-	thick, strong
Complacent	-	insensible, apathetic
Solemnly	-	seriously, sincerely
Merry	-	happy, pleasant
Annoy	-	make angry, irritate
Swindling	-	fleecing, cheating
Certain	-	sure
Reluctantly	-	unwillingly
Transfixed	-	shocked, surprised
Chuckling	-	laughing, giggling
Obviously	-	clearly
Gingerly	-	carefully, cautiously
Retreats	-	goes back, backward
Sneaked	-	enter quickly, approach stealthily
Tom foolery	-	silly behavior
Fancy	-	desire
Realize	-	understand
Pause	-	silence, stop

ANTONYMS

Upstairs	x	downstairs
Heavy	x	light
Open	x	close
Reveal	x	conceal
Gay	x	sad, unpleasant
Malicious	x	loving, unmalicious
Vigorous	x	dull, lethargic
Suddenly	x	gradually
Clings	x	separate, unsticking
Dead	x	alive
Crazy	x	realistic, practical
Like	x	dislike
Timidly	x	bravely
Certain	x	uncertain
Valuable	x	cheap inexpensive
Purpose	x	casual
Annoy	x	soothe, comfort
Pick	x	drop
Rises	x	falls
Last	x	first
Silly	x	serious
Reluctantly	x	unwillingly
Handsome	x	ugly
Always	x	never
Complete	x	incomplete
Jolly	x	serious
Worth	x	demerit
Merry	x	unhappy
Thoughtful	x	thoughtless
Honourable	x	dishonourable
Particular	x	general
Well	x	unwell
Appears	x	disappears
Fasten	x	open, detach
Front	x	back
Delicate	x	strong, sturdy
Welcome	x	farewell
Daft	x	balanced
Precocious	x	late, dull

PHRASAL VERBS

1) Call into : invite a person to come to a place. Ex: He called me into the room and beat me
2) Be off : go away. Ex: Be off immediately! Don't show your face
3) Talk over : speak about something Ex: He often talks over his business
4) Break down: stop functioning Ex: The truck broke down in the middle of the road
5) Arrange with : plan to include something Ex: I arranged with the company for better salary
6) Get rid of : to stop / avoid Ex: you should get rid of your bad habits
7) Get off : take off Ex: He got off his shirt and jumped in to the wall
8) Take off : remove Ex: He took off clothes before going to bed
9) Run up : move fast to a place Ex: she ran up to school as it was late
10) Stagger in : walk unsteadily Ex; The drunken man staggered in and fell down
11) Put up with : to tolerate Ex: I can't put up with his rude behavior.
12) Turn over: keep someone under the control of
    Ex: The president asked the clerk to turn over all the records.
13) Pick up : collect, gather Ex: He picked up the pebbles along the river.



O.Srinivasa Reddy
Sr.faculty
seenu2013@gmail.com

IDIOMS & PHRASES

1) The dear departed : The dead person
   I donated new clothes in memory of 'the dear departed ' in my family.
2) Get one's own way : To convince other people to do what one wants.
   He is so clever that he gets his own way in everything.
3) For ages: for a long time
   She hasn't come her for ages
4) Set foot : Enter
   He urged her to set foot in the business
5) Drive a hard bargain : Work hard to negotiate a deal
   She is such a practical minded person that she drives a hard bargain
6) Get one's eye : Look at
   They get their eye on money
7) Give away : Give without expecting anything in return
   He often gives away old clothes to orphans
8) On purpose : Intentionally / Deliberately
   He didn't come to the party on purpose
9) Nothing short of : Equal to
   Her might is nothing short of a lion's
10) For certain : Surely
    For certain, this book is very useful.

ఫెలోషిప్స్

ఖొరానా ప్రోగ్రాం ఫర్ స్కాలర్స్-2018

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం ఇండో - యుఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం(ఐయుఎస్ఎస్‌టిఎఫ్), ఫార్వర్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖొరానా ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

ఫెలోషిప్: ఎంపికైన అభ్యర్థులకు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా పరిశోధన అవకాశం కల్పిస్తారు. స్టయిపెండ్‌తో పాటు విమాన చార్జీలు చెల్లిస్తారు.

ప్రోగ్రాం కాలవ్యవధి:
2018 సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా 10 - 12 వారాలు.

అర్హత: బయోటెక్నాలజీ ఒక సబ్జెక్టుగా చదువుతున్న బిటెక్/ఎమ్మెస్సీ/ఎంబిబిఎస్/బిఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు.

ఎంపిక: ఐయుఎస్ఎస్‌టిఎఫ్ నిబంధనల ప్రకారం

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

చివరి తేదీ: 2018 జనవరి 31

వెబ్‌సైట్: http://iusstf.org/

నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్

హైదరాబాద్‌లోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్‌సిఆర్ఐ) రూరల్ స్టడీస్‌లో పరిశోధన చేసే అభ్యర్థుల నుంచి ఫెలోషిప్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

డాక్టొరల్ ఫెలోషిప్స్ ఇన్ రూరల్ స్టడీస్

కాల వ్యవధి: మూడు సంవత్సరాలు

ఫెలోషిప్: నెలకు రూ.15,000తో పాటు కంటింజెన్సీ గ్రాంటు కింద సంవత్సరానికి రూ.15,000 చెల్లిస్తారు.

విభాగాలు: రూరల్ మేనేజ్‌మెంట్, రూరల్ కమ్యూనికేషన్, రూరల్ టూరిజం, రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, రూరల్ సోషల్‌వర్క్/సోషియాలజీ, రూరల్ ఎడ్యుకేషన్, ఇతర విభాగాలు.

అర్హత: సంబంధిత విభాగాల్లో ఏదైనా సంస్థలో పిహెచ్‌డి చేసేందుకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు అర్హులు. పీజీ/నెట్/స్లెట్/ఎంఫిల్ ఉత్తీర్ణులై ఉండాలి.

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. ఒక కాపీని ఇమెయిల్ చేయాలి.

చివరి తేదీ: 2018 జనవరి 25

చిరునామా: Member Secretary, NCRI, #5-10-174, Shakar Bhavan, Ground Floor, Basheerbagh, Hyderabad -500004.

ఇమెయిల్: fellowship.ncri@gmail.com

వెబ్‌సైట్: http://www.ncri.in/

బాలకృష్ణమ్మకు నివాళి

కవిటి, జనవరి6: ఉపాధ్యాయ ఉద్యమ కెరటం మార్చు బాలకృష్ణమ్మ అని మండల ఏపీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.రంగారావు, ఎం.గోపి అన్నారు. శనివారం బాలకృష్ణమ్మ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ఎం.ఢిల్లేశ్వరరావు, బి.లక్ష్మణమూర్తి, బి.కృష్ణారావు, రఘుపాణిగ్రహి , తేజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్తం



కవిటిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

చెత్త నుంచి సంపద తయారీ

కవిటి: కవిటి పంచాయతీలో ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి చెత్తను తరలించే ప్రక్రియ ప్రారంభించినట్టు సర్పంచ్ పి.శేఖర్ తెలి పారు. గ్రామ పరిశుభ్రతపై శనివారం కవిటిలో ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 12 నుంచి ఇంటింటికీ గ్రీన్, రెడ్ బకెట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా బకెట్లలో చేసి పంచాయతీ పారిశుధ్య కార్మికులకు అందించాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సుదర్శనరావు, లోకనాథం, ఎస్.నాగరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి మణి

చట్టాలపై అవగాహన పెంచుకోండి

ఇచ్ఛాపురం, జనవరి6: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి అన్నారు. శనివారం స్థానిక కస్తూర్బా పాఠశాలలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గిన్ని సీతయ్యరెడ్డి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మణి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం బాలికా విద్యను ప్రోత్సాహిస్తుందన్నారు. ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. కష్టపడేతత్వం అలవరుచుకోవాలన్నారు. 14ఏళ్ల లోపు బాలబాలికలకు ప్రభుత్వం ఉచిత విద్య, నిర్బంధ విద్య అందిస్తుందని, తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎల్ నారాయణ, న్యాయవాదులు, పాఠశాల ఎస్‌వో వాసంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలి

కుమ్మరిపేట (సోంపేట), జనవరి6: ప్రతిఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలని ఎన్ఎస్ఎస్ పీవో పి.అరుణ్‌కుమార్ అన్నారు. శనివారం కుమ్మరిపేటలో ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని చెత్తచెదారం తొలగించారు. అనంతరం మరుగుదొడ్లపై సర్వే నిర్వహించారు. 25 మందికి మరుగుదొడ్లు లేనట్లు గుర్తించి నిర్మించుకోవాలని అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.

పండగకైనా బిల్లులు అందేనా?

మండుటెండల్లో చెమటలు కక్కుతూ ఉపాధి పనులు చేసినా బిల్లులు మాత్రం అందడంలేదు. మూడు నెలలకు సంబంధించి వేతనాలు నిలిచిపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు.. ప్రతిరోజూ బ్యాంకులు, పోస్టల్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా డబ్బులు మాత్రం అందడంలేదు. గట్టిగా అడిగితే సాంకేతిక లోపం అని సాకు చెబుతున్నారు. ఇలా అయితే ఎలా బతికేదని కూలీలు ఆవేదన చెందుతున్నారు. కనీసం సంకాంత్రికైనా బిల్లులు చెల్లించాలని కోరుతున్నారు. ఇదీ మండలంలోని వేతనదారుల దుస్థితి.

- నెలలు గడుస్తున్నా చెల్లించని ఉపాధి వేతనాలు
- ఇబ్బందులు పడుతున్న కూలీలు



పాయితారిలో ఉపాధి పనులు చేస్తున్న వేతనదారులు(ఫైల్)

ఇచ్ఛాపురం రూరల్, జనవరి5 : మండలంలోని 21 పంచాయతీల్లో 596 గ్రూపులు ఉన్నాయి. 7,124మంది ఉపాధి కూలీలు పనులు చేస్తున్నారు. వీరికి గత ఏడా ది జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలలకు సంబం ధించి వేతనాలు చెల్లించాల్సి ఉంది. సుమారు రూ.8.54 లక్షల వరకు పెండింగ్ ఉంది. ముచ్చింద్ర, కేదారిపురం, డొంకూరు, కొళిగాం, బిర్లాంగి, మశాఖపురం, పాయితారి, టి.బరంపురం, తేలుకుంచి, తదితర పంచాయతీల్లో వేతనదారులకు అధిక మొత్తంలో బిల్లులు చెల్లించలేదు. దీంతో కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మస్తర్ల ఆధారంగా వారం రోజులకు ఒకసారి మూడు రోజులకు సంబంధించిన వేతనం అందించాల్సి ఉంది. అయితే, మూడు నెలల వేతనాలు నిలిచిపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. బిల్లులు ఎప్పుడు విడుదలవుతాయా? అని ఆశతో ఎదురు చూస్తున్నారు. సంక్రాంతికైనా పెండింగ్ బిల్లులు పూర్తి స్థాయిలో విడుదల చేయాలని వారు అధికారులను కోరుతున్నారు.

ఆధార్ అనుసంధానంతో ఆలస్యం..

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు కేంద్రం నుంచి నేరుగా నిధులు అందించేందుకు ప్రతి వేతనదారుడు తన బ్యాంక్ ఖాతాకు ఆధార్ సంఖ్యను అనుసంధానం చేసుకోవాలనే నిబంధన ఉంది. దీంతో వేతనాల విడుదల మరింత ఆలస్యం అవుతోంది. కూలీలు, వృద్ధులకు ఆధార్ అనుసంధానం అంటే ఏమిటో తెలియక బ్యాంకులు, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

వేతనాలు విడుదలవుతున్నాయి



ఉపాధి కూలీలకు ఇప్పటి వరకు రావాల్సిన వేతనాలు వారి ఖాతాల్లో జమ అవుతున్నాయి. వేతనదారులు తమ బ్యాంక్ ఖాతాకు ఆధార్ అనుసంధానం చేసుకుంటే మరింత వేగంగా బిల్లులు అందుతాయి. మిగిలిన అన్ని బకాయిలు కూడా మరో పది రోజుల్లో ఖాతాల్లో జమ అవుతాయి.

ఎస్.ప్రమీల, ఏపీఎం, ఇచ్ఛాపురం

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:	
ఎం.సురేష్	83398-87881
ఎంపీడీవో	
పి.రామకృష్ణ	8790007929
వ్యవసాయ అధికారి	
బి.నరసింహమూర్తి	8886612652
మండల విద్యాశాఖాధికారి	
ఎం.మురళీకృష్ణ	9441729951
మున్సిపల్ కమిషనర్	
పి.రవిబాబు	9849905782
ఏఈ (హౌసింగ్)	
కె.రాజగోపాల్	7093930228
మండల ఇంజనీరింగ్ అధికారి	
ఆర్. దొళాయ్	9553520599
ఏఈ (రూరల్ వాటర్ సప్లై)	
ఎ.మురళీకిషోర్	7702113335
పశువైద్యాధికారి	
టి.శిరీష	8790996646
వెలుగు ఏపీఎం	
ఎస్.ప్రసాద్	8008803897
ఎన్ఆర్‌జీఎస్ ఏపీవో	
ప్రమీలా	8790007651
ఆర్అండ్‌బీ జేఈ	
రవికాంత్	9440459129
ఐసీడీఎస్ పీవో	
డి.నాగమణి	9618104943
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	
బి.మంగమ్మ	9980425792
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	
ఎం.రూపావతి	9441249767

ఇచ్ఛాపురం

విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు

- ప్రణాళిక ప్రకారం చదవాలి
- ఎమ్మెల్యే బెందాళం అశోక్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

ఇచ్ఛాపురం, జనవరి6 : ఇంటర్ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రణాళిక ప్రకారం చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. శనివారం స్థానిక బాలిక కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకట్‌మోహన్ అధ్యక్షతన కళాశాల వార్షికోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. విద్యార్థుల జీవితంలో ఇంటర్ విద్య ఎంతో ముఖ్యమని, భవిష్యత్‌ను నిర్ణయించేది ఇదేనన్నారు. పరీక్షల సమయంలో టీవీలు, ఫోన్లకు దూరంగా ఉండి ప్రణాళికతో చదివితే మంచి మార్కులు వస్తాయన్నారు. కళాశాల కోసం ఆర్అండ్‌బీ బంగ్లాలో ఎకరా స్థలాన్ని కేటాయించామని, వచ్చే వార్షికోత్సవాన్ని కొత్త భవనంలో జరిగేటట్టు కృషి చేస్తానని తెలిపారు. కళాశాలలో 700మంది విద్యార్థినులు చదువుతున్నారని, సరైన సౌకర్యాలు, సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రిన్సిపాల్ వెంకట్‌మోహన్ ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, జడ్పీటీసీ సభ్యుడు లింగరాజురెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ సాడి సహదేవ్‌రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కాళ్ల ధర్మారావు, శ్రీనివాసరావు, చాట్ల తులసీదాస్‌రెడ్డి, కొండా శంకర్‌రెడ్డి, గుజ్జు జగన్నాథరెడ్డి, నందికి జాని, జనసేన సేవాదళ్ ప్రతినిధి దాసరిరాజు, హెచ్‌ఎం పద్మవల్లి, ప్రిన్సిపాల్ రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలి

రావివలస(టెక్కలి), జనవరి6 : విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్ఎల్ నాయుడు అన్నారు. శనివారం రావివలస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పోలాకి రమేష్ వితరణగా పలువురు విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసిన అనంతర ఆయన మాట్లాడుతూ పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినవారికి, ట్రిపుల్ ఐటీలో సత్తాచాటిన వారికి నగదు ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా ప్రతి ఒక్క విద్యార్థి నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంతబొమ్మాళి జడ్పీటీసీ లమ్మత లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు బి.మాధురి పాల్గొన్నారు.

మత్స్యకారులపై మండిపడడం తగునా?



పత్రిక ప్రకటన విడుదల చేస్తున్న మత్స్యకారులు

బారువకొత్తూరు (సోంపేట), జనవరి6: తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలని తనను కలిసిన మత్స్యకార నాయకులపై ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడడం ఎంతవరకు సమంజసమని స్థానిక మత్స్యకారులు ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం బారువకొత్తూరులో పత్రిక ప్రకటన విడుదల చేశారు. మత్స్యకారుల ను ఎస్టీల్లో చేర్చాలని శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు నెరవేర్చకపోవడం దారుణమన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో మడ్డు రాజారావు, సూరాడ పాపారావు, అమర లోకనాథం, గండుపల్లి దండాసి, వాసుపల్లి అశోక్ ఉన్నారు.

మౌలిక సదుపాయాలపై సర్వే



పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న విద్యార్థులు

ఇచ్ఛాపురం, జనవరి6: హరిపురంలో మౌలిక సదుపాయాలపై స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రిన్సిపాల్ మధుసూదన్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహిం చారు. రహదారి, విద్యుత్, తాగునీరు, కాలువలు, తదితర సదుపాయాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 15మంది పేద మహిళలకు కళాశాల తరపున చీరలు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిత్యానందపట్నాయిక్, అధ్యాపకులు రామకృష్ణ, గణపతిరావు, వెంకటప్పారావు, అచ్యుతరావు, శంకరరావు, రమణమూర్తి, స్నేహలత, పూజా భరద్వాజ్, ఈశ్వరరావు, కృష్ణారావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం
నియోజకవర్గం



సీపీఎస్ రద్దు చేయండి

బెలగాం(కవిటి రూరల్), జనవరి6: సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పింఛన్ విధానం పునరుద్ధరించాలని కోరుతూ ఎంపీడీవో రామకృష్ణారావుకు మండల యూటీఎఫ్ నాయకులు శనివారం వినతిపత్రం అందించారు. బెలగాం జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవోను యూటీఎఫ్ నాయకులు కలిశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు సురేష్, సింహాచలం, మనోరమ, రాము, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి'





ఇచ్ఛాపురం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్, లండారిపుట్టుగలో చంద్రన్న కానుకల పంపిణీ, పాయితారిలోదళితుల సమస్యలపై మాట్లాడుతున్న కేశరావు

ఇచ్ఛాపురం, జనవరి6: ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తుందని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. శనివారం 10వ వార్డు కార్జీవీధిలో కౌన్సిలర్ ఆశి మీనాకుమారి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులు టీడీపీ ప్రభుత్వం చేస్తుందన్నారు. అనంతరం దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ధర్మారావు, కార్యదర్శి నందికి జాని, లోహిదాస్, జిలానీ, తులసీదాస్‌రెడ్డి, ఆశి బాలయ్యరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సహదేవ్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు లింగరాజురెడ్డి, కౌన్సిలర్ నాగరాజు పాత్రో, తదితరులు పాల్గొన్నారు.

చైర్‌పర్సన్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం

11వ వార్డులో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డు ఇన్‌చార్జి ఆశి లీలారాణి ఆధ్వర్యంలో జరిగిన సభలో చైర్‌పర్సన్ రాజలక్ష్మి మాట్లాడుతూ, ప్రజా సమస్యలు పరిష్కరించడం లేదని, ఎమ్మెల్యే మోసం చేస్తున్నారని అన్నారు. దీనిపై ఎమ్మెల్యే కలుగజేసుకొని జన్మభూమి కార్యక్రమాలను రాజకీయం చేయవద్దన్నారు. మరోసారి ఇలా మాట్లాడితే ఎటువంటి నిధులు ఇవ్వనని హెచ్చరించారు.

కవిటి రూరల్, జనవరి6: సమస్యల పరిష్కారానికి జన్మభూమి చక్కని వేదిక అని జడ్పీటీసీ సభ్యుడు రమేష్ అన్నారు. శనివారం లండారిపుట్టుగ, బెలగాంలో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దార్ ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో రామకృష్ణారావు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. చంద్రన్న పసుపు కుంకుమ నగదు తమ ఖాతాల్లో జమకాలేదని ఆయా గ్రామాల మహిళలు అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతం చంద్రన్న కానుకల పంపిణీ, గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బి.గొనపపుట్టుగకు చెందిన వెంకటేశ్వర బృందం చెప్పిన బుర్రకథ ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రతేకాధికారి నర్సింగరావు, ఆర్ఐ జీవన్‌కుమార్, వెంకటేశ్వర పాణిగ్రహి , పశువైద్యాధికారి వి.రమణ, నాయకులు బెందాళం ప్రకాష్, పొందల కృష్ణారావు, ఎస్.వి.రమణ, బాసుదేవ్ రౌళో, సుందరరావు, బి.వాసుదేవ్, ఈశ్వరరావు, సంతోష్ పట్నాయక్, మృత్యుంజయ పట్నాయక్, శ్రీను, భీమారౌళో, మణి, చిన్నబాబు, పూడి ప్రవీణ్, దురోధన, యర్రబాసు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి తప్పనిసరి

ఇచ్ఛాపురం రూరల్, జనవరి6: ప్రతి కుటుంబం తప్పనిసరిగా వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని మండల ప్రత్యేకాధికారి బి.లవరాజు అన్నారు. శనివారం పాయితారి, బొడ్డవడ గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. కాగా, తనను గ్రామ సభకు పిలవలేదని పాయితారి సర్పంచ్ లోపింటి లక్ష్మి విలేఖరుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌గా ఎన్నికైన నాటి నుంచి ఇప్పటివరకు కేవలం రెండుసార్లు మాత్రమే మండల సమావేశాలకు ఆహ్వానించారని వాపోయారు. హరిజనవాడలో సామాజిక భవనం నిర్మించాలని అధికారులను పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని, రేషన్ సరుకుల తూనికల్లో భారీ తేడా ఉందని, డీలర్‌ను మార్చాలని ఆమె కోరారు. దళితులకు ఇంతవరకు ఇళ్లపట్టాలు ఇవ్వలేదని దళిత సంఘ నాయకుడు తెలగాన కేశవరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ డి.ఢిల్లీరావు మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి సమస్య పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రేషన్‌కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, రైతులకు రుణ ఉపశమన పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ఎ.లింగరాజు, ఏఎంసీ చైర్మన్ ఎస్.సహదేవ్‌రెడ్డి, ఎంపీడీవో హెచ్.సత్యం, తహసీల్దార్ బి.సురేష్, ఏవో బి.నరసింహామూర్తి, ఎంఈవో అప్పారావు, ఏపీఎం టి.సూర్యానారాయణ, ఏపీవో ఎస్.ప్రమీల, ఏఈ రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరు చేయరూ!

కంచిలి, జనవరి6: కంచిలి రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద అండర్ బ్రిడ్జి లేకపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎంఎస్‌పల్లి, ఎస్ఆర్‌పీపురం గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అండర్ బ్రిడ్జి మంజూరు చేయాలని జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో అధికారులను కోరారు. శనివారం ఎంఎస్‌పల్లి, బూరగాం పంచాయతీల్లో తహసీల్దార్ రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. అలాగే ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఆర్‌పీపురం, పురుషోత్తపురం పంచాయతీల్లో జన్మభూమి నిర్వహించారు. ఎంఎస్‌పల్లి పంచాయతీకి రావాల్సిన రెవెన్యూ ఆదాయం కొల్లూరు పంచాయతీకి వెళ్తుందని, దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్థులు, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి కె.సత్యారావు, ఎంపీపీ ఇప్పిలి లోలాక్షి, జన్మభూమి కమిటీ సభ్యులు మాదిన రామారావు, బి.కామేష్ రెడ్డి, బి.కురయ్య, వైసీపీ నాయకులు ఇప్పిలి కృష్ణారావు, జి.రాందాసు, డి.ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

సోంపేట, జనవరి 6: గ్రామాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు సూరాడ చంద్రమోహన్ అన్నారు. బేసిరామచంద్రపురం, పొత్రకొండ, ఉప్పలాం, గొల్లవూరు గ్రామాల్లో శనివారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. చంద్రన్న బాట ద్వారా సిమెంట్ రోడ్లు, కాలువలు నిర్మిస్తున్నట్టు తెలిపారు. మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలని ఉప్పలాం గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. ప్రత్యేకాధికారి ఎం.కరుణాకర్‌రావు, ఎంపీడీవో ఈశ్వరమ్మ, ఉపతహసీల్దార్ ఆర్.శ్రీనివాసరావు, ఆర్ఐ విజయ్‌కుమార్, ఏఈవో పి.శ్రీదేవి, ఎంఈవో ఎస్.జోరాడు, పాల్గొన్నారు.





ఎంఎస్‌పల్లిలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సత్యారావు, సోంపేట: ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం, మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలని వినతిపత్రం అందిస్తున్న ఉప్పలాం గ్రామస్థులు

చంద్రన్న బీమా పంపిణీ

ఇచ్ఛాపురం, జనవరి6: మున్సిపాలిటీలోని 18వ రత్తకన్నకు చెందిన ఈదు చంద్రమ్మ ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందడంతో నామినీగా ఉన్న ఆమె కుమార్తె జయమ్మకు రూ.5లక్షల చంద్రన్న బీమా ప్రొసీడింగ్స్ పత్రాలను ఎమ్మెల్యే అశోక్ శనివారం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బుల్లమ్మ, సంజురౌలో, సుభాష్, కాళ్ల ధర్మారావు, లోహిదాస్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, బాలయ్యరెడ్డి, బీమా మిత్ర సునీత, పాల్గొన్నారు.

పెద్దశ్రీరాంపురం(కంచిలి), జనవరి6: పెద్దశ్రీరాంపురం గ్రామానికి చెందిన మాదిన మధుబాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు శనివారం చంద్రన్న బీమా పంపిణీ చేశారు. తక్షణ సాయం రూ. 5వేలు అందించారు. మిగిలిన సొమ్ము నామినీ బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని సర్పంచ్ మాదిన రామారావు తెలిపారు. బీమామిత్ర శ్రీదేవి పాల్గొన్నారు.



సంక్షిప్తం



పుస్తకాలు అందజేస్తున్న హెచ్ఎం

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

కంచిలి, జనవరి6 : కంచిలి ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు హెచ్ఎం ఎస్.రామకృష్ణ ఆధ్వర్యంలో ఆల్‌ఇన్‌ఒన్ పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. విశాఖపట్నంకు చెందిన జుత్తు జగ్గన్న మెమోరియల్ ట్రస్ట్ తరఫున వీటిని అందజేశారు. ట్రస్ట్ మేనేజర్ జుత్తు సింహచలం, ఉపాధ్యాయులు నగిరి శరత్, టి.రవి, జానకిరామయ్య, సుశీల పాల్గొన్నారు.

పాఠశాలకు వితరణ

బారువ (సోంపేట), జనవరి6 : బడిరుణం తీర్చుకుందాం కార్యక్రమంలో భాగంగా బారువ గాంధీపేట ప్రాథమిక పాఠశాలకు శనివారం పలువురు దాతలు సాయం చేశారు. కుర్చీల కొనుగోలుకు రిటైర్డు ఉపాధ్యాయుడు కృష్ణారావు రూ.1500, ప్రతిరోజూ మినరల్ వాటర్ క్యాన్లు ఇచ్చేందుకు పూర్వవిద్యార్థి దున్న ప్రసాదు అంగీకారం తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాసరావు, ఎస్ఎంసీ చైర్మన్ ఎన్.పుణ్యావతి, ఉపాధ్యాయులు వైవీ ప్రసాదరావు, టి.తేజేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



పాఠశాలకు విరాళం అందిస్తున్న దాతలు

సీఎం సభ విజయవంతంపై ఎమ్మెల్యే కృతజ్ఞతలు

ఇచ్ఛాపురం, జనవరి6: ఇచ్ఛాపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సభను విజయవంతం చేసినందుకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు ఎమ్మెల్యే బెందాళం అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. సోంపేట, ఈదుపురం, కవిటి ఎస్‌కేఈ రోడ్లు నిర్మాణానికి రూ.31.80కోట్లు, బూర్జపాడులో కాజ్‌వే నిర్మాణానికి రూ.7.కోట్లు మంజూరు చేసేందుకు, అలాగే శిలగాంలో కొబ్బరి పార్క్ (కోకోనట్ పార్క్) నిర్మాణానికి సీఎం హామీనిచ్చారన్నారు. ముఖ్యమంత్రి రాకతో ఎన్నో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. కుప్పం తరహాలో వాటర్ ప్లాంట్ నిర్మాణం, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం టీడీపీకి కంచుకోట అని, 2019 ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామని ఎమ్మెల్యే అశోక్ ధీమా వ్యక్తం చేశారు.

దినఫలాలు



అదృష్టసంఖ్యలు: 1, 7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.



మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాషణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. వినోదాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విరామ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహానుబంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పండగ వస్తోంది.. పైసల్లేవ్!



శ్రీకాకళంలో పనిచేయని ఏటీఎంలు

(మొదటి పేజీ తరువాయి)

లేదని తెలియడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. వారం రోజుల్లో పండుగ ఉన్న నేపథ్యంలో ప్రజలు కటకటలాడుతున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఎఫ్‌డీఆర్ బిల్లుపై భిన్న అభిప్రాయాలున్నాయి. ఏ బ్యాంకు అయినా నష్టాలతో దివాలా తీస్తే ఖాతాదారుల సొమ్మును తీసుకొని నష్టాలకు సర్దుబాటు చేస్తారనే వాదనలు వెల్లువెత్తడంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. దీంతో ఖాతాదారులు గత నెలరోజులుగా బ్యాంకుల్లో నగదును జమ చేయడం మానేశారు. అలాగే తమ ఖాతాల్లోని సొమ్మును కూడా భారీ ఎత్తున తీసుకొంటున్నారు. దీంతో రొటేషన్ కాక నగదు నిల్వలు పూర్తిగా తగ్గిపోయాయి. ఈ కారణం వల్ల ఏటీఎం కేంద్రాల్లో నగదు జమలు ఆగిపోయాయని తెలుస్తోంది. ఒక్క శ్రీకాకుళం నగరంలో రోజుకు రూ. 6 కోట్ల నగదు ఏటీఎంల ద్వారా టర్నోవర్ జరుగుతోంది. ఇప్పుడు కేవలం రూ.75 లక్షలకు మించి బ్యాంకులు ఖాతాదారులకు అందించలేకపోతున్నాయని సిబ్బంది చెబుతున్నారు. నగరంలో స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రధాన శాఖ ఏటిఎంల్లో శుక్రవారం ఖాతాదారులు బారులుదీరుతున్నారు.

బ్యాంకులకు డబ్బు పంపిణీ ఇలా...

బ్యాంకులకు రిజర్వుబ్యాంకు నగదు అందిస్తుంది. సాధారణంగా మిగతా బ్యాంకులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి కానీ, కరెన్సీ ఛెస్ట్ ఉన్న జాతీయ బ్యాంకుల నుంచి కానీ డబ్బు పంపిణీ అవుతుంది. నగదు కొరత ఏర్పడినప్పుడు బ్యాంకులు తమకు కావల్సిన నగదు మొత్తాన్ని భారతీయ రిజర్వు బ్యాంకుకు తెలియజేస్తాయి. ప్రత్యేకమైన పద్ధతుల్లో అత్యంత భద్రత నడుమ రిజర్వుబ్యాంకు ఆ మొత్తాన్ని పంపేందుకు ఏర్పాట్లు చేస్తుంది. ఈ నగదు పంపిణీకి కనీసం 15 రోజుల వ్యవధి ఉంటుంది. బ్యాంకుల్లో నగదు లావాదేవీలను అంచనా వేసుకొని ప్రతీ 3 నెలలకు సంబంధిత బ్యాంకు అధికారులు తమకు అవసరమయ్యే నగదు గురించి తెలియజేయాలి.

ముందుచూపు లేని బ్యాంకర్లు

జిల్లాలో కొంతకాలంగా నగదు జమకాకపోవడం... భారీ ఎత్తున నగదును విత్‌డ్రా చేసుకొంటున్న నేపథ్యంలో బ్యాంకు అధికారులు ఏ మాత్రం ముందుచూపుతో వ్యవహరించలేకపోయారు. నగదు కొరత ఏర్పడే అవకాశం ఉందని గ్రహించలేకపోయారు. చేతులుకాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఇప్పుడు తెలియజేశారు. ఇప్పుడీ సొమ్ము జిల్లాకు చేరేందుకు కనీసం 15 రోజులు పడుతుందని అంచనా వేస్తున్నారు. బ్యాంకు అధికారుల అలసత్వమే ఇందుకు కారణమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

● ఇలా అధిగమించవచ్చు

నగదు కొరత ఏర్పడిన ఈ సమయంతో అన్ని వ్యాపారలావాదేవీలను ఏటీఎం కార్డుల ద్వారా కానీ.... మొబైల్ యాప్ ద్వారా కానీ చేసే అలవాటు చేసుకోవాలి. లైసెన్స్ ఉన్న ప్రతీ వ్యాపారంలో స్వైపింగ్ యంత్రాలు ఉండే నిబంధనలపై అధికారులు దృష్టిసారించాలి. ప్రజలు కొనుగోలు చేసే ఏ చిన్నమొత్తమైనా నగదురహిత లావాదేవీల ద్వారా చేస్తే నగదుకొరత సమస్య తలెత్తదని అధికారులు చెబుతున్నారు. పెట్రోలు బంకుల్లో, వస్త్రవ్యాపారాల్లో తప్పనిసరిగా కార్డుద్వారా లావాదేవీలు పెంచితే ఈ సమస్య కొంతవరకు అధిగమించవచ్చు. నగదురహిత లావాదేవీలపై జిల్లా అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకొంటే ఈ ఇబ్బందులకు తెరపడుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

నగదు కొరత వాస్తవమే



జిల్లాలో నగదు కొరత ఉండడం వాస్తవమే. ఎఫ్‌డిఆర్ బిల్లుపై లేనిపోని అపోహలతో ఖాతాదారులు భారీ ఎత్తున నగదును తమ ఖాతాల నుంచి తీసుకొంటున్నారు. ఈ సొమ్మును ఇళ్లలో దాచుకోవడమో? లేదా భద్రతలేని ప్రైవేటు సంస్థలకు ఇస్తున్నారు. దీంతో మోసాలకు గురవుతున్నారు. బ్యాంకులు దివాలా తీస్తే ఖాతాదారుల సొమ్మును తీసుకొంటారనేది అవాస్తవం. దీనిని ఖాతాదారులు గమనించాలి. ఆంధ్రాబ్యాంకు సంబంధించి రూ.50కోట్లు కొరత ఉంది. మరో వారంరోజుల్లో నగదు కొరతను అధిగమిస్తాం.

పొట్లూరి వెంకటేశ్వరరావు,
జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్

నెల ప్రారంభంలో ఇబ్బంది



నగదు లావాదేవీలన్నీ బ్యాంకుల ద్వారానే జరుగుతున్నాయి. వారం రోజులుగా ఏటీఎంలలో డబ్బులు రావడంలేదు. నెల ప్రారంభంలోనే ఇలా జరగడం చాలా ఇబ్బందిగా ఉంది. నెల జీతం కూడా తీసుకోలేని పరిస్థితి . పండగ మాట అటుంచితే ఇంటికి కావల్సిన సరుకులు కొనాలన్నా డబ్బు అవసరమవుతోంది.

సురేష్, ఉపాధ్యాయులు, గార

పండగ లేనట్లే



నగరంలో ఏ బ్యాంకు ఏటీఎంలలో డబ్బులు రావటం లేదు. ఎవరైనా డబ్బులు వేస్తేనే వస్తున్నాయి. ఇక ఈ ఏడాది సంక్రాంతి పండగ లేనట్లే. దుస్తులు, ఇతర పండగ సామగ్రి కొనే అవకాశం లేదు. ఖాతాలో డబ్బులు ఉన్నా తీసుకోలేకపోవడం విచారకరం. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి

బలివాడ సుధాకుమార్, వర్కర్, శ్రీకాకుళం

ఏప్రిల్ 8న మోడల్ పాఠశాలల్లో ప్రవేశానికి పరీక్ష

శ్రీకాకుళం సిటీ, జనవరి 6: జిల్లాలోని మోడల్ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశానికి ఏప్రిల్ ఎనిమిదో తేదీన ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి ఎం.సాయిరాం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ మండలంలో ఆదర్శ పాఠశాలలు పనిచేస్తున్నాయో ఆ పాఠశాలల్లోనే ప్రవేశపరీక్ష ఆరోజు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, ప్రవేశపరీక్ష ఐదోతరగతి స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో నిర్వహిస్తామనితెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో బోధించే ఈ పాఠశాలలో ఎటువంటి ఫీజులు వసూలు చేయబోరని పేర్కొన్నారు. సంబంధిత జిల్లాలో ప్రభుత్వలేక ప్రభుత్వగుర్తింపు పొందిన పాఠశాలల్లో నిరవధికంగా 2016-17, 2017-18 విద్యాసంవత్సరానికి చదివి ఉండాలని, 2017-18 విద్యాసంవత్సరంలో ఐదో తరగతి చదువుతూ ఉండాలని తెలిపారు. అభ్యర్థులు ఈనెల16నుంచి వచ్చేనెల 16వరకు నెట్‌బ్యాకింగ్, క్రెడిట్, డెబిట్ కార్డులను ఉపయోగించి గేట్‌వే ద్వారా పరీక్ష రుసుం చెల్లించిన తర్వాత వారికి ఒక నెంబర్ కేటాయిస్తామని పేర్కొన్నారు. జర్నల్ నెంబర్ ఆధారంగా ఏదైన ఇంటర్‌నెట్ కేంద్రంలో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సీఎస్ఈ.ఏపీ.జీవోవి.ఇన్, ఏపీఎంఎస్.ఏపీ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.పరీక్ష రుసుం ఓసీ, బీసీలకు రూ. 100, ఎస్సీ, ఎస్టీలు రూ. 50 చెల్లించాలని పేర్కొన్నారు. ఆరోతరగతి ప్రవేశానికి ఓసీ, బీసీ విద్యార్థులు 50 మార్కులు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 35 శాతం మార్కులు సాధించాలని తెలిపారు. ప్రవేశాలు ప్రతిభ ఆధారంగా, రిజర్వేషన్ రూల్స్ ప్రకారం జరుగుతాయని పేర్కొన్నా రు. వివరాలకు సమీపంలో ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని సూచించారు.

వివేకానందుడి సాహిత్యాన్ని అధ్యయనం చేయండి

జేసీ-2 రజనీకాంతరావు

శ్రీకాకుళం సిటీ, జనవరి 6: వివేకానందుడి సాహిత్యాన్ని విద్యార్థులు అధ్యయనం చేయాలని జాయింట్ కలెక్టర్-2 రజనీకాంతరావు పిలుపునిచ్చారు. శ్రీకాకుళంనగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కాలేజీలో వివేకానందుడి జయంత్యుత్సవాల్లో భాగంగా యువజన వారోత్సవాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన రజనీకాంతరావు మాట్లాడుతూ యువశక్తి దేశప్రగతికి ఉపయోగపడాలన్నారు. తన రచనలతో ప్రపంచాన్ని జాగృతం చేసిన మహనీయుడు వివేకానందుడన్నారు. భావ ప్రచార పరిషత్ అధ్యక్షుడు పూడి తిరుపతిరావు మాట్లాడుతూ వివేకానందుడి ఆశయసాధనకు యువత కృషిచేయాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.బాబూరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇంటాక్ కోకన్వీనర్ సురంగి మోహనరావు, నటుకుల మోహన్, బాడాన దేవభూషణరావు, ఇందిరాప్రసాద్, మండపల్లి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్-2 రజనీకాంతరావు

9న జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలు

(శ్రీకాకుళం సిటీ, జనవరి 6)

ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ శ్రీకాకుళం జిల్లాశాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 155వ జయంతిని పురస్కరించుకొని జిల్లాస్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్టు చైర్మన్ పి.జగన్మోహనరావు శనివారం తెలిపారు. ఆసక్తి కలిగిన పాఠశాలల, కళాశాలల విద్యార్థులు శ్రీకాకుళం రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రానికి నేరుగావచ్చి ఈ నెల 9న ఉదయం 11 గంటలకు వ్యాసరచన పోటీల్లో పాల్గొనాలని సూచించారు. జూనియర్ రెడ్‌క్రాస్ విద్యార్థులు 7 నుంచి 10వ తరగతి, సీనియర్ రెడ్‌క్రాస్ విద్యార్థులు ఇంటర్మీడియట్ నుంచి పీజీ చదువుతున్నవారు అర్హులన్నారు. విజేతలుగా ప్రకటించినవారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఈ నెల 12న స్వామి వివేకానంద జయంతి రోజున అందజేస్తామని చెప్పారు. మరిన్ని వివరాలకు విజయబాబు (99596 88876)కు సంప్రదించాలన్నారు. యువత దేశ అభివృద్ధిలో పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



మోటార్ సైకిల్ సూపర్‌మెన్!

సర్కస్ ఫీట్లను నేల మీద చేసే వారిని చూస్తున్నా.. అమ్మో అనిపిస్తుంది! అవే సర్కస్ ఫీట్లను 20 నుంచి 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో బైక్‌తో చేస్తే! ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు ఆకాశంలో కలసిపోతాయి.

బోల్డ్‌డాగ్స్ ఎఫ్‌ఎంఎక్స్.. బ్రిటిష్ ఫ్రీస్టైల్ మోటోక్రాస్ స్టంట్ టీమ్ ఇది. వీరంతా ఎన్నో సంవత్సరాల నుంచి బైక్‌లతో రకరకాల సాహసాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు.. ఒకదాని తరువాత మరొకటిగా ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతున్నారు.


ఇటీవల బ్రిటన్‌లోని సీబీబీసీ ఛానెల్లో అఫీషియల్లీ అమేజింగ్ అనే టీవీ షో ప్రసారమైంది. ఆ షో కోసం నిర్వహించిన ఫ్రీస్టైల్ బైక్ రైడర్ పోటీల్లో బ్రిటన్ నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. బోల్డ్‌డాగ్స్ టీమ్ కూడా పాల్గొని విజేతగా నిలిచింది. బైక్‌లతో ఆ జట్టు గాల్లో ఎగురుతూ చేసిన విన్యాసాలతో ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకున్నాయి. బైక్‌తో కలిసి గాల్లో బంతిలా గింగిరాలు కొడుతున్న స్టంట్‌మ్యాన్‌లను చూసి ప్రేక్షకులు విస్తుపోయారు. కొన్ని క్షణాలపాటు బైక్‌హ్యాండిల్‌ను వదలి రెండుచేతులతో సీటును పట్టుకోని గాల్లో వేలాడటం, మళ్లీ హ్యాండిల్‌ను పట్టుకోవటం, 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో దూసుకెళుతున్న బైక్‌మీద పాదాలతో నిలబడటం, బైక్‌ను పూర్తిగా వదిలి గాల్లో ఎగిరి మళ్లీ పట్టుకోవటం, బైక్‌తో సహా గాల్లో సున్నా ఆకారంలో గుండ్రంగా తిరగటం, జట్టు మొత్తం వరుసగా ఒకరి తరువాత మరొకరు గాల్లోకి ఎగురుతూ విన్యాసాలు చేయటం లాంటి రకరకాల సాహసాలకు కొదవే లేదు.



అయితే ఈ సాహసాలు చేయటంలో అంతులేని రిస్క్ దాగి ఉంది. అయినా అవేవి పట్టనట్టు బ్రిటన్‌కు చెందిన బోల్డ్‌డాగ్స్ ఎఫ్‌ఎంఎక్స్ టీమ్‌సభ్యులు అలా అలా...గాల్లో తేలిపోయారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో దీపాలే. అయితే వీరంతా సుశిక్షితులు. ఈ కళలో బాగా తర్ఫీదు పొందారు. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా సాహసాలు చేస్తుంటారు. అయినా కొన్నిసార్లు చేతులు, కాళ్లు విరిగాయి. అయినా వారు దీన్ని మానలేదు. సాహసమే జీవితం అంటున్నారు.



పజిల్ పూరించండి



జనరల్ నాలెడ్జ్

అద్వైత సిద్ధాంత కర్త ఎవరు?

పద్యం

విద్యలేనివాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడం గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

భావం: కొలనులో హంసల నడుమ కొంగ ఉన్నా, దాని జాతి భేదం గుర్తింపబడినట్లే, విద్యావంతుల మధ్య అవివేకి ఉన్నా వానికి వివేకం కలుగదు.

పొడుపు కథ



అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
వంటినిండా గాయాలు
కడుపునిండా రాగాలు

పదాలు కనుక్కోండి



l	c	b	s	u	n
h	a	o	m	l	y
e	r	a	u	i	p
a	r	t	i	a	p
r	o	l	j	n	u
t	t	i	t	s	p

జవాబులు

జనరల్ నాలెడ్జ్ : శంకరాచార్యులు
పొడుపు కథ : పిల్లనగ్రోవి
పజిల్ పూరించండి : 0
(టాప్ నుంచి 9 x 8 =72, 72 x 8 = 576, 576 x 8 = 4608)

జంబ్లింగ్ వర్డ్స్
1. STATUS
2. STORIES
3. ACTIVE
4. SHORTLY
5. REPORT

తేట తెలుగు

దోషము = పొరపాటు
మాసము = నెల
భంగము = ఆటంకం




నోరు తిరుగుతోందా?



FUZZY WUZZY WAS A BEAR
FUZZY WUZZY HAD NO HAIR
SO, FUZZY WUZZY
WASN'T REALLY FUZZY,
WAS HE?

బొమ్మ గీయండి




జంబ్లింగ్ వర్డ్స్

1. TASTSU ....
2. TSOIERS ....
3. TIACVE ....
4. SOHTLRY ....
5. PORRET ....

ఆణిముత్యం

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు. సేవ అలవరచుకో, పెత్తనం కాదు.

దారి కనుక్కోండి



సంక్షిప్తం


ఈవోకు చెక్కులు అందిస్తున్న దాతలు

రూ.2 లక్షల విరాళం

అరసవల్లి, జనవరి 6: ప్రత్యక్ష దైవం ఆరోగ్య ప్రదాత అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామివారి నిత్య అన్నదానం పథకానికి నగరానికి చెందిన పలువురు రూ.2. లక్షలు విరాళం ఇచ్చారు. శనివారం సాయంత్రం ఆలయ ఈవో వి.శ్యామలాదేవి, ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకర శర్మలకు దాతలు సకలాభక్తుల మల్లికార్జునరావు, సకలాభక్తుల రామ్మోహనరావులు చెరో లక్ష రూపాయల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఈవో శ్యామలాదేవి మాట్లాడుతూ, దాతల ధాతృత్వంతో నేడు కోటి రుపాయలు డిపాజిట్లు చేరుకున్నాయని తెలిపారు.

మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

శ్రీకాకుళం సిటీ, జనవరి 6: పోలవరం ప్రాజెక్టు 2019 నాటికి పూర్తి నాటికి పూర్తికావాలని ఆకాంక్షిస్తూ ఈనెల 7 నుంచి 9 వరకు చేపట్టనున్న మహా పాదయాత్రకు సంబంధించిన పోస్టర్ శనివారం ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డోల జగన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో ధవలేశ్వరం నుంచి పోలవరం ప్రాజెక్టు వరకు మహా పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ప్రాజెక్టును పూర్తిచేయడంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చౌదరి సతీష్, నాయకులు బాన్న రాము, సనపల అన్నాజీ, ఎంఏ బేగ్, ప్రసాద్, కొంక్యాన మురళి పాల్గొన్నారు.

శతశాతం వ్యాక్సినేషన్‌కు చర్యలు

శ్రీకాకుళం, జనవరి 6: జిల్లాలో శతశాతం వ్యాక్సినేషన్‌కు చర్యలు తీసుకున్నామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సనపల తిరుపతిరావు వెల్లడించారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఇంతవరకు వ్యాక్సిన్ వేయించని చిన్నారులను గుర్తించడం, అలాగే కొన్ని వ్యాక్సిన్‌లను సక్రమంగా వేసుకోని వారిని గుర్తిస్తున్నట్టు తెలిపారు. ఇలా డ్రాపౌట్‌ల అందరినీ గుర్తించి, ప్రత్యేకంగా వ్యాక్సిన్‌లు వేయించేందుకు నెలలో మూడు రోజులపాటు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈనెలలో 8, 11, 12 తేదీల్లో అన్ని పీహెచ్‌సీల్లో అన్ని రకాల వ్యాక్సిన్‌లు చిన్నారులకు వేస్తారని తెలిపారు. అలాగే ఫిబ్రవరిలో 15, 16, 18 తేదీల్లో, మార్చిలో 26, 27, 29 తేదీల్లో శతశాతం వ్యాక్సినేషన్‌కు చర్యలు చేపడుతున్నటు పేర్కొన్నారు. రోటోవైరస్ వ్యాక్సిన్ జిల్లాకు 15వేలు డోస్‌లు వచ్చాయని చెప్పారు.

ఉత్సాహంగా అథ్లెటిక్స్

» నేటితో ముగియనున్న 37వ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు » శ్రీకాకుళం, గుంటూరు, కృష్ణ, విశాఖ జిల్లాలు ముందంజ



శ్రీకాకుళం సిటీ, జనవరి 6: దివంగత కింజరాపు ఎర్రంనాయుడు జ్ఞాపకార్థంగా శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి 37వ మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. రెండో రోజు శనివారం పోటీలు అద్యంతం ఉత్కంఠ నెలకొంది. శనివారం దాదాపు అన్ని వయస్సుల విభాగాల్లో మేజర్ ఈవెంట్లు పూర్తయ్యాయి. మిగిలిన ఈవెంట్లను ఆదివారం ఉదయం పూర్తిచేస్తారు. రిలే పరుగు పందెలతో మూడు రోజుల స్టేట్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు ముగియనున్నాయి.

● రేసులో గుంటూరు, శ్రీకాకుళం

తొలి రోజుకు దీటుగా రెండో రోజు పలు జిల్లాల అథ్లెట్లు మెరిసారు. 35, 40, 45, 50, 55, 60, 65, 70, 75, 80, 85, 90 వయో విభాగాల్లో అథ్లెటిక్స్ ఈవెంట్లు ఉత్కంఠగా సాగాయి. 35 నుంచి 60 ఏళ్ల మధ్య పోరు హోరాహోరీగా కొనసాగుతోంది. పరుగు పందెలు, జంప్‌లు, త్రో విభాగాల్లో గంటూరు, కృష్ణ, విశాఖపట్నం, కర్నూలు జిల్లాల మాస్టర్లు ప్రతిభ కనబరుస్తున్నారు. పోల్‌వాల్ట్‌లో సిక్కోలు మాస్టర్లు సత్తా చాటుతున్నారు. 70 ఏళ్ల నుంచి పోటీల్లో వృద్ధ అథ్లెట్లు చెమటోడ్చుతున్నారు. పరుగు పందెల్లో, జంప్స్‌లో దూకుడు ప్రదర్శిస్తున్నారు. పురుషులకు దీటుగా మహిళా అథ్లెట్లు సైతం విజయ దుందుబి మోగిస్తున్నారు. మొత్తం మీద చాంపియన్‌షిప్ టైటిల్ రేస్‌లో గుంటూరు, శ్రీకాకుళం జిల్లాల మధ్య తీవ్ర పోటీ నెలకొంది.

● పతకాల అందజేతలో బిజీ

ఇప్పటికే జరిగిన కొన్ని ఈవెంట్లలో విజేతలుగా మాస్టర్లకు ఎప్పటికప్పుడు పతకాలతో పాటు బంగారు, రజత, కాంస్య పతకాలను, ప్రశంసా పత్రాలు అందజేస్తున్నారు. హెచ్‌పీసీఎల్ ఈడీ ప్రసాద్‌శర్మ, వే ఫౌండేషన్ సీఈవో గంటా స్వామి పతకాలు అందజేశారు. రెండో రోజు పోటీల్లో డీఎస్‌డీవో శ్రీనివాసకుమార్, రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షుడు ఎమ్‌డీ ఖాసిం ఖాన్, ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, జిల్లా సంఘం అధ్యక్షుడు చల్లా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు పాలకొండ అప్పారావు, బొడ్డేపల్లి నారాయణరావు, చల్లా జగదీష్, రజియ, ఎం.వాసుదేవాచారి, అప్పిరెడ్డి, రమణ, అథ్లెటిక్స్ కోచ్ శ్రీధరరావు తదితరులు పాల్గొన్నారు.



● క్రీడా ప్రాంగణం కళకళ

రాష్ట్రం నలుమూలల నుంచి హాజరైన క్రీడాకారులతో క్రీడా మైదానం కళకళలాడుతోంది. రంగురంగుల దుస్తులతో హాజరైన మాస్టర్లు, పోటీలు తిలకించేందుకు వచ్చిన ప్రేక్షకులతో సందడి నెలకొంది. మరో పక్క సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి.


పరుగు పందెంలో పాల్గొన్న వృద్ధ మహిళలు


షాట్‌పుట్ పోటీలో మహిళ


పరుగు పందెంలో మాస్టర్లు

మౌలిక వసతుల కల్పనకు జీఎంఆర్ చర్యలు

రాజాం రూరల్, జనవరి 6: రాజాం పట్టణంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పనకు జీఎంఆర్ సంస్థ చైర్మన్ గ్రంధి మల్లిఖార్జున రావు చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు ఢిల్లీ నుంచి 30 మందితో బృందాన్ని పంపించి, దీర్‌రాజుసింగ్ ఆధ్వర్యంలో శనివారం రాజాంలో పలు ప్రాంతాలను పరిశీలించారు. ప్రధానంగా రోడ్ల విస్తరణ పనులు ఏ విధంగా జరుగుతున్నాయి. వార్డుల్లో కాలువలు, సిమెంటు రోడ్లు నిర్మాణం పనులు ఎంతవరకు చేపట్టారు. ట్రాఫిక్ సమస్యలపై ఆరా తీశారు. చెరువులు అభివృద్ధి విషయంలో ఏ విధమైన ప్రణాళికలు తయారు చేయాలో అనే అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా జీఎంఆర్ ఐటీ కళాశాలను సందర్శించి, విద్యార్థులకు విద్యాబోధన, వసతి సౌకర్యాలు, కేర్ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు, నైరెడ్‌లో నిరుద్యోగ యువతీ, యువకులకు అందుతున్న శిక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం శ్రీలక్ష్మీ(వాసవి) జూట్‌మిల్లును ఏజీఎం జి.వెంకటరమణ ఆధ్వర్యంలో సందర్శించారు.


జూట్ మిల్లును పరిశీలిస్తున్న బృంద సభ్యులు

త్వరలో ట్రిపుల్ ఐటీ తరగతుల నిర్వహణ

» రూ.89 కోట్లతో భవన నిర్మాణం » రాజీవ్ గాంధీ వర్సిటీ చాన్సలర్ ప్రొఫెసర్ రాజిరెడ్డి

ఎస్ఎం పురం (ఎచ్చెర్ల), జనవరి 6: ఎచ్చెర్లలో ఉన్న ట్రిపుల్ ఐటీలో త్వరలో తరగతులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ చాన్సలర్ ప్రొఫెసర్ రాజిరెడ్డి తెలిపారు. ఎస్ఎం పురం కొండపై ఉన్న ట్రిపుల్ ఐటీ భవనాలను, స్థలాన్ని శనివారం ఆయన పరిశీలించి, మాట్లాడారు. అధికారులతో చర్చించి, నూజివీడులో ఉన్న విద్యార్థులను ఇక్కడికి రప్పించే చర్యలు తీసుకుంటామన్నారు. క్యాంపస్‌కు విదార్థులను రప్పిస్తే ఎలా ఉంటుందన్న విషయమై చర్చించినట్టు చెప్పారు. వచ్చే జూన్ నాటికి అకడమిక్, రెసిడెన్షియల్, హాస్టల్ హాస్టల్ నిర్మాణాలు జరగాల్సి ఉందని, రూ.89 కోట్లతో భవన నిర్మాణాలు చేపడతామని ఆయన తెలిపారు. అనంతరం 8వ బ్లాక్‌లోని (మహేంద్ర తనయ) రెసిడెన్షియల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ వి.రామ చంద్రరాజు, పాలక మండలి సభ్యులు వి.వెంకయ్య, వెంకటేశ్వర్లు, ట్రిబుల్ ఐటీ పూర్వపు డైరెక్టర్ ప్రొఫెసర్ పి.అప్పలనాయుడు, డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.హరశ్రీరాములు, పీఆర్వో ఎస్.సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


భవనాలను పరిశీలిస్తున్న ప్రొఫెసర్ రాజిరెడ్డి

కేజీబీవీల స్థాయి పెంపునకు చర్యలు

» రాష్ట్ర ఈక్వీటి కన్సల్టెంట్ గీత

రాజాం రూరల్, జనవరి 6: రాష్ట్రంలో 20 కస్తూర్బా పాఠశాలలను కళాశాలల స్థాయి పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్టు రాష్ట్ర ఈక్వీటి కన్సల్టెంట్ పి.గీత తెలిపారు. శనివారం ఆయన రాజాం సీహెచ్‌సీలో విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 352 కస్తూర్బా పాఠశాలలు, 6 నుంచి 10వ తరగతి వరకు ఏడు వేల మంది విద్యార్థినులు ఉన్నట్టు చెప్పారు. జిల్లాకు రెండు చొప్పున స్థాయి పెంచేలా చర్యలు చేపడుతుందని అన్నారు. విద్యార్థినులకు ప్రభుత్వమే సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వసతిగృహాల్లో ఏఎన్ఎంలను నియమించి, వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జీసీడీవో భారతి, అసిస్టెంట్ జీసీడీవో సత్యవతి, పీవో ఎస్.త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం సిటీ

నగదురహిత లావాదేవీలపై అవగాహన

శ్రీకాకుళం రూరల్ , జనవరి 6 : ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా వప్పంగిలో శనివారం నగదురహిత లావాదేవీలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ మహిళా కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్-2 ఆఫీసర్ కుమారి కె. కరుణ, కె. జ్యోతిలక్ష్మి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. స్థానిక ఎస్‌బీఐ మేనేజర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ నగదురహిత లావాదేవీలు, మొబైల్ ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ సర్వీస్ గురించి తెలుసుకోవాలన్నారు. డెబిట్‌కార్డు, డిపాజిట్ కార్డులు పోగొట్టుకుంటే వాటిని ఎలా పొందాలో తెలిపారు. కార్యక్రమంలో మహిళా కళాశాల అధ్యాపకులు బి.సీతామహాలక్ష్మి, వి.శశికళ, పి.సుధాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



మాట్లాడుతున్న ఈశ్వరమ్మ

త్రిపుల్ తలాక్ బిల్లు గొప్ప ముందడుగు

డేఅండ్‌నైట్ జంక్షన్, జనవరి 6:త్రిపుల్ తలాక్ బిల్లు మహిళా సాధికారత దిశగా గొప్ప ముందడుగు అని బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలు కద్దాల ఈశ్వరమ్మ పేర్కొన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో శవ్వాన ఉమామహేశ్వరి, జి.భాగ్యలక్ష్మితో కలిసి మాట్లాడారు. ఇది మతానికి సంబంధించిన అంశం కాదని... కేవలం మహిళల హక్కుల పరిరక్షణకు... వారికి న్యాయం చేసేందుకు చేసిన సంస్కరణ అన్నారు. రాజకీయాలకతీతంగా రాజ్యసభలో బిల్లుకు మద్దతు ఇవ్వడం ఒక చారిత్రక అవసరమన్నారు. ఒక మహిళ అత్యధికకాలం ప్రధానిగా పనిచేసిన పార్టీ, మరో మహిళ సుదీర్ఘకాలం పార్టీ అధ్యక్షురాలుగా పనిచేసిన పార్టీ కేవలం స్వార్ధ ప్రయోజనాలు కోసం పాటుపడుతోందని కాంగ్రెస్‌ను విమర్శించారు. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.

టెట్ అర్హత పరీక్ష నిబంధనలు సడలించాలి

శ్రీకాకుళం సిటీ, జనవరి 6: టెట్ అర్హత పరీక్ష నిబంధనలను సవరించాలని ఏపీ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ టెట్ అర్హత పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు 45శాతం, జనరల్ అభ్యర్థులకు 50శాతం మార్కులు డిగ్రీలో పొందినవారికే టెట్ దరఖాస్తుకు అర్హులుగా నిర్ణయించడం సరికాదన్నారు. గతంలో 2011, 2012 సంవత్సరాల్లో డిగ్రీలో 40శాతం ఉన్న అభ్యర్థులకు టెట్ అర్హత ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం టెట్ పరీక్షకు కూడా అవే అర్హత మార్కులుగా పరిగణించాలన్నారు.బీఈడీకిగాను డిగ్రీలో 40శాతం ఉన్నప్పుడు టెట్‌కు 45శాతం ఉండాలని నిబంధన విధించడం నిరుద్యోగుల జీ వితాలతో చెలగాటమాడడమేనన్నారు.

రేపు బహిరంగ వేలం

శ్రీకాకుళం క్రైం, జనవరి 6: జిల్లాలోని పోలీస్‌స్టేషన్లు, సర్కిల్, సబ్ డివిజన్ కార్యాలయాలతో పాటు ఎచ్చెర్ల సాయుధ బలగం ప్రధాన కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్ విడిభాగాలు, చెక్క, స్టీల్ ఆఫీస్ ఫర్నిచర్‌ను సోమవారం ఉదయం 10 గంటలకు వేలం వేయనున్నట్టు డీఎస్పీ భీమారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఎచ్చెర్ల సాయుధ బలగం కార్యాలయంలో వేలం ప్రారంభమవుతుందని చెప్పారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

● ఉత్సాహంగా జన్మభూమి సంబరాలు

పాతశ్రీకాకుళం, జనవరి 6 : నగరంలోని బాపూజీ కళామందిర్‌లో జన్మభూమి సంక్రాంతి సంబరాల్లో భాగంగా శనివారం నిర్వహించిన భరతనాట్యం విశేషంగా ఆకట్టుకుంది. భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విజయనగరానికి చెందిన హిమబిందు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ నాట్య ప్రదర్శన అలరించింది. కార్యక్రమంలో ప్రముఖ గాయకులు బీవీ నారాయణరావు, పర్యాటకశాఖ అధికారి నారాయణరావు, కళాకారుల సమాఖ్య గౌరవాధ్యక్షులు ఎల్. రామలింగస్వామి, చిట్టి వెంకటరావు, డీపీఆర్‌వో ఎల్.రమేష్, వి.జగన్నాథనాయుడు, పి. నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నృత్యాలతో ఆకట్టుకున్న చిన్నారులు



కార్యక్రమాన్ని వీక్షిస్తున్న నగరవాసులు



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న అప్పలసూర్యనారాయణ

బడ్జెట్ హోటల్‌పై రాద్ధాంతం ఎందుకో?

» వైసీపీ నేతలు బహిరంగ చర్చకు రావాలి

» మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ సవాల్

శ్రీకాకుళం సిటీ, జనవరి 6: బడ్జెట్ హోటల్‌పై రాద్ధాంతం సరికాదని మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ హితవు పలికారు. బడ్జెట్ హోటల్‌పై ప్రదర్శనలు, పాదయాత్రలు నిరుపయోగమని, దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. అరసవల్లిలోని తన నివాసంలో శనివారం ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. అక్రమ నిర్మాణాలంటూ అధికారులు, ప్రజాప్రతినిధులపై బురద జల్లుతున్న ధర్నా వాటికోసం ఒత్తిడి తెస్తున్నవారి పేర్లను ఎందుకు బయటపెట్టలేకపోయారని ప్రశ్నించారు. బడ్జెట్ హోటల్ విషయంలో ఎమ్మెల్యే లక్ష్మీదేవి అధికారులకు ఇప్పటికే లేఖలు రాసిన విషయాన్ని దాచిపెట్టి పదేపదే ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పలు అంశాలపై నిరాధారమైన ఆరోపణలు చేసిన వైసీపీ ఎన్నోసార్లు తాము బహిరంగ చర్చకు ఆహ్వానించినా ముఖం చాటేయడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికే ప్రజలసొమ్ము, ప్రభుత్వ ఆస్తులు స్వాహా చేసి కోర్టుల చుట్టూ తిరుగుతున్న ధర్మాన తమపై ఆరోపణలు చేయడం ఏమిటని ప్రశ్నించారు.. ఇకనైనా ఆరోపణలు మాని ప్రజల సమక్షంలో చర్చకు వస్తే ఎవరి పరిపాలనలో అభివృద్ధి జరిగిందో, ఎవరి వల్ల అవినీతి విచ్చలవిడిగా పెరిగిందో స్పష్టమవుతుందని చెప్పారు. సమావేశంలో టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, చిట్టి నాగభూషణం, ఎస్వీ రమణమాదిగ, విభూతి సూరిబాబు, అంధవరపు రాఘవకుమార్, పట్నాల పార్వతీశం, కరగాన రాము, బుర్లె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండండి

» అటవీ శాఖ రాష్ట్ర ముఖ్య సంరక్షణ అధికారి మల్లిఖార్జునరావు



మాట్లాడుతున్న మల్లిఖార్జునరావు

శ్రీకాకుళం సిటీ, జనవరి 6: రానున్న వేసవిలో అటవీ అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా వ్యవహరించాలని అటవీశాఖ రాష్ట్ర ముఖ్యసంరక్షణాధికారి పి.మల్లిఖార్జునరావు ఆదేశించారు. శనివారం శ్రీకాకుళం జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల అటవీశాఖ అధికారులతో అటవీ అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ రక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. అటవీ ప్రాంతంలో వేసవి సీజన్‌లో అగ్నిప్రమాదాలు సంభవించడం వల్ల అటవీ విస్తీర్ణం తగ్గిపోతోందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ముఖ్యంగా గత మూడేళ్లలో జనవరి నుంచి మే వరకూ జరుగుతున్న ప్రమాదాల ప్రదేశాలను గుర్తించి అవి పునరావృతంకాకుండా ముందస్తు కార్యాచరణ రూపొందించుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మూడు జిల్లాల్లో అమలౌతున్న అటవీ కార్యక్రమాలు, జంతు సంరక్షణ, వనం -మనం తదితర అంశాలపై సమీక్షించారు. సమావేశంలో విశాఖపట్నం చీఫ్ కన్సర్వేటర్ రాహుల్‌పాండే శ్రీకాకుళం జిల్లా టెరిటోరియల్, సామాజిక అటవీ విభాగం జిల్లా అధికారులు శాంతిస్వరూప్, ధనుంజయరావు, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

నేడు పోర్టు కళింగపట్నంలో జన్మభూమి

» హాజరుకానున్న మంత్రి అచ్చెన్నాయుడు

గార , జనవరి 6 : పోర్టు కళింగపట్నం పంచాయతీలో ఆదివారం జన్మభూమి గ్రామసభకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, కలెక్టర్ ధనుంజయరెడ్డి హాజరుకానున్నారని సర్పంచ్ ఫైలిపిల్లి లక్ష్మీజనార్దనరావు తెలిపారు. ఆదివారం విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి గ్రామసభకు పంచాయతీ ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జేసీ దేవదాస్ దర్శకత్వంలో చిన్నారులచే సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటుచేస్తున్నట్టు చెప్పారు.పంచాయతీ ప్రజలు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు. ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని చెప్పారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ఉమాజఠలేశ్వరస్వామికి విశేష పూజలు..ఇన్‌సెట్‌లో వేంకటేశ్వరస్వామి

పాతశ్రీకాకుళం, జనవరి 6 : నగరంలోని నక్కవీధిలో ఉన్న ఉమాజఠలేశ్వరాలయంలో అర్చకులు బి. ఆశ్వనికుమార్ శర్మ ఆధ్వర్యంలో విశేషపూజలు నిర్వహించారు. కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు ప్రశాంతశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పుష్పాలంకరణ, తిరువీధి, మేలుకొలుపు చేపట్టారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. శివబాలాజీ వేంకటేశ్వరాలయంలో సంతోష్‌శర్మ ఆధ్వర్యంలో, చిన్నబజారులో ఉన్న దూదివారికోవెల వేంకటేశ్వరస్వామి ఆలయంలో, పీఎన్ కాలనీలో ఉన్న నారాయణతిరుమల ఆలయంలో అర్చకులు జి.శ్రీనివాసులు స్వామివారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టారు

హొంజరాం, కావలిల్లో పరామర్శలు

హొంజరాం(సంతకవిటి), జనవరి 6: టీడీపీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జి కావలి ప్రతిభాభారతి మనుమడు, హొంజరాంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఎస్వీ రమణారావు సోదరుడు మృతిచెందడంతో ఆయా కుటుంబాలను పలువురు నాయకులు పరామర్శించారు. మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్, విశ్రాంత ఆర్డీవో పీఎంజే బాబు, డీసీసీబీ చైర్మన్ డోల జగన్, వైస్ చైర్మన్ దూబ ధర్మారావు ఎస్వీఆర్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కావలిలో ప్రతిభాభారతి, కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ కూన రవికుమార్, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష తదితరులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సంక్షిప్తం



క్విజ్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల స్థాయి క్విజ్ పోటీలకు స్పందన

కంచరాం(రాజాంఅర్బన్), జనవరి 6: కంచరాం ప్రజా గ్రంథాలయం ఆధ్వర్యంలో శనివారం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీలకు మంచి స్పందన లభించింది. హెచ్ఎం ఎంవీ సాయీశ్వరి ఈ పోటీలను ప్రారంభించగా మండలంలోని 17 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. బొద్దాం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ, రాజాం సన్‌స్కూల్ ద్వితీయ, జ్ఞానజ్యోతి విద్యాలయం విద్యార్థులు తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఈనెల 12న ప్రజా గ్రంథాలయం వార్షికోత్సవం సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు పొదిలాపు శ్రీనివాసరావు, లెంక శ్రీనివాసరావు, వై.సత్యనారాయణ, ఎం.దుర్గారావు, ఎంవీ శ్రీనివాసరావు, డి.శ్రీనివాసరావు, కె.శివప్రసాద్ లిపారు.



మాట్లాడుతున్న ఎంఈవో

పకడ్బందీగా మండల స్థాయి పోటీలు

రేగిడి, జనవరి 6: మండల స్థాయి పోటీలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంఈవో ఎంవీ ప్రసాదరావు సూచించారు. శనివారం మండల రిసోర్సు కార్యాలయంలో వ్యాయామ ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 9, 10, 11 తేదీల్లో ఉంగరాడమెట్ట ఎస్‌కేఎస్ఎన్ జ్యూట్ మిల్లు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 9న కబడ్డీ, 10న ఖోఖో, 11న వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీలకు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులను తీసుకురావాలని సూచించారు. 9వ తేదీ నాటికి జాబితాలను ఎమ్మార్సీకి అందించాలన్నారు. సమావేశంలో ఎంఐఎస్‌కో ఆర్డినేటర్ కె.శ్రీనివాసరావు, అప్పలనాయుడు, సీఆర్పీలు కృష్ణ, చంద్రరావు, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

కుష్ఠు వ్యాధిగ్రస్థులకు పీహెచ్‌సీల్లోనే మందులు

రాజాంరూరల్, జనవరి 6: కుష్ఠు వ్యాధిగ్రస్థులకు అవసరమైన మందులు పీహెచ్‌సీల్లోనే అందుబాటులో ఉంచినట్లు జిల్లా కుష్ఠువ్యాధి నివారణాధికారి వై.కామేశ్వరరావు అన్నారు. శనివారం పొగిరి కుష్ఠు వ్యాధి నివారణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడుతూ మెనూ సక్రమంగా అమలు చేస్తున్నారా, అవసరమైన మందులు అందిస్తున్నారా అనే అడిగి తెలుసుకున్నారు. బహుళ ఔషధ చికిత్సతో కుష్ఠువ్యాధి నివారణ అవుతుందన్నారు. అనంతరం రాజాం క్షయ నివారణా కేంద్రానికి వచ్చి విలేఖరులతో మాట్లాడారు. ఇటీవల నిర్వహించిన కుష్ఠు నివారణ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో ప్రజలను చైతన్య పరిచినట్లు చెప్పారు. ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించగా 205 కొత్త కేసులు జిల్లాలో గుర్తించడం జరిగిందన్నారు. వీరికి సరైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో పొగిరి వైద్యాధికారి పీవీ లింగరాజు, డీపీఎంవో పాలవలస శ్యామసుందరరావు, వై.వైకుంఠరావు ఉన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న క్షయ నివారణాధికారి కామేశ్వరరావు

గొడౌన్‌లను పరిశీలించిన జేసీ

భామిని, జనవరి 6: భామినిలో హెచ్‌పీసీఎల్ ద్వారా మంజూరైన భారత్ గ్యాస్ ఏజెన్సీ గొడౌన్‌లను జాయింట్ కలెక్టర్ చక్రధర్‌బాబు శనివారం పరిశీలించారు. గొడౌన్ సామర్థ్యం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. గొడౌన్ నిర్మాణ పనుల్లో జాప్యానికి కారణాలను ప్రశ్నించారు. గొడౌన్ నిర్మాణ పనులు నిబంధనల మేరకు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని డీఎస్‌వో జి.మోహన్‌బాబును ఆదేశించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలను తహసీల్దార్ బి.సత్యంతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఆన్‌లైన్‌లో అన్ని వివరాలను నమోదు చేయాలని సూచించారు.



నిర్మాణంలో ఉన్న హెచ్‌పీసీఎల్ గొడౌన్‌ను పరిశీలిస్తున్న జేసీ

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

రాజాంరూరల్, జనవరి 6: ఆటో ప్రమాదాల నివారణకు రాజాం సీఐ ఎన్.వేణుగోపాలరావు ప్రత్యేక చర్యలు చేపట్టారు. నాలుగు కూడళ్లలో ఆటో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. శనివారం వీటిని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్కో చెక్‌పోస్టు వద్ద ఒక కానిస్టేబుల్, ఆటో డ్రైవర్‌ను ఉంచుతున్నామన్నారు. ఆటోలో ప్రయాణికులు ఎంతమంది ఉన్నారో గుర్తించి పరిమితికి మించి ఉంటే వారిని చెక్‌పోస్టు వద్దే దింపి ఆటోను పరిమితి ప్రయాణికులతో పట్టణంలోకి పంపేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శ్రీకాకుళం రోడ్డులో మంత్రికిమిడి కళావెంకటరావు నివాస గృహానికి వెళ్లే మార్గంలో, గాయిత్రీ కాలనీలో చర్చి సమీపంలో, బొబ్బిలిరోడ్డులో ఆర్సీఎం చర్చి సమీపంలో, పాలకొండ రోడ్డులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఈ చెక్‌పోస్టులను ఏర్పాటు



వాహనాలను పరిశీలిస్తున్న సీఐ

చేశామన్నారు. ఆయనతోపాటు ఎస్‌ఐ ఎల్.ఈశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

తాగునీటి వనరుల కల్పనకు పెద్దపీట

ఆర్‌ఆమదాలవలస(రేగిడి), జనవరి 6: గ్రామాల్లో తాగునీటి వనరుల ఏర్పాటుకు పెద్దపీట వేస్తున్నట్లు వైస్ఎంపీపీ కిమిడి రామకృష్ణం నాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు కిమిడి వినయ్‌కుమార్ అన్నారు. ఆర్‌ఆమదాలవలసలో రూ.10 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన ఇంటింటికి కొళాయిలను శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో తాగునీటి కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే బొడ్డవలస, రేగిడి పైలెట్ ప్రాజెక్టు నుంచి 40 గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. మిగతా గ్రామాల్లోనూ తాగునీటి పథకాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి గ్రామంలో ఇంటింటి కొళాయి ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బెవర వెంకటలక్ష్మీరాంబాబు, ఎంపీడీవో బాసూరి శంకరరావు, కర్నేన నాయకులు మహేశ్వరరావు, కందుల ఆదినారాయణ, ఎర్రాపాత్రుని భాస్కరరావు, హేమసుందరరావు, వైవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి

పాతశ్రీకాకుళం, జనవరి 6 : నగరంలోని బాపూజీ కళామందిర్‌లో శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో 219వ నెలవారి సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. సినీ సంగీత విభావరి అహూతులను విశేషంగా అలరించింది. హుషారైన పాటలతో గాయకులు ఆకట్టుకున్నారు. పాత సినిమా పాటలతో శ్రోతల ను అలరించారు. కార్యక్రమంలో భాగంగా 30 మంది పేద కళాకారులకు పింఛన్లు అందజేశారు.

కార్యక్రమంలో ఎల్. రామలింగస్వామి, చిట్టి వెంకటరావు, పన్నాల నర్సింహమూర్తి, బీపీ మోహనరావు, వసంతకుమార్, పొట్నూరు వెంకటరావు, పలువురు పట్టణ వాసులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండండి

శ్రీకాకుళం సిటీ, జనవరి 6: రానున్న వేసవిలో అటవీ అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా వ్యవహరించాలని అటవీశాఖ రాష్ట్ర ముఖ్యసంరక్షణాధికారి పి.మల్లికార్జునరావు ఆదేశించారు. శనివారం శ్రీకాకుళం జిల్లా అటవీశాఖ కార్యాలయంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల అటవీశాఖ అధికారులతో అటవీ అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ రక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. అటవీప్రాంతంలో వేసవి సీజన్‌లో అగ్నిప్రమాదాలు సంభవించడం వల్ల అటవీ విస్తీర్ణం తగ్గిపోతోందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ముఖ్యంగా గత మూడేళ్లలో జనవరి నుంచి మే వరకూ జరుగుతున్న ప్రమాదాల ప్రదేశాలను గుర్తించి అవి పునరావృతం కాకుండా ముందస్తు కార్యాచరణ రూపొందించుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మూడు జి



మాట్లాడుతున్న మల్లికార్జునరావు

ల్లాల్లో అమలౌతున్న అటవీ కార్యక్రమాలు, జంతు సంరక్షణ, వనం-మనం తదితర అంశాలపై సమీక్షించారు. సమావేశంలో విశాఖపట్నం చీఫ్ కన్సర్వేటర్ రాహుల్‌పాండే శ్రీకాకుళం జిల్లా టెరిటోరియల్, సామాజిక అటవీవిభాగం జిల్లా అధికారులు శాంతిస్వరూప్, ధనుంజయరావు, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

జనపనార సంచులపై నిర్ణయం హర్షణీయం

పాలకొండ రూరల్, జనవరి 6: ఆహార ధాన్యాలు, పంచదారను జనప నార సంచుల్లోనే ప్యాక్ చేయాలని కేంద్ర ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ సంఘం నిర్ణయించడంపై అభ్యుదయ రైతు కండాపు ప్రసారావు హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. 40 శాతం ఆహార ధాన్యాలు, 20 శాతం పంచదార ఉత్పత్తులను జనపనార సంచుల్లోప్యాకింగ్ చేయడమే కాకుండా ఇతర దేశాలకు కూడా వీటిలోనే ఎగుమతి చేస్తామని కేంద్ర జౌళి శాఖమంత్రి స్మృతి ఇరానీ ప్రకటన వల్ల రోడ్డున పడిన కార్మికులు, లక్షలాది మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. 1970 నుంచి 90 వరకు రాష్ట్రంలో జనుము రెండో ప్రధాన పంటగా ఉండేదని, తదుపరి పాలిథిన్‌ల ప్రవేశంతో జనపనార మిల్లులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. దీంతో వేలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారన్నారు.

త్రిపుల్ తలాక్ బిల్లు గొప్ప ముందడుగు

డేఅండ్‌నైట్ జంక్షన్, జనవరి 6: త్రిపుల్ తలాక్ బిల్లు మహిళా సాధికారత దిశగా గొప్ప ముందడుగు అని బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలు కద్దాల ఈశ్వరమ్మ పేర్కొన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో శవ్వాన ఉమామహేశ్వరి, జి.భాగ్యలక్ష్మితో కలిసి మాట్లాడారు. ఇది మతానికి సంబంధించిన అంశం కాదని... కేవలం మహిళల హక్కుల పరిరక్షణకు... వారికి న్యాయంచేసేందుకు చేసిన సంస్కరణ అన్నారు. రాజకీయాలకతీతంగా రాజ్యసభలో బిల్లుకు మద్దతు ఇవ్వడం ఒక చారిత్రక అవసరమన్నారు. ఒక మహిళ అత్యధికకాలం ప్రధానిగా పనిచేసిన పార్టీ, మరో మహిళ సుదీర్ఘకాలం పార్టీ అధ్యక్షురాలుగా పనిచేసిన పార్టీ కేవలం స్వార్థ ప్రయోజనాలు కోసం పాటుపడుతోందని కాంగ్రెస్‌ను విమర్శించారు.

టెట్ అర్హత పరీక్షల నిబంధనలు సడలించాలి

శ్రీకాకుళం సిటీ, జనవరి 6: టెట్ అర్హత పరీక్ష నిబంధనలను సవరించాలని ఏపీ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ టెట్ అర్హత పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు 45 శాతం, జనరల్ అభ్యర్థులకు 50శాతం మార్కులు డిగ్రీలో పొందినవారికే టెట్ దరఖాస్తుకు అర్హులుగా నిర్ణయించడం సరికాదన్నారు. గతంలో 2011, 2012 సంవత్సరాల్లో డిగ్రీలో 40 శాతం ఉన్న అభ్యర్థులకు టెట్ అర్హత ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం టెట్ పరీక్షకు కూడా అవే అర్హత మార్కులుగా పరిగణించాలన్నారు. బీఈడీకి గాను డిగ్రీలో 40శాతం ఉన్నప్పుడు టెట్‌కు 45శాతం ఉండాలని నిబంధన విధించడం నిరుద్యోగుల జీవితాలతో చలగాటమాడడమేనన్నారు.

రేపు బహిరంగ వేలం

శ్రీకాకుళం క్రైం, జనవరి 6: జిల్లాలోని పోలీస్‌స్టేషన్లు, సర్కిల్, సబ్ డివిజన్ కార్యాలయాలతో పాటు ఎచ్చెర్ల సాయుధ బలగం ప్రధాన కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్ విడి భాగాలు, చెక్క, స్టీల్ ఆఫీస్ ఫర్నిచర్‌ను సోమవారం ఉదయం 10 గంటలకు వేలం వేయనున్నట్టు డీఎస్పీ భీమారావు ఒక ప్రకటనలో తెలిపారు.

స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

టెక్కలి, జనవరి 6 : స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా శతశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి స్వచ్ఛంద సంస్థలు సహకారం అందించాలని మేధావుల ఫోరం టెక్కలి శాఖ అధ్యక్షుడు గుజ్జు వెంకటరావు అన్నారు. శనివారం టెక్కలిలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణాలకు కేటాయించిన నిధులు సరిపోవడం లేదని, దీనికి స్వచ్ఛంద సంస్థలు సహకరిస్తే స్వచ్ఛభారత్ సంపూర్ణంగా విజయవంతం అవుతుందన్నారు. ఆ దిశగా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన కోరారు.

సంక్షిప్తం



సిగ్నల్ ఉన్నచోట సరుకులిస్తున్న దృశ్యం

రేషన్‌కు సిగ్నల్ సమస్య

సొంటినూరు(నందిగాం),జనవరి 6 : రేషన్‌డిపోల ద్వారా సరుకులు తీసుకునేందుకు సిగ్నల్ సమస్య వేధిస్తోంది. సిగ్నల్ ఉన్న ప్రాంతానికి వచ్చి సరుకులు తీసుకుంటున్న దృశ్యం శనివారం 'ఆంధ్రజ్యోతి'కి కనిపించింది. సొంటినూరు రేషన్ డిపో పరిధిలోని సొంటినూరు, గొల్లూరు, చిన్నారిగోకర్లపల్లికి సంబంధించి కార్డుదారులు సరుకులు తీసుకునేందుకు రేషన్ డిపో వద్ద సిగ్నల్స్ లేకపోవడంతో సుమారు కిలోమీటరు దూరంలోని రహదారిపైకి వచ్చి వేలిముద్రలు వేసి సరుకులు పొందాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతినెలా ఇదే పరిస్థితి ఉండడంతో అష్టకష్టాలు తప్పడం లేదని కార్డుదారులు వాపోయారు.

అలరించిన విద్యార్థుల ప్రదర్శన



ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

చిన్నబమ్మిడి (కోటబొమ్మాళి), జనవరి6 : చిన్నబమ్మిడి గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం సందర్భంగా అక్కడి పాఠశాల విద్యార్థులు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ చేసిన ప్రదర్శనలు అలరించాయి. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి అవసరమని, ఆరుబయట మలవిసర్జనతో రోగాలు ప్రబలే అవకాశం ఉందని తమ ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు. ఇంకా మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టని వారికి అవగాహన కల్పించేందుకు జన్మభూమిలో ఈ ప్రదర్శనలు చేపడుతున్నామని మండల నేతలు తెలిపారు.

నేడు 5కే రన్

టెక్కలి, జనవరి6 : జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 6.30గంటల నుంచి 7.30గంటల వరకు స్థానిక అంబేద్కర్ పార్కు నుంచి జగతిమెట్ట వరకు 5కే రన్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సీపాన హరిహరరావు తెలిపారు. ఈ రన్ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నందిగాం, జనవరి6 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం 5కే రన్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.రాంబాబు, స్థానిక హైస్కూల్ పీడీ శ్రీనివాసరావులు తెలిపారు. స్థానిక జిల్లాపరిషత్ ఆవరణలో ఉదయం 6.30గంటలకు ఈకార్యక్రమం ప్రారంభమవుతుందని, ప్రతి ఒక్కరూ ఇందులో పాల్గొనాలని కోరారు.

'జన్మభూమి'తో సమస్యలు పరిష్కారం

రాంపురం(నందిగాం), జనవరి6 : టీడీపీ ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని వంశధార ప్రాజెక్ట్ చైర్మన్ మళ్ల బాలకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు పినకాన అజయ్‌కుమార్‌లు అన్నారు. శనివారం మండలంలోని రాంపురం, రధజనబొడ్డపాడు, కవిటిఅగ్రహారం, మర్లపాడు పంచాయతీల్లో తహసీల్దార్ ఎస్వీ నాగేశ్వరరావు, ఎంపీడీవో పి.రాంబాబు బృందాలుగా జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీల గ్రామసర్పంచ్‌లు పినకాన ఆరుద్రమ్మ, బి.ధనుంజయరావు, లక్ష్మీనారాయణ, దట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నేరుగా ప్రజల ముంగిటకు జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వచ్చే ఏడాది కాలంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఇంటికి పెన్షన్‌తో పాటు ఇళ్ల మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామసభల్లో చంద్రన్న కానుకలతో పాటు రైతులకు రుణ ఉపశమన పత్రాలను పంపిణీ చేశారు. కవిటి అగ్రహారం సభలో రేషన్‌కార్డులు పంపిణీలో అర్హులకు అన్యాయం జరుగుతుందంటూ పలువురు యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. మర్లపాడు సభలో శ్రీనివాసరావు నేతృత్వంలో సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. దీనిలో భాగంగా పలువురికి చంద్రన్న సరుకులతో పాటు స్కాలర్‌షిప్ పత్రాలను అందించారు. కార్యక్రమంలో నాయకులు పి.చంద్రశేఖర్, కె.ప్రసాదరావు, ఎం.లోకనాథం, ఎన్.తిరుపతిరావు, ఎం.సింహాచలం, కె.తాతయ్య, అధికారులు కె.సురేష్, యు.రాజేంద్రప్రసాద్, మధు, ధనుంజయరావు, మనోరత్నం, రామలక్ష్మి, విస్సమ్మ, కామేశ్వరరావు, ఎస్.ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



రాంపురం గ్రామసభలో చంద్రన్న కానుకలు అందిస్తున్న దృశ్యం



రాధావల్లభాపురంలో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటేశ్వరరావు

పల్లెల ప్రగతికి టీడీపీ కృషి

టెక్కలి, జనవరి6 : పల్లె, పట్టణం తేడాలేకుండా ప్రజల అవసరాల నిమిత్తం మౌలిక సమస్యలు పరిష్కరించడంలో టీడీపీ కృషి చేస్తుందని ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం రాధావల్లభాపురంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడుతూ జన్మభూమితోనే సమస్యలు పరిష్కారం జరుగుతాయన్నారు. దేశంలో ఏపీని అగ్రగామిగా నిలిపేందుకు సీఎం అహర్నిశలు శ్రమిస్తున్నారని, అందులో భాగంగా పల్లెలను ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మట్ట సుందరమ్మ, జడ్పీటీసీ కర్ణిక సుప్రియ, హనుమంతు రామకృష్ణ, బగాది శేషగిరి, మెట్ట చంద్రరావు, మట్ట పురుషోత్తం, గాంధీ, ఎంపీడీవో హరిహరరావు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే తిర్లంగిలో సర్పంచ్ దవళ రజినీ ఆధ్వర్యంలో జన్మభూమి నిర్వహించారు.

వాండ్రాడ(కోటబొమ్మాళి), జనవరి6 : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తర్ర రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ వెలమల విజయలక్ష్మి, మండల ప్రత్యేకాధికారి కె.శ్రీదేవి అన్నారు. శనివారం మండలం వాండ్రాడ, చిన్నబమ్మిడి, యలమంచి, తర్లిపేట గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.రేణుక, తహసీల్దార్ వి.శివబ్రహ్మానంద్, డీఎంఅండ్‌హెచ్‌వో తిరుపతిరావు, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో మెండ ప్రవీణ్, ఐసీడీఎస్ పీడీ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు లేని గ్రామాలే ధ్యేయం

వడ్డితాండ్ర(సంతబొమ్మాళి), జనవరి 6 : సమస్యలు లేని గ్రామాలే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్ఎల్ నాయుడు అన్నారు. శనివారం మండలంలోని వడ్డితాండ్రలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేసేవిధంగా పరిపాలన సాగిస్తుందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ఉపాధి, సంక్షేమ రంగాల్లో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోనే వెయ్యి రూపాయల పింఛన్ అందిస్తున్నామన్నారు. జన్మభూమి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి ఎంపీపీ కర్రి కృష్ణవేణి, జడ్పీటీసీ లమ్మత లక్ష్మి, ఎంపీపీ ప్రతినిధి కర్రి విష్ణుమూర్తి, ఎంపీడీవో ఎం.ప్రభావతి, తహసీల్దార్ బి.రామారావు పాల్గొన్నారు. అనంతరం ఇజ్జువరం, యామలపేట, గోవిందపురం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు.



వాండ్రాడలో సంక్రాంతి కానుకలు అందజేస్తున్న దృశ్యం



వడ్డితాండ్ర జన్మభూమిలో మాట్లాడుతున్న ఎల్ఎల్ నాయుడు

చట్టాలపై అవగాహన తప్పనిసరి

జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్



న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్‌జడ్జి శ్రీనివాస్

జయపురం(నందిగాం), జనవరి6 : ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందించు కోవాలని టెక్కలి జూనియర్ సివిల్‌జడ్జి పి.శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలం రాంపురం పంచాయతీ జయపురం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బెండి గోరీపతి అధ్యక్షతన న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేసుకు సంబంధించి కోర్టుకు సాక్ష్యం చాలా కీలకమని శిక్షలు ఖరారు చేసేందుకు ఇదే ప్రధానమని తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమేనని ప్రతి విద్యార్థి గుర్తెరగాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా వివిధ కేసులను రాజీ చేస్తున్నామని వివరించారు. పలువురు న్యాయవాదులు పలుచట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం జడ్జి శ్రీనివాస్‌కు సన్మానించారు. అలాగే 40 మంది విద్యార్థులకు ఆయన చేతులు మీదుగా నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పినకాన అజయ్ కుమార్, దవళ రాజేశ్వరరావు, పైల అరుణ్‌కుమార్, పి.సాయి రాజు, టి.బాబూరావు, వైకుంఠ రావు, చంద్రుడు, ఆనందరావు, టి.బాబూరావు, ఎస్‌వి విసత్యనారాయణ, హెచ్ఎం బాలకామేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు కె. ప్రసాదరావు, రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

యామలపేట(సంతబొమ్మాళి), జనవరి6 : పౌష్టికాహారం ద్వారా ఆరోగ్యకర సమాజాన్ని కలిగించడమే ప్రభుత్వ ధ్యేయమని సంతబొమ్మాళి ఎంపీపీ కర్రి కృష్ణవేణి, జడ్పీటీసీ లమ్మత లక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని యామలపేటలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన సీమంతాల కార్యక్రమాలు జరిగాయి. గర్భిణీలకు, బాలింతలకు, పసిపిల్లలకు పౌష్టికాహారం అందించాలన్న ధ్యేయంతో అంగన్‌వాడీల ద్వారా ఆకుకూరల భోజనం, గుడ్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం ప్రతి ఒక్కరికి సక్రమంగా చేరేలా అంగన్‌వాడీ సిబ్బంది పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయమ్మ పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతాలు చేస్తున్న దృశ్యం

9న మండలస్థాయి ఆటల పోటీలు

నందిగాం, జనవరి6 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఈనెల 9న మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.రాంబాబు తెలిపారు. నందిగాం ఉన్నత పాఠశాల మైదానం కేంద్రంగా ఈ పోటీలు జరుగుతాయన్నారు. వాలీబాల్, ఖోఖో, టెన్నికాయిట్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు ఉంటాయని, బాలబాలికలకు వాలీబాల్, ఖోఖో, బాలికలకు టెన్నికాయిట్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పోటీలకు 14ఏళ్ల లోపు బాలురు, 14ఏళ్ల పైబడిన బాలికలు అర్హులన్నారు. ఆసక్తి గలవారు ఆరోజు ఉదయం 8గంటలకు హాజరు కావాలని కోరారు.

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: ఏంజెల్
భవాని	: ఎంసీఏ

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: సారథి

క్యాంపస్ ఇంటర్వ్యూలో శివానీ విద్యార్థుల ఎంపిక

శ్రీకాకుళం సిటీ, జనవరి 6: నగరంలోని పద్మావతి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్ లలో శ్రీ శివానీ డిగ్రీ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. కళాశాలలో చదువుకుంటున్న బీఎస్సీ విద్యార్థినులు పి. ఇందిర, జి.శ్రీవాణి, పి. ఝాన్సీ లు టెక్ మహేంద్రకు , బీకాం విద్యార్థినులు ఎం. పార్వతి, పి. పద్మావతి, పి. ఇందిరా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు ఎంపికయ్యారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్ జి.అప్పలనాయుడు, వైస్‌ప్రిన్సిపాల్ బి. శ్రీరాములు, డైరక్టర్ ఎన్.నారాయణమూర్తి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

- శ్రీకాకుళం నగరంలో తాగునీరు వృథా
- రోజురోజుకు పెరుగుతున్న అవసరాలు
- ముందస్తు చర్యలు చేపట్టకపోతే వేసవిలో ఎద్దడే
- ఇప్పటికే శివారు ప్రాంతాలకు అందని నీరు
- విమర్శలకు తావిస్తున్న నగరపాలక సంస్థ తీరు

పట్టణం నుంచి నగరంగా రూపాంతరం చెందింది శ్రీకాకుళం. శివారు ప్రాంతాలు, గ్రామ పంచాయతీల వరకూ నగరం విస్తరిస్తోంది. కానీ ప్రజలకు ప్రభుత్వపరంగా అందాల్సిన వసతులు మాత్రం కరువవుతున్నాయి. ముఖ్యంగా తాగునీటి వెతలు అన్నీఇన్నీకావు. నాగావళి నదీ చెంతనే ఉన్నా...కొన్ని ప్రాంతాలకు తాగునీరు గగనమవుతోంది. తాగునీటి వ్యవస్థలపై పర్యవేక్షణ కొరవడుతోంది. మరో నెలరోజుల్లో వేసవి ప్రారంభంకానున్న నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉంది.







శివారు ప్రాంతాల్లో కుళాయిలకు ట్యాపులు లేని దృశ్యం

ప్రతీ నీటిబొట్టు ఆదాచేస్తేనే

(శ్రీకాకుళం సిటీ)

శ్రీకాకుళం నగరపాలక సంస్థలో లక్షా 30 వేల మంది జనాభా ఉన్నారు. వీరికి అందుతున్న మంచినీటిలో సురక్షితమైన నీరు 50 శాతమేనని ఒక అంచనా. నీటి వృథాను అధికారులు అరికట్టలేకపోవడం కాస్త ఆందోళన కలిగించే విషయమే.50 డివిజన్లున్న కార్పొరేషన్‌లో 70 శాతం మాత్రమే నీటి సరఫరా సక్రమంగా అందుతోంది. మిగిలిన 30 శాతం మంది నీటి కోసం ఇ బ్బందులు ఎదుర్కొంటున్నారు. వాంబే కాలనీతో పా టు నగరంలోని శివారు ప్రాంతాలకు నీటిని అందిం చ లేకపోతున్నారు. అయితే ప్రతి రోజూ 20 ట్యాంక ర్ల ద్వారా సరఫరా చేస్తున్న నీరు ప్రజలు అవ సరాలను కొంత మేర తీర్చగలుగుతోంది.

● రెండుపూటలా నీటి సరఫరా..

తాగునీటి కోసం వీధుల్లో 25 ఎంఎం వ్యాసార్థం ఉన్న పైపుతో కూడిన కుళాయి వేస్తారు. అధికారిక లెక్కలు ప్రకారం ఈ కుళాయి ద్వారా గంటకు 900 లీటర్ల నీరు విడుదల చేస్తారు. వ్యక్తిగత కుళాయిల కు 12ఎంఎం సామర్థ్యమున్న పైపుతో కుళాయి వే స్తారు. ఈ కుళాయి ద్వారా రోజుకు 400 లీటర్ల నీ టి సరఫరా జరుగుతోంది. శ్రీకాకుళం నగరంలో వీధి కుళాయిలతో పాటు వ్యక్తిగత కుళాయిల ద్వారా రెండు పూటలా మూడు గంటల పాటు నీటి సరఫరా కొనసాగుతోంది.

● లోటు పూడ్చేందుకు అదనంగా...

వీధి కుళాయికి ట్యాప్ లేకుంటే దాని ద్వారా గం టకు 900 వంతున రోజుకు మూడుగంటల్లో 2700 లీటర్ల నీరు వృథా అవుతోంది. నెలకు 81 వేలు, ఏ డాదికి 9 లక్షల 72 వేల లీటర్ల నీరు వృథా అవుతోంది. వ్యక్తిగత కుళాయి ద్వారా గంటకు 400 లీటర్లు వంతున మూడు గంటలకు 1200 లీటర్ల నీరు సరఫరా అవుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక కుటుంబానికి 500 లీటర్ల నీటిని ప్రతి రోజూ సరఫరా చేయాలి.కానీ నీటి వృథా కారణంగా ఆ లోటు పూడ్చడానికి కుటుంబానికి 700 లీటర్లు సరఫరా చేయాల్సి ఉంది.

● ప్రతి రోజూ లక్షల లీటర్ల నీరు వృథా..

నగర పాలక సంస్థలో 419 వీధి కుళాయిలు ఉన్నాయి. అందులో దా దాపు వంద కుళా యిలకు పై మూతలు లే వు. మిగిలిన వాటికి ట్యాప్ లు ఉన్నప్పటికీ నీటిని పట్టుకున్న తరువాత ప్రజ లు నీటి వృథాకు కారణమౌతున్నారు. పైప్‌లైన్లు, వాల్వులు, రిజర్వాయర్ల లీకుల ద్వారా రోజుకు నగ రంలో దాదాపు లక్ష లీటర్ల నీరు వృథా అవుతోంది. నగరంలో మొత్తం 13 సర్వీసు రిజర్వాయర్లు ఉన్నా యి. వీటి నీటి సామర్థ్యం 13 ఎంఎల్‌డీలు(ఒక ఎం ఎల్‌డీ పది లక్షల లీటర్లతో సమానం) కాగా సామ ర్థ్యానికి మించి 16 ఎంఎల్‌డీల నీటిని సరఫరా చే స్తున్నారు. ఆ నీటిలో దాదాపు నాలుగు లక్షల ఎం ఎల్‌డీల నీరు వృథా అవుతున్నట్టు ఓ అంచనా. అలాగే 12,912 వ్యక్తిగత కుళాయిలున్నాయి. వీటి ద్వారా కూడా కొంత మేర నీరు వృథా అవుతోంది. నగరంలో సరైన తాగునీటి విధానం అమలుచేయక పోవడం వల్ల తాగునీరు వృథా అవుతోంది. కార్పొ రేషన్ యంత్రాంగంతో పాటు ప్రజలు కూడా ఈ వృథాను అరికట్టేందుకు నడుం బిగించాల్సి ఉంది.

సంక్షిప్తం



పాటలు పడుతున్న గాయకులు

అలరించిన సంగీత విభావరి

పాతశ్రీకాకుళం, జనవరి 6 : నగరంలోని బాపూజీ కళామందిర్‌లో శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో 219వ నెలవారి సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. సినీ సంగీత విభావరి అహూతులను విశేషంగా అలరించింది. హుషారైన పాటలతో గాయకులు ఆకట్టుకున్నారు. పాతసినిమా పాటలతో శ్రోతలను అలరించారు. కార్యక్రమంలో భాగంగా 30 మంది పేద కళాకారులకు పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో ఎల్. రామలింగస్వామి, చిట్టి వెంకటరావు, పన్నాల నర్శింహమూర్తి, బీఏ మోహన రావు, వసంతరావు, పొట్నూరు వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

ఖాజీపేటలో వాలీబాల్ పోటీలు

శ్రీకాకుళం రూరల్, జనవరి 6 : జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఖాజీపేటలో శనివారం వాలీబాల్ పోటీలు నిర్వహించారు. విజేతలకు సర్పంచ్ ముద్దాడ సుమతి, కృష్ణమూర్తినాయుడు, ఎంపీటీసీ జి.బాబూరావులు అభినందించారు. హెచ్‌ఎం గొర్లె మహేశ్వరరావు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించండి

» వైసీపీ నాయకుడు ధర్మాన కృష్ణదాస్

బలగ, జనవరి 6: మత్స్యకారుల న్యాయమైన సమస్యలు పరిష్కరించి.... వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలని వైసీపీ నాయకుడు ధర్మాన కృష్ణదాస్ విమర్శించారు. ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం వద్ద చేపడుతున్న రిలేదీక్షలు శనివారం నాటికి 27వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు ధర్మాన కృష్ణదాస్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల జీవన ప్రమాణం పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం వారిపై ఉదాసీనంగా వ్యవహరించడం దారుణమన్నారు. శనివారం దీక్షల్లో పోలాకి మండలం పల్లిపేట గ్రామానికి చెందిన మత్స్యకారులు ఎం.త్రినాథరావు, ఎల్.శ్రీరాములు, ఎస్.సూరప్పడు, ఎన్. శ్రీరాములు, ఎ.పాపారావులు కూర్చొన్నారు. ఎస్టీ సాధన సమితి నాయకులు దూడ సుధాకర్, సి. సూర్యనారాయణ, ఎం.ఫల్గుణరాజు, కెప్టెన్ ఎం.ఎర్రన్న, ఎం.నర్శింహమూర్తి, జి.మూర్తి, జి.కొర్లయ్య, కె. సింహాచలం, కె. నర్శింగరావు, ఎం. పోలీసు, ఎం. లక్ష్ముడు, రామారావు, గురుమూర్తి, భీమారావు , శ్రీరాములు, కె. రాంబాబు, ఎర్రయ్య, మల్లేసు, గోపాల్, సత్యం, రామారావు తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో మాట్లాడుతున్న కృష్ణదాస్



మాట్లాడుతున్న చౌదరి సతీష్

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

శ్రీకాకుళం సిటీ , జనవరి 6: నగరంలోని పీఎస్‌ఎన్‌ఎం స్కూల్ లో పదోతరగతి విద్యార్థులకు చౌదరి రమణి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చౌదరి సతీష్ పుస్తకాలు, పెన్నులు, స్టడీమెటీరియల్ శనివారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న పిల్లల్ని ప్రోత్సహించేందుకు , వారు మరింత రాణించేందుకు ఏటా తోచిన రీతినసాయం చేస్తున్నామన్నారు. మార్కులు సాధనే ధ్యేయంగా ఒత్తిడి గురికావద్దని హితవు పలికారు. సతీష్ మాట్లాడుతూ ఏటా పీఎస్‌ఎన్‌ఎంస్కూల్ మంచి ఫలితాలు సాధిస్తూ... ప్రతిభకు చిరునామాగా మారిందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సదాశివుని శంకరరావు పాల్గొన్నారు.

సీపీఎస్ సమావేశానికి తరలిరండి

వంగర, జనవరి 6: సీపీఎస్ రద్దు కోసం జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించనున్న సమావేశానికి ఉపాధ్యాయులు తరలిరావాలని మండల ఏపీసీపీ ఎస్ఈఏ కార్యవర్గ సభ్యులు ధనుంజయ, సూర్యారావు కోరారు. శనివారం 'జన్మభూమి' కార్యక్రమంలో వినతిపత్రాలు అందించారు. పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులను ఆహ్వానించారు. అనంతరం మండల కేంద్రంలో సీపీఎస్ కార్యవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు.


వినతిపత్రం అందిస్తున్న టీచర్లు

సంక్షిప్తం


వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

డోలపేట (రాజాంఅర్బన్): డోలపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో భాగంగా ఈ పోటీలను నిర్వహించినట్టు హెచ్ఎం వీవీ వసంత కుమార్ తెలిపారు. వ్యాసరచన పోటీలో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లోని ప్రతిభ బయటకు వస్తుందన్నారు.

ప్రణాళికలతో లక్ష్య సాధన

డోలపేట (రాజాంఅర్బన్): విద్యార్థి దశ నుంచి భవిష్యత్ లక్ష్య సాధనకు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసుకోవాలని జీఎంఆర్ ఐటీ 'గమ్యం' విద్యార్థులు సూచించారు. డోలపేట ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. విద్యార్థి దశలో పదో తరగతి ఎంతో కీలకమైందని, అనంతరం కెరీర్‌కు ఉపయోగపడే ఉన్నత చదువును ఎంపిక చేసుకోవాలన్నారు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వీవీ వసంతకుమార్, ఉపాధ్యాయులు, వరలక్ష్మీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వినతులివ్వడమేనా.. పరిష్కారమేదీ?

- వాల్తేరు, జీఎన్‌పురం గ్రామసభల్లో అధికారులను నిలదీసిన గ్రామస్థులు

వాల్తేరు(సంతకవిటి), జనవరి 6: గత జన్మభూమి కార్యక్రమాల్లో సమస్యలపై ఇచ్చిన వినతులకు పరిష్కారం లేదని, మరలా గ్రామసభలు నిర్వహించడం ఏమిటని వైసీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యుడు గురుగుబిల్లి స్వామి నాయుడుతో పాటు గ్రామస్థులు అధికారులను ప్రశ్నించారు. శనివారం వాల్తేరు, జీఎన్‌పురంలలో 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాన్ని తహసీల్దార్ గార సురేష్ ఆధ్వర్యంలో వాల్తేరులో మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించారు. ఈ సందర్భంగా గత నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో వివిధ సమస్యలు, వివిధ సంక్షేమ పథకాల నిమిత్తం ఇచ్చిన వినతులకు సమాధానం చెప్పిన తరువాతే గ్రామసభలు ప్రారంభించాలని, అంతవరకు సభ నిర్వహించేందుకు వీలు లేదని అడ్డుపడ్డారు. వినతులపై ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మరలా కార్యక్రమం నిర్వహించడం ఏమిటని అధికారులను నిలదీశారు. దీంతో నివ్వెరపోయిన అధికారులు సమాధానం చెప్పలేక బిక్కపోయారు. ఎంపీటీసీ సభ్యుడు, మిగిలిన గ్రామస్థులతో చర్చలు జరిపి గ్రామసభ నిర్వహించేందుకు ఒప్పించారు. కేవలం 30 నిమిషాల్లో సభ నిర్వహించి అధికారులు వెనుదిరిగారు. జీఎన్‌పురంలో గ్రామసభ నిర్వహిస్తుండగా, గ్రామానికి చెందిన కొందరు మహిళలు, గ్రామస్థులు మాట్లాడుతూ తమ గ్రామానికి జావాం రక్షిత నీటి పథకం నుంచి చుక్క నీరు రావడం లేదని, పైపులైన్లు సరిగా వేయలేదని, దశాబ్దాలుగా రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతి సారి ఏదో ఒక పేరు చెప్పి గ్రామంలోకి వస్తున్న అధికారులు తమ మొర విని వెళ్లిపోతున్నారే తప్ప తమ సమస్యలకు మోక్షం కలిగించడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సారి ప్రభుత్వ కార్యక్రమాల పేరుతో గ్రామాల్లోకి వచ్చే ముందు ప్రధాన రహదారి సమస్య పరిష్కరించే అడుగు పెట్టాలని, లేకుంటే గ్రామం బయటే అడ్డుకొని వెంటబెడతామని హెచ్చరించారు.

మంతిన, జావాం గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కా గృహాలు, ఇతర సమస్యలపై అధికారులను నిలదీశారు. కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి జి.కృష్ణారావు, ఎంపీ డీవో వేణుగోపాలనాయుడు, సర్పంచ్ కర్నేన పద్మ, బూరాడ సూర్యారావు, మూల రామచంద్రరావు పాల్గొన్నారు.


సంతకవిటి: అధికారులతో వాగ్వాదం చేస్తున్న గ్రామస్థులు


ఎంపీడీవోతో వాదిస్తున్న గ్రామస్థులు

సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే పరిష్కారం

రాజాంరూరల్, జనవరి 6: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దరఖాస్తులు చేసుకుంటే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని రాజాం నగరపంచాయతీ పార్టీ పరిశీలకురాలు ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి అన్నారు. శనివారం కంచరవీధి, కాలెపు వీధి తదితర ప్రాంతాల్లో 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కమిషనర్ జి.సురేష్‌కుమార్, టీపీవో కె.ఝాన్సీ, టీపీఆర్వో పి.కామేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళి, పార్టీ నాయకులు కె.బసవరాజు, టంకాల కన్నంనాయుడు, గార గున్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాజాంఅర్బన్: రైతుల భూ సమస్యలు పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తహసీల్దార్ వై. శ్రీనివాసరావు అన్నారు. శనివారం కంచరాం, మారేడుబాక, శ్యాంపురం, ఒమ్మి గ్రామాల్లో 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో బి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ బి.కుమారస్వామి, జడ్పీటీసీ సభ్యుడు టంకాల పాపినాయుడు, సర్పంచ్‌లు వంగా వెంకటరావు, దుప్పలపూడి అరుంధతి, దుప్పలపూడి శ్రీనివాసరావు అధికారులు పాల్గొన్నారు.


వంగర: సంక్రాంతి సరుకులు అందిస్తున్న నాయకులు

రేగిడి: అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల ప్రత్యేకాధికారి అబ్దుల్ రహీం, టీడీపీ మండల అధ్యక్షుడు కిమిడి వినయ్‌కుమార్, జడ్పీటీసీ సభ్యురాలు మంతిన ఉషారాణి అన్నారు. శనివారం సరసనాపల్లి, పెద్ద శిర్లాం, కొండవలస, అంబాడ గ్రామాల్లో తహసీల్దార్ నక్క సరళ, ఎంపీడీవో బాసూరి శంకరరావు గ్రామసభలు నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన క్రీడలు, క్విజ్ పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏవో మధుసూదనరావు, ఏపీఎం బాసిన గోవిందరావు, ఎంఈవో ఎంవీ ప్రసాదరావు, ఏపీవో జి.అరుణకుమారి, ఈవోపీఆర్డీ రామకృష్ణ, నాయకులు కర్నేన మహేశ్వరరావు, బొత్స రమేష్‌నాయుడు, సర్పంచ్‌లు పైల కామేశ్వరరావు, తుమ్మి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


రేగిడి: బీమా బాండ్లు అందిస్తున్న వినయ్‌కుమార్

వంగర: గ్రామాల్లోని ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జడ్పీటీసీ సభ్యుడు బొత్స వాసుదేవరావునాయుడు, ఎంపీపీ వై.అమ్మడమ్మ అన్నారు. అరసాడ, మడ్డువలస, కొట్టిశ, లక్షింపేటల్లో శనివారం 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరైన సంక్షేమ పథకాలు, రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. అరసాడ సర్పంచ్ ఎల్.ధనలక్ష్మి గ్రామానికి తాగునీటి సరఫరాకు ఎన్ని ప్రయత్నాలు చేసినా అధికారులు సహకరించడం లేదని ఆరోపించారు. మండల అధికారులు సహకరించకుంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళతామని ఆమె పేర్కొన్నారు.

నేడు పాఠశాలలు తెరవాల్సిందే..

రేగిడి, జనవరి 6: లచ్చరాయపురం, చెలికానివలస, నాయరాలవలస, తునివాడ, కందిశ గ్రామాల్లో ఆదివారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ఉన్నందున పాఠశాలలు తెరిచి ఉంచాలని ఎంఈవో ఎంవీ ప్రసాదరావు హెచ్ఎంలకు సూచించారు. గ్రామసభలకు ప్రత్యేకాధికారి అబ్దుల్ రహీం, ఎంపీడీవో బాసూరి శంకరరావు, తహసీల్దార్ నక్క సరళతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరవుతారని చెప్పారు.

ఈ ఐదు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు రికార్డుల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంఈవో హెచ్ఎంలకు సూచించారు.

ఆకట్టుకున్న రంగవల్లులు

బాగెంపేట (వంగర), జనవరి 6: సంక్రాంతిని పురస్కరించుకొని బాగేంపేట యూపీ పాఠశాలలో శనివారం విద్యార్థులకు రంగవల్లికల పోటీలు నిర్వహించారు. విద్యార్థులను కేటగిరీలుగా విభజించి పోటీలు నిర్వహించారు. విజేతలకు సంక్రాంతి పర్వదినాన బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.




విద్యార్థినులు వేసిన రంగవల్లులు



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9441467894 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

గ్యాస్ సమాచారం

శ్రీ లక్ష్మీగ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు ఈనెల 6 వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్నవారికి ఆదివారం గ్యాస్ సరఫరా చేయనున్నామని నిర్వాహకులు తెలిపారు. వివరాలకు 08941-251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సినిమాలు

రాజాం

అప్సర (ఏసీ)- ఎంసీఏ
సీతారామ (ఏసీ) - హలో
సీతారామ మిని- 2 కంట్రీస్

విద్యార్థుల రక్తదానం

టెక్కలిటౌన్, జనవరి6 : స్థానిక మదర్‌థెరిసా డిగ్రీ కళాశాల ఆధ్వ ర్యంలో శనివారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశా రు. ఈ శిబిరంలో 50మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్య క్రమంలో యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్, రెడ్‌క్రాస్ సొసైటీ మేనేజర్ శాంతారావు, డాక్టర్ మహేష్, సీఐ కె.భవానీప్రసాద్, ఎస్ఐ జి.రాజేష్, సొసైటీ మెంబర్ కోత మురళీధర్, కళాశాల కరస్పాండెంట్ పైల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

నిండుకున్న నిల్వలు!

- బాంకుల్లో నగదు కొరత
- దిష్టిబొమ్మల్లా ఏటీఎంలు
- సంక్రాంతి ముందు పజలకు తప్పని కష్టాలు

టెక్కలి, జనవరి6 : ఓవైపు పండగ సమీపిస్తుంది. ఇంటికి అవసరమైన సామగ్రి, కొత్త దుస్తులు కొనుగోలు చేసేందుకు బ్యాంకుల్లోను, ఏటీఎంలలోను దాచుకున్న డబ్బు తీసుకుందామంటే నగదు నిల్వలు నిండుకున్నాయి. ఇది డివిజన్ కేంద్రమైన టెక్కలిలో అన్ని ప్రధాన బ్యాంకుల్లో ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో వినియోగదారులకు నగదు కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. తమ సొమ్ములు బ్యాంకు ఖాతాల్లో ఉన్నా చేతిలో చిల్లిగవ్వలేకపోవడంతో ఏమిచేయాలో తోచక పలు కుటుంబాలు సంక్రాంతి సమీపిస్తున్న వేళ ఆందోళనకు గురవుతున్నారు. ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంక్, సిండికేట్ బ్యాంక్, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, విజయా బ్యాంక్, కోపరేటివ్ బ్యాంక్ ఇలా ఏ బ్యాంక్‌కు వెళ్లినా ఇదే పరిస్థితి. సంక్రాంతి ముందు బ్యాంకుల్లో నగదు లేకుండా ఖాళీగా ఉండడంపై ఖాతాదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని బ్యాంకులు అయితే లక్ష రూపాయలు విత్‌డ్రా అడిగితే పదివేల రూపాయలు మాత్రమే చెల్లిస్తూ మమ అనిపిస్తున్నారు. మరికొన్నిచోట్ల ఏటీఎంల్లో ఒక్కోసారి అరకొర నగదు పెట్టినా క్షణాల్లో ఖాళీ అవుతున్నాయి. చేతికందిన పైకం చాలీచాలని పరిస్థితులతో కొంతమంది కొట్టుమిట్టాడుతున్నారు. గత ఐదురోజులుగా టెక్కలిలో ప్రధాన అన్ని బ్యాంకుశాఖల వద్ద ఇదే దుస్థితి నెలకొని ఉండడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య ఎన్నాళ్లు ఉంటుందో బ్యాంకు అధికారులకే తెలియకపోవడంతో పండగ ముందు ఈ తరహా ఇబ్బందులేమిటని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిష్టిబొమ్మల్లా ఏటీఎంలు దర్శనమిస్తుండగా, బ్యాంకుల్లో నగదు లేక ఉసూరుమంటూ వెనుదిరుగుతున్నారు. ఇప్పటికైనా బ్యాంకు అధికారులు చొరవ తీసుకుని నగదు కష్టాలు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.





పాత జాతీయరహదారిలో మూతపడిన స్టేట్‌బ్యాంక్, సిండికేట్ బ్యాంక్ ఏటీఎంలు

సంక్షిప్తం



శ్రమదానం చేస్తున్న వలంటీర్లు

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు శ్రమదానం

నందిగాం, జనవరి6 : నందిగాం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల నేతృత్వంలో నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా శనివారం వలంటీర్లు శ్రమదానం చేపట్టారు. స్థానిక దిగువ బీసీ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలతో పాటు పలు వీధుల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రజ లకు పరిశుభ్రత, మొక్కల ఆవశ్యకతను వివరించారు. సేవా కార్యక్రమాలు విస్తరించి గ్రామాల అభివృద్ధికి చేయూతనివ్వాలని ఎన్‌ఎస్‌ఎస్ ప్రాజెక్ట్ అధికారి జి.విజయలక్ష్మి వలంటీర్లకు సూచించారు. కార్యక్ర మంలో కె.వైకుంఠరావు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఏసు బోధనలు ప్రపంచానికి ఆదర్శం



ప్రసంగిస్తున్న అంతర్జాతీయ సువార్త ప్రసంగీకులు జపన్యశాస్త్రి

దేపల్లివానిపేట(సంతబొమ్మాళి), జనవరి6 : ఏసు బోధనలు ప్రపంచానికి ఆదర్శమని అంతర్జాతీయ ఉజ్జీవ ప్రసంగీకులు ఫాస్టర్ టి.జపన్యశాస్త్రి అన్నారు. మండలంలోని మలగాం పంచాయతీ దేపల్లివానిపేటల జరిగిన సువర్త ఉజ్జీవ పండగల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచం మొత్తానికి ఏసుక్రీస్తు బోధనలే అంతా ఆచరిస్తున్నారన్నారు. క్రైస్తవులు క్రీస్తు చెప్పిన వ్యాఖ్యలను అర్థం చేసుకొని వాటిని నిత్య జీవితంలో అవలంభించాలన్నారు. ప్రపంచం మొత్తం అత్యధికులు ఏసుక్రీస్తునే ఆరాధిస్తున్నారని, ఏసుక్రీస్తు బోధనలు నిరంతరం ప్రచారమవుతున్నాయన్నారు. ఏసు బోధనలు ఆధారంగా ప్రపంచం దైవ సన్నిధిలో అధిక శాతం గడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు చెక్క గోపి, ఓంపురి రమేష్, చెక్క సూరి తదితరులు పాల్గొన్నారు.

పల్లెగూటికి పండగొచ్చింది

- స్వగ్రామాలకు చేరుకుంటున్న వలస కుటుంబాలు
- రద్దీగా మారిన బస్సు, రైల్వేస్టేషన్లు

టెక్కలి, జనవరి 6 : సంక్రాంతి పండగకు మరో వారం రోజులు మాత్రమే మిగిలివుంది. పల్లెల్లో ఇప్పటికే పండగ సందడి ప్రారంభమైంది. వ్యవసాయ కుటుంబాలు, వ్యవసాయ కూలీలు తమ పనులను త్వరితగతిన పూర్తిచేస్తూ పండగకు సన్నద్ధమవుతున్నారు. సుదూర ప్రాంతాలకు ఉపాధి కోసం వలస వెళ్లే ఆయా కుటుంబాలు తిరిగి ఇళ్లకు చేరుకుంటుండడంతో గ్రామాలు కళకళలాడుతున్నాయి. ఇంటికి అవసరమయ్యే సామగ్రితోపాటు కొత్త బట్టలు కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఎక్కడ చూసినా సందడి వాతావరణమే నెలకొంది. గ్రామాల్లో కూడా బట్టల మూటల వ్యాపారులు వలసదారుల కుటుంబాల అవసరాలకు తగ్గట్టుగా వస్త్రాలను తెచ్చి అమ్మకాలు చేస్తున్నారు. సంక్రాంతి సమీపిస్తున్న వేళ బస్సులు, రైళ్లలో కూడా రద్దీ పెరిగింది. ఆయా గ్రామాలకు సమీపం లో ఉన్న పట్టణ మార్కెట్లు కూడా రోజురోజుకి రద్దీగా మారుతున్నాయి. తమ అల్లుళ్లకు పిలుపులు కార్యక్రమం పనిలో కుటుంబపెద్దలు నిమగ్నమైవున్నారు. మొత్తంగా పల్లెగూటికి పండగ వాతావరణం కనిపిస్తుంది.



గ్రామీణ ప్రాంత బస్సులు ఎక్కేందుకు రద్దీగా ఉన్న దృశ్యం

కొనుగోలు కేంద్రాలు ఆర్భాటమేనా?



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

నందిగాం, జనవరి6 : రైతులకు ప్రయోజనమంటూ ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆర్భాటంగానే మిగిలాయని వైసీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేడాడ తిలక్ ఆరోపించారు. శనివారం నందిగాం-పూండీ రహదారిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కాకుండా ప్రైవేట్ వ్యక్తుల ద్వారా కొనుగోలు చేస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అల్పపీడనం కారణంగా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పరిశీలనలో రాష్ట్ర వైసీపీ యువజన ప్రధానకార్యదర్శి యర్ర చక్రవర్తి, ఎంపీటీసీ-2 ఎన్.శ్రీరామమూర్తి, జిల్లాఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి జె.జయరాం, తదితరులున్నారు.

విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలి

రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్ఎల్ నాయుడు



విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

రావివలస(టెక్కలి), జనవరి6 : విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్ఎల్ నాయుడు అన్నారు. శనివారం రావివలస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పోలాకి రమేష్ వితరణగా పలువురు విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసిన అనంతర ఆయన మాట్లాడుతూ పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినవారికి, ట్రిపుల్ ఐటీలో సత్తాచాటిన వారికి నగదు ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలకనుగుణంగా ప్రతి ఒక్క విద్యార్థి నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంతబొమ్మాళి జడ్పీటీసీ లమ్మత లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు బి.మాధురి, సలాన కృష్ణారావు, మల్లేశ్వరరావు, రామచంద్రరావు, పద్మనాభం, భాస్కరరావు, నారాయణమూర్తి, మోహిని, తదితరులున్నారు.

మత్స్యకారులపై సీఎం వ్యాఖ్యలు దారుణం

సంతబొమ్మాళి, జనవరి6 : మత్స్యకారులపై సీఎం చంద్రబాబునాయుడు వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని ఏపీ సాంప్రదాయ మత్స్యకారుల సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సూరాడ రాజారావు అధ్యక్షతన మండలంలోని బోరుభద్రలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారులు టీడీపీకి అండగా ఉన్నామన్నారు. మత్స్యకారులు వలనే టీడీపీ 2014లో అధికారంలోకి వచ్చిందని ఎన్నోసార్లు సీఎం ప్రకటించారన్నారు. అటువంటిది ఈనెల 4న సమస్యలు చెప్పుకోవడానికి విశాఖ పోర్టు గెస్ట్‌హౌస్‌కు వెళ్లిన మత్స్యకారులకు తోలుతీస్తాం అని దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శాంతియుతంగా ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ విజ్ఞప్తులు చేస్తున్న మత్స్యకారులపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ సూరాడ భీమారావు, శ్రీరంగం వీరస్వామి, ఎం. శ్రీరాములు, మూగు రామకృష్ణ, పెరుమాళ్లు తదితరులు పాల్గొ న్నారు.



నినాదాలు చేస్తున్న మత్స్యకారులు



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్క రించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 9440437234కు వాట్సాప్ ద్వారా పం పించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

ఆమదాలవలస

సమాజాభివృద్ధికి కృషి చేయండి

సిందువాడ, (సరుబుజ్జిలి) జనవరి 6: విద్యార్థులు సమాజాభివృద్ధికి కృషి చేయాలని సత్యసాయి విద్యాసంస్థల అధినేత, జిల్లా యూత్ జాయింట్ కో-ఆర్డినేటర్ రమేష్ సాహు అన్నారు. సింధువాడలో సర్పంచ్ గోవిందు వేంకట శివానందమూర్తి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ఎన్‌ఎస్‌ఎస్ సేవాశిబిరం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి పి.విజయలక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రమేష్ సాహు

బ్యాంకుల్లో నగదు నిల్..!

- ఖాతాదారుల్లో మొదలైన ఆందోళన
- పండగ ఖర్చులకు ఇబ్బందులు
- బ్యాంకుల చుట్టూ ప్రదక్షణలు
- అవస్థలు పడుతున్న పింఛన్‌దారులు

ఆమదాలవలస, జనవరి4: గత ఏడాది పెద్దనోట్ల రద్దుతో బ్యాంకుల్లో నగదు నిల్వలు నిండుకున్నాయి. మరలా ఇప్పుడు జనవరి నెలలో బ్యాంకుల్లో డబ్బులు లేవన్న మాటతో ఖాతా దారుల్లో గుబులు మొదలైంది. ఆమదాలవలస పట్టణంలో ఎస్‌బీఐతో పాటు పలు బ్యాంకుల్లో నగదు నిల్వలు నిండుకున్నాయి. దీంతో ఖాతాదారులు గొల్లుమంటున్నారు. బ్యాంకుల్లో సొమ్ము లేకపోవడంతో పాటు ఆర్‌బీఐ నుంచి నగదు రాకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. సంక్రాంతి మరి కొద్ది రోజులు ఉండటంతో ఉద్యోగులు, పింఛన్‌దారులతో పాటు ఇతర వినియోగదారులు బ్యాంకుల్లో నగదును విత్‌డ్రా చేసేందుకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. బ్యాంకు అధికారులు నగదు నిల్వలు లేవని చెప్పడంతో ఎంచేయాలో తెలియక బిక్కమోహం వేస్తున్నారు. గత కొంత కాలంగా నగదు సర్దుబాటు కాకపోవడంతో ఎస్‌బీఐ శాఖ ఈనెల 2వ తేదీ వరకు రూ.50 వేల వరకు అందించగా, మూడో తేదీ నాటికి రూ.30వేలుకు తగ్గించారు. 4వ తేదీ నుంచి పూర్తిగా నగదు నిండుకుందని బోర్డులు తగిలించారు. మరలా శనివారం నుంచి కొద్దిమొత్తంలో సర్దుబాటు చేశారు. అలాగే పట్టణంలో ఉన్న ఏటీఎంలు కూడా పూర్తిగా పనిచేసిన పరిస్థితి లేదు. దూరప్రాంతాల నుంచి వచ్చిన ఖాతాదారులు నిరాశతో వెనుతిరుగుతున్నారు. ఇప్పటికైనా బ్యాంకు అధికారులు సంక్రాంతి ముందు నగదు కొరత లేకుండా చేస్తే మంచిదని ఖాతాదారులు వాపోతున్నారు.



ఎస్‌బీఐ స్థానిక శాఖ, ఇన్‌సెట్‌లో క్యాష్ లేదని తగిలించిన బోర్డు

మూడు రోజులుగా...



మూడు రోజులుగా బ్యాంకు చుట్టూ పింఛన్ డబ్బులు కోసం తిరిగాను. బ్యాంకు అధికారులు నగదు లేదని చెబుతున్నారు. సమస్యను మేనేజర్ దృష్టి తీసుకువెళ్లినా ఎటువంటి ఫలితం లేదు.

- హెచ్ లక్ష్మి, సనపలవానిపేట

లేదంటూ సమాధానం..



నగదు కోసం గురువారం ఎస్‌బీఐ బ్యాంకు వెళ్లగా.. నగదు లేదంటూ బ్యాంకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఇదేమని ప్రశ్నిస్తే బయట బోర్డులు పెట్టాం.. చూడలేదా అంటూ మొండిగా సమాధానం చెప్పారు.

- జి.భవాని, పూజారిపేట

ఆర్‌బీఐ నుంచి నగదు చేరలేదు

బ్యాంకులో నగదు డిపాజిట్ చేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఆర్‌బీఐ నుంచి నగదు చేరలేదు. అందుకే గురువారం నుంచి నోక్యాష్ బోర్డు పెట్టాం. శనివారం నాటికి పరిస్థితి కాస్త మెరుగుపడింది. ఖాతాదారులకు సొమ్ములు సర్దుబాటు చేస్తున్నాం.

- బి.వేణుగోపాలరావు, చీఫ్ మేనేజర్, ఎస్‌బీఐ

ప్రజా సమస్యల పరిష్కారినికే..

- గ్రామాల్లో కొనసాగుతున్న జన్మభూమి
- సమస్యలపై ప్రజల నిలదీత
- రైతు ఖాతాలకే ధాన్యం మొత్తాలు చేరాలి: ప్రభుత్వ విప్ రవికుమార్

ఆమదాలవలస రూరల్, జనవరి 6: ధాన్యం అమ్మకం మొత్తాలు నేరుగా రైతుల ఖాతాలకే మళ్లించాలని ప్రభుత్వ విప్ కూన రవి కుమార్ అన్నారు. శనివారం తురకపేట, కట్యాచార్యులపేట, కొర్లకోట గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. కొర్లకోట గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు దళారీల వలలో చిక్కవద్దని సూచించారు. ఒకే ఖాతాలో అధిక మొత్తాలు జమకడితే వెంటనే దళారీల ఖాతాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఏ హబీబ్, తహసీల్దార్ ఎస్.బాబ్జీ, టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మెట్ట సుజాత, తమ్మినేని చంద్రశేఖర్, సపపల ఢిల్లేశ్వరరావు, నూక రాజు, పేడాడ వైకుంఠరావు, అన్నెప భాస్కరరావు, అన్నెపు ప్రసాదరావు తదితరులు పాలొన్నారు.




మాట్లాడుతున్న విప్ రవికుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ గీత



సభలో కొట్లాట జరుగుతున్న దృశ్యం

సభలో రభస..

ఆమదాలవలస రూరల్, జనవరి 6: అక్కులపేటలో జన్మభూమి గ్రామ సభ రసాభాసగా మారింది. ఇప్పటికీ గ్రామంలో గృహ నిర్మాణ బిల్లులు చెల్లించకుండా జన్మభూమి నిర్వహణ ఏమిటని గ్రామస్థులు అధికారులకు నిలదీశారు. ఒకామెకు భర్త చనిపోయి నాలుగేళ్ల గడిచిపోతున్నా ఇప్పటివరకు పింఛన్ అందించకపోవడంపై అధికారులను ప్రశ్నించారు. దీంతో సమావేశంలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఇరు వర్గాలను సముదాయించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. జన్మభూమిలో సర్పంచ్ తమ్మినేని చంద్రరావు, తహసీల్దార్ ఎస్.బాజ్జీరావు, జన్మభూమి కమిటీ మండల సభ్యురాలు, మాజీ జడ్పీటీసీ బొడ్డేపల్లి మాధురీ మురళి, మండల ప్రత్యేకాధికారి పి.రాధ పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారుల తీరుపై ఆగ్రహం...

ఆమదాలవలస, జనవరి6: ప్రజా సమస్యలు తెలుసుకుని, పరిష్కరించడానికే జన్మభూమి నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత చెప్పారు. 3వ వార్డు ఊసవానిపేట, 6వ వార్డు తురకపేట గ్రామాల్లో శనివారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామంలో రెవెన్యూ అధికారుల జాడే లేదని, ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని గ్రామస్థులు నిలదీశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఇంజరాపు విశ్వనాథం, సనపల కొండయ్య, జన్మ భూమి కమిటీ సభ్యులు తమ్మినేని విద్యాసాగర్, కొండ బాబు, సుందరావుతో పాటు కమిషనర్ బొడ్డేపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి ..

బూర్జ, జనవరి 6: విద్యతోనే అభివృద్ధి జరుగుతుందని జన్మభూమి నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకులు, ఐపీస్ అధికారి విక్రాంత్ పాటిల్ అన్నారు. పెదలంకాం గ్రామంలో శనివారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి విద్యను అందిస్తున్నప్పటికీ గ్రామాల్లో అవగాహనలేక ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారన్నారు.

మండలంలో చీడివలస, లాభాం పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు బొడ్డేపల్లి సూర్యారావు, ఆనెపు రామకృష్ణ, తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో రవీంద్రబాబు, జేఈలు దుర్గాప్రసాద్, అప్పలనాయుడు, దాలయ్య, ఏవో పైడి లతశ్రీ, ఏపీఎం శివున్నాయుడు, ఈవోపీఆర్‌డీ రామచంద్రరావు, సర్పంచ్ బూరి లక్ష్మి, కెంబూరు గోవిందరావు, మామిడి రామచంద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

చిన్నకాకితాపల్లి, (సరుబుజ్జిలి) జనవరి6: ప్రజల సమస్యలు తీర్చడానికే ప్రభుత్వం జన్మభూమి నిర్వహిస్తోందని మండల ప్రత్యేకాధికారి బి.శ్రీహరి అన్నారు. చిన్నకాగితాపల్లి, ఢకరవలస గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ జేమ్స్ ప్రభాకర్, ఎంపీడీవో ఎం.పావని, ఈవోపీఆర్డీ ఎం.విజయభాస్కర్, ఆయా సర్పంచ్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విక్రాంత్ పాటిల్

ప్రతి ఒక్కరూ సేవా దృక్ఫథాన్ని అలవరుచుకోవాలి

ఆమదాలవలస, జనవరి 6: ప్రతి ఒక్కరూ సేవా దృక్ఫథాన్ని అవర్చుకోవాలని రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి శాఖ డైరెక్టర్ మొదలవలస రమేష్ అన్నారు. శనివారం సాహితీ నగర్‌లో పొన్నాడ అప్పలనర్సమ్మ, చిన్నవాడుల సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన దాతలను అభినందించారు. ఈసందర్భంగా 120 మంది పేదలకు వస్త్రదానం చేశారు. స్వచ్ఛంద నిర్వాహకులు పీవీ నర్సింహులు మాట్లాడుతూ తల్లిదండ్రుల రుణం తీర్చుకునేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. విశ్రాంత ఆర్‌ఐవో పాత్రుని పాపారావు, ఎన్ని లక్ష్మీనారాయణ, ఎస్ఆర్ ఆదినారాయణ, విజయ్, రాడ విజయ్ కుమార్, సింహాద్రి, అన్నెపు శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.



పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

ఆమదాలవలస, జనవరి6: పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయం వద్ద విప్రో, సంతూర్ కంపెనీల ఆధ్వర్యంలో, సాయి కామేశ్వరీ ట్రేడర్స్ సమక్షంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పట్టణానికి చెందిన వందమందికి పైగా మహిళలు పాల్గొన్నారు. 20మంది మహిళలకు కంపెనీ ద్వారా బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రేడర్స్ ప్రతినిధి కృష్ణమోహన్, ఎస్సో శ్యామ్, ఐఎస్‌వోలు నారాయణ, మహేష్, శ్రీను పాల్గొన్నారు.



పోటీల్లో పాల్గొన్న మహిళలు

సంక్షిప్తం



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మరుగుదొడ్ల నిర్మాణంపై ర్యాలీ

పొందూరు, జనవరి 6: మరుగుదొడ్ల నిర్మాణంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు కింతలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం విద్యార్థులు శనివారం ఖాజీపేట గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకోవడం ద్వారానే స్వచ్ఛ గ్రామాలను తయారుచేసుకోవచ్చని ప్రిన్సిపాల్ డి.శ్యామలరావు, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ఎస్వీ రమణలు సూచించారు.



ధర్నాపై కార్యచరణ సమావేశం

పాత పింఛన్ విధానాన్ని సాధించుకుందాం

పొందూరు, జనవరి 6: పాత పింఛన్ విధానం సాధనకు ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక సంఘాలు సమష్టిగా పోరాటం చేయాలని ఉపాధ్యాయ, ఎన్జీవో సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. పెన్షన్ సాధన సమితి ఆధర్యంలో ఈనెల 9న పాత తాలూకా కేంద్రాల్లో నిర్వహించనున్న ధర్నాపై శనివారం కార్యాచరణ సమావేశం నిర్వహించారు. పొందూరు, జి.సిగడాం, ఎచ్చెర్ల మండలాల నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గోవాలని కోరారు. ఈ కార్యచరణ సమావేశంలో ఎన్జీవో అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు, ఈశ్వరరావు, ఉపాధ్యాయ సంఘ నాయకులు ఎం.రమణారావు, పి.లక్ష్మణరావు, జనార్దనరావు, మదుబాబు, రాజారావు, బోగిరాజు, కె.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



పంపిణీ చేసిన మొక్కలతో విద్యార్థులు

పర్యావరణాన్ని పరిరక్షించండి

బూర్జ, జనవరి 6: పచ్చదనాన్ని పరిరక్షించడం ద్వారా పర్యావరణాన్ని రక్షించవచ్చని సర్పంచ్ శాసపు శ్రీనివాసరావు అన్నారు. శనివారం పనుకుపర్త పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులకు ఒక్కొక్క మొక్కను అందజేసి వాటిని నాటాలని సూచించారు. అలాగే అప్పలపేట గ్రామంలో విద్యార్థులచే ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు.

నేడు ప్రభుత్వ విప్ పర్యటన

బూర్జ, జనవరి 6: అల్లెన గ్రామంలో ఈనెల 7న నిర్వహించే జన్మభూమి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కూన రవికుమార్ పాల్గొంటారని ఎంపీడీవో రవీంద్రబాబు తెలిపారు.

పాతపట్నం

అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై అసంతృప్తి

పాతపట్నం, జనవరి 6: పాతపట్నంలో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై సీఎస్‌డీటీ రమేష్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం పాతపట్నంలో 5 అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఓ రెండు కేంద్రాల్లో తప్ప మిగిలిన చోట్ల తెరచిలేని పరిస్థితులున్నాయన్నారు. అలాగే కేంద్రాలు నిర్దేశిత సమయం కంటే ముందే మూసివేస్తున్నారని, కేంద్రాల్లో కూడా చిన్నారులు లేని పరిస్థితి ఉందని, ఇలాగే కొనసాగితే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సివిల్ సప్లైస్ ద్వారా సరఫరా చేసిన కొత్త కందిపప్పు కాకుండా పాతకందిపప్పును వినియోగిస్తున్నారని ఇది తగదని కొత్త కందిపప్పును వినియోగించాలని సూచించారు.

సంక్షిప్తం



పోటీలకు ఎంపికైన విద్యార్థి శ్రీచరణ్

అంతర్జాతీయ పోటీలకు విద్యార్థి ఎంపిక

హిరమండలం, జనవరి 6 : హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బొంగు శ్రీచరణ్ అంతర్జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం మూర్తి చెప్పారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన జాతీయ కరాటే చాంపియన్‌షిప్ పోటీలలో ప్రతిభ చూపి అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించాడని, ఈ నెల 24, 25 తేదీల్లో శ్రీలంకలో జరగనున్న ఈ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అయితే పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక ఇబ్బందులున్నాయని దాతలు సహకరించి ఆర్థిక సాయం చేయాలని హెచ్‌ఎం కోరారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

హిరమండలం,జనవరి6 : సంక్రాంతిని పురస్కరించుకొని హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వ హించారు. పాఠశాల మైదానంలో విద్యా ర్థులు ఆనందోత్సాహాల నడుమ ముగ్గుల పోటీలలో పాల్గొని రంగవల్లులను సుందరంగా తీర్చిదిద్దారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ పోటీలు హెచ్‌ఎం యు.ఎస్.ఎన్. మూర్తి, ఉపాధ్యాయులు పర్యవేక్షణలో నిర్వహించారు.

ఎన్టీఆర్ జలసిరి బోర్లు పరిశీలన

జగన్నాథపురం(మెళియాపుట్టి), జనవరి6 : దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ జలసిరి బోర్లు మంజూరు చేయడం జరుగుతుందని ఏపీవో సురేష్ తెలిపారు. శనివారం జగన్నాథపురం గ్రామంలో దరఖాస్తు చేసుకున్న వారి భూముల్లో గ్రౌండ్ వాటర్ లెవల్స్‌ను పరిశీలించారు. మెట్టుప్రాంతాల రైతులకు ఉపయోగ పడుతుందన్నారు. ఈ పరిశీలనలో లవన్న, వట్టికూళ్ల చక్రధరరావు, గ్రౌండ్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో వైసీపీ రచ్చబండ

కొత్తూరు, జనవరి 6: గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో టీడీపీ విఫలమైందని వైసీపీ పాతపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రెడ్డి శాంతి తెలిపారు. శనివారం గొట్టిపల్లి పంచాయతీ పరిధిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఎన్.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరు

వంశధార, నాగావళి అనుసంధానంతో

▶▶ శతశాతం మరుగుదొడ్లు నిర్మిస్తేనే సమస్యలు పరిష్కరిస్తాం ▶▶ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ఎల్.ఎన్.పేట, జనవరి 6 : జిల్లాలో వంశధార, నాగావళి నదులును అనుసంధానం చేసి జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరందిస్తామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శనివారం మండలంలోని రావిచెంద్రి గ్రామంలో సర్పంచ్ పి. అప్పన్న అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందని, ప్రజలకు సంక్షేమ పథకాలు కూడా అందలేదని ఆరోపించారు. రాష్ట్రంలో లోటుబడ్జెట్ ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత టీడీపీదేనన్నారు. ఉగాది నుంచి అర్హులందరికీ పింఛన్లు, ఆడపిల్లలకు పెళ్లికానుక అందజేయనున్నట్లు తెలిపారు. విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామంలో శతశాతం మరుగుదొడ్లు నిర్మిస్తే గ్రామస్థుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ మార్చి నెలాఖరునాటికి గ్రామాల్లో ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించి ఓడీఎఫ్ జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. సాధికార మిత్రలే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులని జిల్లా కలెక్టరు కె. ధనంజయరెడ్డి తెలిపారు. అలాగే చొర్లంగి గ్రామంలో సర్పంచ్ ఎం.సూర్యనారాయణ లేకుండా జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి, చీఫ్ ఇంజనీరు ఎం.టి. రాజు, వంశధార ఈఈ సీతారాంనాయుడు, ఎంపీడీవో సీహెచ్. మోహన్‌ప్రసాద్, తహసీల్దార్ బి. వెంకటరావు, ఎంఈవో ఎన్. శ్రీనివాసరావు, ఎంపీపీ ఒమ్మి కృష్ణవేణి, జడ్పీటీసీ వెలమల సుగుణ, టీడీపీ మండల అధ్యక్షుడు ఎస్. కిషోర్‌బాబు, వి. ఆనందరావు, ఎస్. తేజేశ్వరరావు, వి.గోవిందరావుల తోపాటు యితర శాఖల సిబ్బంది, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

ఎ ఎస్ కవిటి(పాతపట్నం) జనవరి 6: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జన్మభూమి నిలుస్తుందని ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి అన్నారు. మండలంలో శనివారం ఎఎస్ కవిటి గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే టీడీపీ ధ్యేయమని తెలిపారు. ఈసందర్భంగా ప్రజల అభ్యర్థన మేరకు గుమ్మగెడ్డ మరమ్మత్తు పనులకు అంచనాలు తయారుచేయాలని అధికారులను ఆదేశించారు. ఎఎస్‌కవిటి నుంచి 67, చాకిపల్లి నుంచి-90, సోద నుండి 11 అర్జీలు అందాయని తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు తెలిపారు. అలాగే సీది, పాశిగంగుపేటలో ఎంపీడీవో బి.చిన్నమ్మడు ఆధ్వర్యంలో జన్మభూమి నిర్వహించారు. పాశిగంగుపేటలో చెంబుకుశవయాత్ర చేపట్టారు.

తుంగతంపరను ఆదర్శంగా తీసుకోండి

హిరమండలం, జనవరి 6 : వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో తుంగతంపర గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీడీవో వి.రామస్వామి అన్నారు. శనివారం మండలంలో తుంగతంపర, అక్కరాపల్లి పంచాయితీల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు క్షేత్ర స్థాయిలో తెలుసుకొని పరిష్కరించేందుకే జన్మభూమి నిర్వహిస్తున్నామని తెలిపారు. శతశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషిచేసిన సర్పంచ్ చింతం పార్వతిని ఈ సందర్భంగా అభినందించారు. నౌతల-ముఖలింగం గ్రామానికి రహదారి నిర్మాణం చేపట్టాలని పలువురు కోరారు. తహసీల్దారు ఎం.కాళీప్రసాదరావు, ఈవోపీఆర్డీ విజయలక్ష్మి, చింతం శ్రీరామమూర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కొత్తూరు : తహసీల్దార్‌ను నిలదీస్తున్న నిర్వాసితులు

తహసీల్దార్‌ను నిలదీసిన నిర్వాసితులు

ఇరపాడు (కొత్తూరు), జనవరి 6: నిర్వాసితులకు నష్టపరిహారం ప్యాకేజీలు అందజేయాలని తహసీల్దార్ సావిత్రిని నిలదీశారు. శనివారం మెట్టూరు బిట్ -3 ఇరపాడు నిర్వాసిత గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో అందజేయకుండా తమ గ్రామాన్ని అన్యాయంగా కూల్చివేయడంలో తహసీల్దార్ కీలకపాత్ర పోషించారని గ్రామ నిర్వాసితుడు కొయిలాపు సంజీవరావు, పలువురు నిర్వాసితులు తహసీల్దార్‌ను నిలదీశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ నారాయణమూర్తి, ఏవో వాహిని, ఐసీడీఎస్ సీడీపీవో బాలామణి తదితరులు పాల్గొన్నారు. అలాగే గొట్టిపల్లి, లబ్బ, గూనభద్ర గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు.

పెద్దలక్ష్మీపురం(మెళియాపుట్టి), జనవరి6 : జన్మభూమిలో వచ్చిన ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపిస్తామని జన్మభూమి ప్రత్యేక అధికారి సీతారామయ్య తెలిపారు. శనివారం పెద్దలక్ష్మీపురం గ్రామంలో సర్పంచ్ బూర్లె లలిత కుమారి అధ్యక్షతన జన్మభూమి గ్రామసభను నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షుడు అనపాన రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ సంక్షేమం దిశగా పాలన సాగిస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ధర్మాన నారాయణరావు, ఎంపీడీవో సలాన చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు. అలాగే మర్రిపాడు(కె), ముక్తాపురం గ్రామాల్లో తహ సీల్దార్ జె.చలమయ్య ఆధ్వర్యంలో జన్మభూమి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పథకాలు కోసం వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సలాన మోహనరావు, సర్పంచ్‌లు బ్రహ్మ, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి దాతకు ఘనసన్మానం



అప్పారావును సన్మానిస్తున్న దృశ్యం

చాకిపల్లి(పాతపట్నం), జనవరి 6: ప్రధాని మోదీ ఇచ్చిన స్వచ్ఛభారత్ నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు మండల చాకిపల్లిగ్రామానికి చెందిన కాకిపల్లి అప్పారావు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా గత మూడున్నర దశాబ్దాలుగా తమ గ్రామం చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రం చేస్తూ తనవంతు పారిశుధ్య పనులు చేపడుతున్నాడు. ఈయన సేవలను గుర్తించి శనివారం జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు ఘనంగా సన్మానించారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

కొత్తూరు, జనవరి 6: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యవంతంగా ఉంటామని స్థానిక వేంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పేర్కొన్నారు. శనివారం మెట్టూరులో నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో భాగంగా గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టి మాట్లాడారు. గ్రామంలో ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు.

ఏపీ మోడల్‌స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పాతపట్నం, జనవరి 6 : ఏపీ మోడల్‌స్కూల్‌లో 6వతరగతి ప్రవేశానికి గాను దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ చింతాడ కృష్ణారావు తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 8వతేదీన జరగబోవు ప్రవేశ పరీక్షకు ఈనెల 10వతేదీ నుంచి ఫిబ్రవరి 16వతేదీ వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ జరుగుతాయన్నారు. ప్రవేశపరీక్షార్హతకు ఓసీ, బీసీలకు 1-9-2006 నుండి 31-8-2008 మధ్యను అలాగే ఎస్సీ, ఎస్టీలకు 1-9-2004 నుంచి 31-8-2008 మధ్య జన్మించిన వారై ఉండాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సిఎస్ఇ.ఏపీజీవోవి.ఇన్ లేదా ఏపీఎంఎస్.ఎపి.జిఒవి.ఇన్‌లకు నెట్ కేంద్రా లలోగాని మీసేవా కేంద్రాలలో గాని దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఒసి బిసిలకు రూ.100లు ఎస్‌సీ ఎస్‌టీలు రూ.50 చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

విద్యార్థులు సామాజిక సేవలో పాల్గొనాలి

హిరమండలం, జనవరి 6: విద్యార్థులు సామాజిక సేవలో పాల్గొనాలని శ్రీరామేశ్వరీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.యుగంధర్ అన్నారు. శనివారం కళాశాలలో నిర్వహిస్తున్న ఎన్.ఎస్.ఎస్ శిబిరంలో భాగంగా సుబలై కాలనీలో సచ్ఛభారత్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆధునిక సమాజంలో విద్యార్థులు సాంకేతిక నైపుణ్యం వినియోగించడంలో ముందంజలో ఉన్నప్పటికీ నైతిక విలువలు పట్ల అవగాహన రాహిత్యం ఉందన్నారు. స్వీయ క్రమ శిక్షణతోపాటు యోగా, మెడిటేషన్ వంటి ప్రక్రియల ద్వారా సహనం, ఏకాగ్రత అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బి.సురేష్, బి.ఉమామహేశ్వర రావు, పి.యతిరాజు తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు ఆదర్శం సావిత్రీబాయి

హిరమండలం, జనవరి 6 : దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా పనిచేసిన సావిత్రీ బాయిని మహిళా ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని భగీరథపురం పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ పాణిగ్రహి అన్నారు. శనివారం భగీరథపురం ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి జయంతి వేడుకలను నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి పిన్న వయస్సులోనే ఆమె సంఘ సంస్కర్తగా మారిందన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ కార్యదర్శి కె.కోటేశ్వరరావు, సీఆర్‌పీ బి.గోవిందరావు, హెచ్‌ఎం బి.నాగేశ్వరరావు ఉన్నారు.

పాతపట్నంలో సినిమాలు


ఉమామహల్: ఒక్క క్షణం

హిరమండలంలో..

వరలక్ష్మి : గృహం

కొత్తూరులో..

గౌరీశంకర : హలో
ఉమాశంకర : ఎంసీఏ



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 9440021960కు వాట్సాప్ ద్వారా పం పించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

ఎచ్చెర్ల

ఎచ్చెర్ల - రణస్థలం
- లావేరు- జి.సిగడాం

నియోజకవర్గం

ఏజీఎన్‌పేట ప్రజలకు నీటి సౌకర్యం

కొంగరాం(ఎచ్చెర్ల), జనవరి 3: మండలంలోని కొంగరాం పంచాయతీ ఏజీఎన్‌పేట గ్రామ ప్రజలకు నీటి సమస్య తీరింది. 5 లక్షల రూపాయల అంచనా వ్యయంతో బోర్ తవ్వించి, 13 టాప్‌లు ఏర్పాటుచేశారు. గ్రామ ప్రజలందరికీ నీటి సదుపాయం అందించడంతో ఆనందం వ్యక్తంచేశారు. శనివారం టాప్‌ల ద్వారా నీటిని ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, ఎంపీపీ బీవీ రమణారెడ్డి, స్థానిక సర్పంచ్ నక్క లక్ష్మణరావు, జన్మభూమి కమిటీ సభ్యుడు గోపిన నాగేంద్రకుమార్‌బాబు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు రావాడ రామారావు, ఉప సర్పంచ్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

జాబ్‌మేళాలో 72 మంది ఎంపిక

ఎచ్చెర్ల, జనవరి 6: స్థానిక వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో థింక్ సైన్, బీపీవో, చెన్నై వారి ఆధ్వర్యంలో శనివారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. డ్రిగీ ఆఖరి ఏడాది చదువుతున్న 240 మంది హాజరై కాగా 72 మంది ఎంపికయ్యారు. జూన్‌లోగా విధుల్లో చేరాల్సి ఉంది. మేనేజ్‌మెంటు ప్రతినిధి ఇప్పిలి కిశోర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.గోవిందరాజు అభినందించారు. కంపెనీ ప్రోసెస్ మేనేజర్ ఆర్.శరవణన్, హెచ్ఆర్ అడ్మిన్, ఆర్.రాజులు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

నేలబావిలో పడి ఆవు మృతి

చెట్టుపొదిలాం(జి.సిగడాం), జనవరి 6: మండలం చెట్టుపొదిలాంలో శనివారం తెల్ల వారుజామున నేల బావిలో పడి పాడిఆవు మృతిచెందింది. గ్రామానికి చెందిన ఏఎంసీ ఉపాధ్యక్షుడు భూపతి శ్రీరామ్మూర్తికి చెందిన పాడిఆవు ఉదయం లేగదూడకు వద్దకు వెళ్లగా.. నేల భావిలో పడి మృతి చెందింది. పశువైద్యాధికారి మీసాల జయరాం, న్యాయవాదులు పోస్టుమార్టం నిర్వహించి రికార్డు నమోదు చేశారు.

'3న జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటించండి'

రణస్థలం, జనవరి 6 : సావిత్రభాయి పూలే జయంతి జనవరి 3న జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటించాలని రాష్ట్ర యూటీఎఫ్ కార్యదర్శి కే.విజయగౌరి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిషోర్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో సావిత్రి భాయిపూలే జయంతి సభ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి డ్రిగీ వరకు ఆమె జీవిత చరిత్రను పాఠ్యాంశంగా పెట్టాలని వారు అన్నారు. అనంతరం పలువురు ఉపాధ్యాయునులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జి.రామలక్ష్మి, పి.అప్పారావు, కే.ప్రసన్న, జే.వెంకటేశ్వరి, ఐ.వేణ మాధివి తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలానికి మంత్రి రాక

రణస్థలం, జనవరి 6 : రణస్థలం పంచాయతీలో నిర్వహించనున్నన జన్మభూమి కార్యక్రమానికి మంత్రి కిమిడి కళా వెంకటరావు ఆదివారం హాజరుకానున్నట్టు టీడీపీ నేతలు తెలిపారు. అలాగే ఎర్రవరం నుంచి వీఎన్‌పురం గ్రామానికి బీటీ రోడ్డు పనుల శంకుస్థాన చేయనున్నారు.

విద్యార్థినుల పరిస్థితిపై ఆరా

జి.సిగడాం, జనవరి 6: కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జరిగిన విద్యార్థినుల అస్వస్థత విషయమ్మై శనివారం రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ కొయ్యాన శ్రీవాణి ఆరా తీశారు. విద్యార్థినులు తీసుకున్న ఆహార పదార్థాలు, శానిటేషన్ వంటి వాటిపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.

నేడు మండల సమావేశం

జి.సిగడాం, జనవరి 6: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం మండల సర్వసభ్యసమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో బాసూరి శంకరరావు శనివారం తెలిపారు. ఎంపీపీ డొంక సూరీడమ్మ అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి అన్ని శాఖల మండల అధికారులు హాజరుకావాలన్నారు.

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి'

ధర్మవరం(ఎచ్చెర్ల), జనవరి 6: సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ మల్లిఖార్జునరావు అన్నారు. మండలంలోని ధర్మవరం గ్రామంలో శనివారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌కు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి జమదగ్ని, ఎంపీ డీవో మోహన్‌కుమార్, స్థానిక సర్పంచ్ యండ నాగరాజు, నీటి సంఘం అధ్యక్షుడు బాన్న రాంబాబు, ఉప సర్పంచ్ బాన్న వెంకటరావు, అల్లు సూర్యనారాయణ, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ముద్దాడ గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఎంపీపీ బీవీ రమణారెడ్డి, తహసీల్దార్ రామ్మోహనరావు, మండల టీడీపీ అధ్యక్షుడు బెండు మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పచ్చచొక్కాలకే పింఛన్‌లా?

పెంట (జి.సిగడాం), జనవరి 6: జన్మభూమి- మా ఊరు పేరుతో సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడమే తప్పా.. ఏ ఒక్క సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని పెంట గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు అధికారులను నిలదీశారు. మండలం పెంట గ్రామంలో జన్మభూమి కార్యక్రమం తహసీల్దార్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. గ్రామసభ నిర్వహిస్తున్న సమయంలో వైసీపీ నాయకులు కల్పించుకొని పచ్చచొక్కాలకే ప్రభుత్వ పథకాలు ఇస్తున్నారన్నాని ఆరోపించారు. అలాగే మదుపాం, నాగులవలస, గ్రామాలలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సిగటాపు కృష్ణవేణి, సిగటాపు గోవిందరావు, ఎంపీపీ డొంక సూరీడమ్మ, వైస్ ఎంపీపీ బాలబొమ్మ మహాలక్ష్మీ, నాయకులు కుమరాపు రవికుమార్, భూపతి శ్రీరామ్మూర్తి, గొల్లాజి, బి వెంకటేశ్వరరావు, పలిశెట్టి సూర్యనారాయణ, పలు శాఖల అధికారులు, ఈవోపీఆర్డీ భాస్కరమూర్తి, పలు శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కాలుష్యం కాటేస్తుంది

తిరుపతిపాలేం (రణస్థలం), జనవరి 6 : పైడిభీమవరం రసాయనిక పరిశ్రమల నుంచి వెలువడిన వాయు కాలుష్యానికి తిరుపతిపాలేం, సంచాం, పైడిభీమవరం పరిసర ప్రాంతాల ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని తిరుపతిపాలేం గ్రామానికి చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తిరుపతిపాలేం గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో అధికారులకు సమస్యను వివరించారు. అలాగే అర్జునవలస, వేల్పురాయి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కె.ధర్మారావు పాల్గొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొర్లె విజయ్‌కుమార్, తహసీల్దార్ కె.శ్రీరాములు, ఎంపీడీవో యూ.కుమార్‌పట్నాయిక్, వైఎస్ ఎంపీపీ దుమ్ము అశోక్, పిషని జగన్నాథంనాయుడు, రామినాయుడు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్



కుశాలపురం గ్రామ సభ దృశ్యం

సర్వీసు రోడ్డు లేక ఇక్కట్లు

కుశాలపురం గ్రామ సభలో ప్రజలు నిరసన

కుశాలపురం(ఎచ్చెర్ల), జనవరి 6 : జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న కుశాలపురం వద్ద సర్వీసు రోడ్డు లేకపోవడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం గ్రామంలో జన్మభూమి మా ఊరు గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. రోడ్డెక్కితే రాంగ్ రూట్ అంటూ పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక దశలో ప్రజలంతా జాతీయ రహదారిపై బైఠాయించేందుకు ప్రయత్నించగా, జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి సముదాయించడంతో శాంతించారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లి, జాతీయ రహదారి విభాగం అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని హామీనివ్వడంతో గొడవ సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిమిడి రామ్మోహనరావు, స్థానిక సర్పంచ్ బాడాన జనార్ధనరావు, ఎంపిటిసి సభ్యుడు పైడి గోవిందరావు, ఎచ్చెర్ల ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పైడి అన్నంనాయుడు, ఉప సర్పంచ్ పైడి మురళీధర్, లోక్‌సత్తా నాయకుడు పైడి అమ్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 70 వేలు ఎకరాల్లో ఆరుతడి పంటలు : ఆత్మ పీడీ ప్రమీల

అదపాక (లావేరు),జనవరి 6 : జిల్లాలో ఈఏడాది రబీ సీజన్‌లో 70 వేలు ఎకరాల్లో ఆరుతడి పంటలైన మొక్కజొన్న పెసర,మినుగులు తదితర పంటలను సాగు చేస్తున్నట్లు జిల్లా ఆత్మ పీడీ డి.ప్రమీల తెలిపారు. శనివారం మండలం అదపాకలో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడిని సాదించవచ్చు నన్నారు. ఈకార్య క్రమంలో మండల ప్రత్యేకాదికారి రత్నకుమార్,మండల ప్రత్యేక ఆహ్వానితులు ముప్పిడి సురేష్, ఏఎంసీ ఛైర్మన్ ఐ తోటయ్య దొర,జడ్పీటీసీ ప్రతినిది పిన్నింటి మధుబాబు, ఎంపీడీవో ఎం.కిరణ్ కుమార్ తహసీల్దార్ ఎస్.సుధాసాగర్, ఏవో ఆర్.అప్పారావు సర్పంచ్ కుమారి, జన్మ భూమి కమిటీ సభ్యులు ఎన్.చార్లెష్ తదితరులు పాల్గొన్నారు

బుడుమూరుకు శుద్ధజలం

బుడుమూరు (లావేరు),జనవరి 6 : మండలం బుడుమూరు గ్రామానికి త్వరలో శుద్ధజలం అందనున్నట్లు మండల ప్రత్యేక ఆహ్వానితులు ముప్పిడి సురేష్ అన్నారు. శనివారం మండలం బుడుమూరులో జన్మభూమి కార్య క్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కళావెంకటరావు స్వచ్ఛమైన తాగునీటిని అందించడానికి రూ. 100 కోట్లు నిధులను మంజూరు చేయించారన్నారు. అలాగే మండలం కొత్తకోట, గోవిందపురం గ్రామాల్లో కూడా జన్మ భూమి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, డ్వాక్రా మహిళలకు రుణాలు చెక్కులను అందజేశారు. కార్య క్రమంలో మండల ప్రత్యేకాదికారి రత్నకుమార్, తహసీల్దార్ సుధాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవలో ఏఎంసీ

లావేరు, జనవరి 6 : రైతు సేవలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ పని చేస్తుందని ఎచ్చెర్ల ఏఎంసీ ఛైర్మన్ ఇనపకుర్తి తోటయ్య దొర అన్నారు. శనివారం మండల కేంద్రం లావేరులో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధర రానియెడల తమ పంటను మార్కెట్ గోదాములో నిలువ ఉంచి సరుకు విలువలో 75 శాతం, గరిష్టంగా రూ 2లక్షలు వరకూ రుణం పొందవచ్చునన్నారు. ఇలా నిలువ చేసన సరుకును 270 రోజులు వరకు గోదాములో ఉంచు కోవచ్చునన్నారు.ఇలా నిలువ చేసిన సరుకునకు ప్రభుత్వం భీమా సదుపాయం కల్పించ బడిందన్నారు.ప్రభుత్వం మార్కెట్ కమిటీ ద్వారా కల్పిస్తున్న ఈసదుపాయాలను రైతులు అంది పుచ్చుకోవాలని ఏఎంసీ ఛైర్మన్ కోరారు. ఈకార్య క్రమంలో మండల ప్రత్యేక ఆహానితులు ముప్పిడి సురేష్, జడ్పీటీసీ ప్రతినిది పిన్నింటి మధుబాబు, ఎమ్పీడీఓ ఎం కిరణ్ కుమార్,ఎచ్చెర్ల ఏఎంసీ కార్యదర్షి బి రవికిరణ్, పర్యవేక్షకులు పి శ్రీనివాసరావు, టీడీపీ నాయుకులు డి శ్రీనివాసరావు,బి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

శివానీలో ఎల్ఎల్ఆర్ మేళా

చిలకపాలెం(ఎచ్చెర్ల), జనవరి 6: శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం)లో శనివారం ఎల్ ఎల్ఆర్ మేళా జరిగింది. ఈ కార్యక్రమంలో 194 మంది ఎల్ఎల్ఆర్ పొందారు. ఈ సందర్భంగా రవాణా శాఖ డీటీసీ సీహెచ్. శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చున్నారు. మోటారు వాహనాలను నడిపినవారు తప్పనిసరిగా లైసెన్స్‌లు పొంది ఉండాలన్నారు. హెల్మెట్ ధరించి మోటారు ద్విచక్ర వాహనాలను నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహనాల అధికారి రామ్‌కుమార్, ఏఎంవీఐ వెంకటరావు, ఏఎంవీఐ పార్వతి, శివానీ మేనేజ్‌మెంటు ప్రతినిధులు, శివానీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.మురళీకృష్ణ, పరిపాలనాధికారి వీఎస్ఆర్ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

9, 10 తేదీల్లో జన్మభూమి మండల స్థాయి క్రీడా పోటీలు

లావేరు,జనవరి 6 : ఈనెల 9,10 తేదీల్లో లావేరు జడ్పీ హైస్కూల్ ఆవరణలో జన్మ భూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో కబడీ,వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నట్లు ఎమ్పీడీవో ఎం కిరణ్ కుమార్ తెలిపారు.ఆసక్తిగల వారు లావేరు, వెంకటాపురం జడ్పీహైస్కూళ్లల్లో పని చేస్తున్న క్రీడోపాధ్యాయుల వద్ద, మండలంలోని అన్ని పంచాయితీ కార్యధర్శులు, వీఆర్ఓ వద్దను తమ పేర్లును నమోదు చేసు కోవచ్చునన్నారు. అలాగే ఈనెల 11న జన్మ భూమి అఖరు రోజున ఉదయం రంగవల్లి, తాడు ఆటలు, బొంగరాలు ఆట,గాలి పటాలు నాటికలు పాటలు,జానపదనృత్యాలు,హరిదాసు,ఎడ్లబండ్లు గంగిరెద్దుల ప్రధర్షణలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలి పొందని వారికి ఈనెల 11న బహుమతులను అందించడం జరుగు తుందన్నారు.

విద్యుదాఘాతానికి బడ్డీ దగ్ధం

లావేరు, జనవరి 6: మండలం బెజ్జిపురం ఎస్సీ కాలనీలో శనివారం ఉదయం విద్యుత్ షార్టు సర్క్యూట్‌తో జామి సురేష్‌కు చెందిన కిరాణా బడ్డీ దగ్ధమైంది. ఆస్థివిలువ సుమారు రూ.50 వేలు వరకూ ఉంటుందని అంచనా. దీంతో బాధితుడు లబోదిబో మంటున్నాడు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్

బొంతలకోడూరు(ఎచ్చెర్ల), జనవరి 6: మండలం బొంతలకోడూరు పంచాయతీ లావేటిపేట, రుప్పపేట గ్రామాల్లో విశాఖ డెయిరీ పాలు ఉత్పత్తి సంఘం బోనస్‌ను శనివారం పంపిణీ చేశారు. 89 మంది రైతులకు 74,800 రూపాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ డెయిరీ సూపర్‌వైజర్ వై. మోహనరావు, పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు లావేటి అన్నారావు, కార్యదర్శి లావేటి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 9440115929కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

స్వచ్ఛ ఆర్టీసీగా తయారుచేయండి

పాలకొండ రూరల్, జనవరి 6: స్వచ్ఛ ఆర్టీసీగా తయారు చేయడంలో ప్రతి ఒక్కరూ సహకరించ చాలని సక్రియాన్ విజిలెన్స్ విభాగం సీఎస్‌ఐ ఎం.రమణ కోరారు. శనివారం స్థానిక ఆర్టీసీ డిపోను సందర్శించారు. ఆర్టీసీ సెక్యూరిటీ అధికారులు సంస్థ ఆస్తులను పరిరక్షించడంలో ముఖ్యపాత్ర పోషించాలన్నారు. అనంతరం డిపోలో సిబ్బందితో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు.


పరిసరాలు పరిశుభ్రం చేస్తున్న సిబ్బంది

సంక్షిప్తం


రంగవల్లులను పరిశీలిస్తున్న దృశ్యం

ఆకట్టుకున్న రంగవల్లులు

పాలకొండ టౌన్: జనవరి 6: పెద కాపువీధి ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం రంగవల్లుల పోటీలు నిర్వహించారు. 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ఈ రంగవల్లికలను చైర్‌పర్సన్ పల్లా విజయ నిర్మల, వైస్ చైర్‌పర్సన్ ఎస్.మాడామణి, కమిషనర్ పి.బాలాజీప్రసాద్, కౌన్సిలర్ గుమ్మిడి సింహాద్రి, ఉపాధ్యాయులు పరిశీలించారు. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

గణిత ప్రదర్శన ఆలోచనలు పెంపొందిస్తుంది

పాలకొండ టౌన్, జనవరి 6: విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు ఆలోచన లను రేకెత్తించేందుకు గణిత ప్రదర్శనలు దోహదపడతాయని కౌన్సిలర్ గుమ్మిడి సింహాద్రి అన్నారు. శనివారం 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమం సందర్భంగా పెదకాపువీధి మోడల్ ప్రాథమిక పాఠశాలలో గణిత బోధనోపకరణాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులు సాయిఈశ్వర్, యామిని, ఐశ్వర్య, అజయ్, ఎ.ఈశ్వరరావు, వరలక్ష్మి, మణికంఠ, సూర్యమోహిని వివిధ రకాల గణిత కృత్యాలను తయారు చేసి ప్రదర్శించారు. వీటిని జన్మభూమి బృందం, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సభ్యులు పరిశీలించి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం టి.గోవిందరావు, ఉపాధ్యాయులు కేవీస్ ప్రసాదరావు, జి.వెంకటరావు, ఎం.సంపత్‌కుమార్, ఎన్.పద్మజ తదితరులు పాల్గొన్నారు.


గణిత ప్రదర్శనను తిలకిస్తున్న కౌన్సిలర్ తదితరులు

సినిమాలు

పాలకొండ
శ్రీరామ కళామందిర్ - ఒక్క క్షణం
శ్రీవెంకటగౌరి- ఎంసీఏ
వీరఘట్టం
బీఎంఆర్- ఒక్కక్షణం

ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

▸▸ జడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి


సీతంపేట రూరల్: మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి


పాలకొండ టౌన్: చింతాడలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి ప్రసాదరావు

సీతంపేట రూరల్, జనవరి 6: ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని జడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి పేర్కొన్నారు. కొండాడ పంచాయతీలో శనివారం 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హులైన గిరిజనులందరికీ పింఛన్లు అందిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ గృహకల్ప, గిరిపుత్రిక పథకాలను అర్హులకు అందిస్తున్నామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో తాగునీరు, రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి జన్మభూమి గ్రామసభలను నిర్వహిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు పి.రాజాబాబు, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు తోట ముఖలింగం, బిడ్డిక దమయంతినాయుడు, బిడ్డిక వెంకటరమణ, తహసీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

పాలకొండ టౌన్: ప్రజా సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమమని రాష్ట్ర పరిశీలకుడు, గిరిజన సంక్షేమ శాఖ ఎస్ఈ జీఎస్‌వీవీఎస్ఎస్ ప్రసాదరావు అన్నారు. చింతాడలో శనివారం జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి జన్మభూమి కార్యక్రమం దోహదపడుతుందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్క ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, బహిరంగ మలవిసర్జనకు దూరంగా ఉండాలని కోరారు. ఆర్డీవో ఆర్.గున్నయ్య మాట్లాడుతూ.. జన్మభూమి గ్రామసభలకు అన్ని శాఖల అధికారులు వస్తున్నారని, ఆయా శాఖల సమస్యలపై వినతులు ఇచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.వరప్రసాదరావు, ఎంపీడీవో తిరుపతిరావు, ఈవో పీఆర్డీ ఆనందరావు, ఏపీవో ఆర్.సాగర్, ఏపీఎం వై.నీలంనాయుడు తదితరులు పాల్గొన్నారు. బెజ్జి, పనుకువలస, దుగ్గి గ్రామాల్లో జడ్పీటీసీ సభ్యుడు సామంతుల దామోదరరావు ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సీహెచ్ ప్రసాదరావు, రామ చంద్రినాయుడు, శివ్వాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' బిల్లులు చెల్లించండి


భామిని: మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి

భామిని: ఉపాధి పనులు చేపట్టినా బిల్లుల చెల్లింపుల్లో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు వేతనదారులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం తాలాడ, పసుకుడి గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు' కార్యక్రమం నిర్వహించారు. దీనిపై మండల ప్రత్యేకాధికారి గార రమణమ్మ స్పందించి మాట్లాడుతూ.. బిల్లుల చెల్లింపులో జాప్యం వాస్తవమని, త్వరలోనే వేతనదారుల ఖాతాల్లో నగదు జమచేస్తామన్నారు. తాత్కాలిక సీనియర్ మేట్లతో గ్రామాల్లో పని కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.సత్యం, ఎంపీడీవో సీహెచ్ మల్లేశ్వరరావు, ప్రత్యేక ఆహ్వానితుడు ఎం.జగదీశ్వరరావు, రవి నాయుడు, ఏఈలు వి.రాజారావు, రామచంద్రరావు, బి.భాస్కరరావు, ఏపీఎం వై.రమణ, ఏపీవో ఆర్.బాబూరావు, తిరుమలరావు, జి.నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నగర పంచాయతీ చైర్‌పర్సన్ పల్లా విజయనిర్మల అన్నారు. శనివారం 15, 16, 17 వార్డుల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. అర్హులకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పట్టణంలో మౌలిక వసతులు కల్పనకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ పి.బాలాజీప్రసాద్, వైస్ చైర్‌పర్సన్ ఎస్.మాడామణి, కౌన్సిలర్లు తుమ్మగుంట అనూష, కడగల అనూరాధ, గుమ్మిడి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.


పాలకొండ టౌన్: గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న చైర్‌పర్సన్

మౌలిక సదుపాయాలు కల్పించండి


వీరఘట్టం: మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి ప్రసాదరావు

వీరఘట్టం: గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర జన్మభూమి-మాఊరు' ప్రత్యేకాధికారి ప్రసాదరావు కోరారు. రేగులపాడులో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని గ్రామాల్లో శత శాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. సర్పంచ్ వి.హేమావతి గజేంద్రనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వైవీశ్యామ్‌కుమార్, ఎంపీడీవో చంటిబాబు, తోటపల్లి ప్రాజెక్టు చైర్మన్ నిమ్మక పాండురంగ, జన్మభూమి కమిటీ సభ్యుడు కండాపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. హుస్సేనుపురం, పీవీఆర్‌పురం, చిదిమి గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు. ఎంపీడీవో ఎం.చంటిబాబు, తహసీల్దార్ ఎం.వీరమణ, ఏపీఎం రాము, నీటిపారుదలశాఖ ఏఈ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

4వ రోజుకు చేరిన రిలే దీక్షలు


రిలే దీక్షల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కళావతి

సీతంపేట రూరల్, జనవరి 6: బోయ, వాల్మీకి కులాలను ఎస్టీల జాబితాలో చేర్చ వద్దని కోరుతూ గిరిజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే దీక్షలు శనివారానికి నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఐటీడీఏ కార్యాలయం ఎదుట చేపటిన దీక్షలను ఎమ్మెల్యే వి.కళావతి సందర్శించి మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల్లో గిరిజనులు ఇప్పటికీ దుర్భర జీవనం సాగిస్తున్నారని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందడం లేదన్నారు. ఇటువంటి తరుణంలో బోయ, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల నిజమైన ఎస్టీలు తీవ్రంగా నష్టపోతారన్నారు. దీక్షా శిబిరాన్ని వైసీపీ నాయకురాలు రెడ్డి శాంతి సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో విజయనగరం జిల్లా గిరిజన ఐక్యవేదిక అధ్యక్షుడు సూర్యనారాయణ, నాయకులు హిమరక ప్రసాద్, ఎన్.కాంతారావు, పెంటయ్య, బిడ్డిక శ్రీను, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పూడికల తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


సిల్ట్‌ను తొలగిస్తున్న కార్మికులు

పాలకొండ టౌన్, జనవరి 6: పట్టణంలోని 12వ వార్డు బుడుకొండ వారి వీధిలో శనివారం పారిశుధ్య పనులు చేపట్టారు. వీధిలో పారిశుధ్య లోపంపై కౌన్సిలర్ శిల్లా బ్రహ్మజీ 'ఆంధ్రజ్యోతి సిటిజన్ వాయిస్'కు సమస్యను పంపగా శనివారం వచ్చిన కథనానికి కమిషనర్ బాలాజీ ప్రసాద్ స్పందించారు. పారిశుధ్య కార్మికులు సిల్ట్‌ను తొలగించి చెత్తా చెదారాన్ని తరలించారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9849002949 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

శ్రీకాకుళం

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం

గార , జనవరి 6 : రాష్ట్రంలో వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందని జన్మభూమి కమిటీ సభ్యులు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పొట్నూరు వైకుంఠరావు పేర్కొన్నారు. శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో తాగునీరు, సాగునీరు అందిస్తున్నామని... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. రైతురుణమాఫీ, మహిళా సంఘాలకు ప్రోత్సాహం, నిరంతర విద్యుత్, వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను రాయితీపై అందజేస్తూ వ్యవసాయాన్ని లాభసాటి చేస్తూ రైతులను ఆదుకుంటున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు.

సంక్షిప్తం



శ్రీకూర్మంలో తిరుప్పావై ప్రవచనాలు

గ్రామాల్లో ధనుర్మాస ఉత్సవాలు

గార , జనవరి 6 : మండలంలో పలు గ్రామాల్లో ధనుర్మాసం సందర్భంగా మేలుకొలుపు ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. బూరవెల్లిలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి భజన మండలి, సీతారామా భజన మండలి, ఉమారామలింగేశ్వర, షిర్డీ సాయి బాబా భజనమండలి ఆధ్వర్యంలో నగర సంకీర్తన చేపడుతున్నారు. శ్వేతగిరిపై వేణుగోపాల స్వామి , కళింగపట్నం శ్రీకోదండరామ స్వామి, కొర్లాం శ్రీవల్లభనారాయణస్వామి, అంపోలు అగస్తేశ్వరస్వామి దేవాలయాల్లో కూడ ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు.

● ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీకూర్మనాథాలయంలో తిరుప్పావై ప్రవచనాలు కొనసాగుతున్నాయి. ఆలయ స్థానాచార్యులు శ్రీభాష్యం పద్మనాభాచార్యులు ప్రవచనాలు గావిస్తున్నారు. భక్తులు అధికసంఖ్యలో హాజరవుతున్నారు..

ఓడీఎఫ్‌కు సహకరించండి

గార , జనవరి 6 : స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకుని బహిరంగ మలవిసర్జన లేని పంచాయతీగా కళింగపట్నంను గుర్తింపు తేవాలని సర్పంచ్ పొట్నూరు కృష్ణమూర్తి కోరారు.శనివారం మౌలిక వసతులు , సంక్షేమ కార్యక్రమాల అమలు దినం సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పంచాయతీలో 90శాతం కుటుంబాలు వ్యక్తిగత మరుగుదొడ్డిని కలిగి ఉన్నాయని... మిగిలిన వారు త్వరితగతిన నిర్మించుకోవాలన్నారు. పంచాయతీలో మౌలిక వసతులు కల్పనకు , అర్హులైన కుటుంబాల వారికి ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామన తెలిపారు. ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి , ఇతర ప్రజాప్రతినిధుల సహాయసహకారాలతో పంచాయతీని అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి కేవీ ప్రసాద్, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ కృష్ణమూర్తి

'జన్మభూమి'లో సమస్యలకు చరమగీతం

శ్రీకాకుళం సిటీ, జనవరి 6: ప్రజా సమస్యలను జన్మభూమితో చరమగీతం పాడుదామని ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పిలుపునిచ్చారు. శనివారం నగరపాలక సంస్థ పరిధిలోని 25వ డివిజన్ అరసవల్లితో పాటు 27, 42, 31వ డివిజన్లలో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాకుళం నగరంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు ఈ పర్యాయం పరిష్కారమవుతాయన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. జన్మభూమి బ్రోచర్లు అందజేశారు. మహిళలకు సామూహిక సీమంతాలు చేపట్టారు. నగర జన్మభూమి కమిటీ సభ్యుడు మాదారపు వెంకటేష్, తెలుగు నాగరత్నం, గుమ్మా నాగరాజు, ఇప్పిలి తిరుమలరావు, బరాటం గుప్త, జామి భీమశంకరరావు, చిట్టి నాగభూషణం, ముద్దాడ కృష్ణమూర్తినాయుడు, పాండ్రంకి శంకర్, గంగు నాగేశ్వరరావు, గుమ్మా రఘురాం శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

● గార మండలంలో

గార, జనవరి 6: సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచే జన్మభూమి గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు కె.సింహాచలం సూచించారు. శనివారం సతివాడ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గంగు ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. తహసీల్దారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని కోరారు. ప్రతీ కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకుని బహిరంగ మలవిసర్జనకు స్వస్తి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణానికి ఆర్థిక ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు యాళ్ల నారాయణమూర్తి, ఈవోపీఆర్డీ ఎస్.రామ్మోహన్‌రావు, మండల ఇంజనీరింగ్ అధికారి పి.గోవిందరావు, హౌసింగ్ ఏఈ ఎ.శంకరరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మీదేవి

● గొంటి పంచాయతీలో జరిగిన గ్రామసభలో ఎంపీడీవో పక్కి కాంతారావు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు ప్రజలు సహకరించాలని కోరారు. వాడాడ , తోణంగి గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి పట్నాయక్, వెలుగు ఏపీఎం జి.శ్రీధర్, ఎంఈవో మామిడి భాస్కరరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.







కిష్టప్పపేటలో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం...సంక్రాంతి కానుకలు అందిస్తున్న ఎంపీటీసీ సభ్యుడు శంకరరావు..సతివాడలో గ్రామసభ

● రూరల్ మండలంలో..

శ్రీకాకుళం రూరల్, జనవరి 6 : జన్మభూమి గ్రామసభలకు వినతులు వెల్లువెత్తాయి.నాలుగు గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు శనివారం నిర్వహిం చారు. ఎంపీపీ గొండు జగన్నాథరావు మా ట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథ కాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నా రు. కిష్టప్పపేట గ్రామాన్ని ఓడీఎఫ్‌గా తీర్చి దిద్దుదామన్నారు. గర్భిణీలకు సామూహిక సీ మంతాలు, లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చం ద్రన్న బీమా ధ్రువీకరణ పత్రాలు అందించారు.పాత్రునివలసలో సర్పంచ్ పంచిరెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో, అలికాంలో సర్పంచ్ రంది అప్పలస్వామి ఆధ్వర్యంలో, ఎస్ఎస్‌వలస(సిగడాం సింగువలస)లో సర్పంచ్ కంచు దశరథ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఎంపీడీవో బి.శైలజ, తహసీల్దారు పి. మురళీ, ఎంపీటీసీ శంకర్, సర్పంచ్ స్వాతి, గొండు చిన్నమ్ముడు పాల్గొన్నారు.

నిజాయితీగా పనిచేయండి

శ్రీకాకుళం లీగల్ : ప్యానల్ న్యాయవాదులు నిజాయితీతో పనిచేయాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మలగీతాంబ చెప్పారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్యానల్ న్యాయవాదుల రెండు రోజుల శిక్షణ శిబిరాన్ని సోమవారం న్యాయమూర్తి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరికీ న్యాయ సహాయం అందించాలని సూచించారు. న్యాయవాదులుగా ఉన్నవారికి ప్రత్యేకమైన శిక్షణ అవసరంలేదన్నారు. అయితే జాతీయ న్యాయసేవాధికార సంస్థ అందిస్తున్న పథకాలపై అవగాహన అవసరమన్నారు. అందుకోసం ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. తమ వద్దకు న్యాయం కోసం వచ్చే నిరుపేదలకు సమయం వృథా కాకుండా సేవలందించాలని ఆమె చెప్పారు. ఎప్పటికప్పుడు పలు కోర్టుల్లోని న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులను అనుసరిస్తుండాలన్నారు.చట్టాలను నిరంతరం అధ్యయనం చేయాలన్నారు. లేకుంటే న్యాయం అందిచడం సాధ్యం కాదన్న విషయాన్ని గుర్తించాలన్నారు. జిల్లా 4వ అదనపు న్యాయమూర్తి గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ప్యానల్‌న్యాయవాదులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ శిక్షణ జరుగుతోందన్నారు. విశాఖకు చెందిన మాస్టర్ శిక్షకులు ఆర్.శ్రీనివాసరావు, ఏలూరుకు చెందిన మాస్టర్ శిక్షకులు టి.సుబ్బారావు, జిల్లా 1వ అదనపు న్యాయమూర్తి బి..గౌతమ్‌ప్రసాద్, కుటుంబ న్యాయస్థానాల న్యాయమూర్తి కె.సుధామణి, శాశ్వత లోక్‌అదాలత్ అధ్యక్షులు సీబీ సత్యనారాయణ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి వరప్రసాద్, అదనపు సీనియర్ సివిల్ న్యాయమూర్తి వివేక్ ఆనంద్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి శాంతిశ్రీ, జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ దేవిరత్నకుమారి, అన్నెపు సత్యనారాయణ పాల్గొన్నారు.

'ఉపాధ్యాయ ఉద్యమాల ఆద్యుడు బాలకృష్ణమ్మ'

శ్రీకాకుళం సిటీ, జనవరి 6: విద్యారంగ, ఉపాధ్యాయ, సామాజిక సమస్యలన్నింటికీ పరిష్కారం మార్పు బాలకృష్ణమ్మ చూపిన పోరాట మార్గమే శరణ్యమని ఏపీటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు సన్నశెట్టి రాజశేఖర్ అన్నారు. పోరాట యోధుడు మార్పు ఐదో వర్ధంతి సందర్భంగా శనివారం ఏపీటీఎఫ్ జిల్లా కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సంస్మరణ సభలో రాజశేఖర్ మాట్లాడారు. పోరాటాల ప్రతిరూపమే బాలకృష్ణమ్మ అని అన్నారు. ధర్నా వంటి పోరాట రూపానికి ఆచరణలో గొప్పతనాన్ని తీసుకువచ్చిన పోరాట ధీరుడు అన్నారు. బతకలేని బడిపంతుల వ్యవస్థకు చరమగీతం పాడి బతుకు మెరుగుపడే రీతిని తీసుకువచ్చిన చరిత్రకారుడు అన్నారు. సీపీఎస్ వంటి దుర్మార్గమైన పథకాన్ని తొలిరోజుల్లోనే వ్యతిరేకించి పోరాడాలని పిలుపునిచ్చిన మార్గదర్శి బాలకృష్ణమ్మ అంటూ ఆయన చూపిన మార్గంలోనే నేటి తరం నడవాలన్నారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు టెంక చలపతిరావు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో సాగునీరు, తాగునీరు కోసం పోరాడిన ప్రజల మనిషి బాలకృష్ణమ్మ అన్నారు. ప్రజల పక్షపాతిగానే అమరత్వం చెందారన్నారు. సభ ప్రారంభానికి ముందు బాలకృష్ణమ్మ చిత్రపటానికి పూలమాలలతో, పుష్పాలతో ఫెడరేషన్ కార్యకర్తలు నివాళుర్పించారు. సమావేశంలో ఏపీటీఎఫ్ జిల్లా నాయకులు గురుగుబిల్లి బాలాజీరావు, వానా కామేశ్వరరావు, పి.ఆనందరావు, మెండ రామినాయుడు, బల్లెడ రవి, వైవీ రమణ, మొదలవలస కిరణ్, మైలిపల్లి వెంకటరమణ, జనార్దనరావు, బుడుమూరు నవీన్, సుమలత, అప్పారావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఏపీటీఎఫ్ నేతలు

ఫుట్‌బాల్ పోటీల్లో సత్తాచాటిన జిల్లా క్రీడాకారులు

శ్రీకాకుళం సిటీ, జనవరి 6: రాష్ట్ర సీనియర్ ఫుట్‌బాల్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తాచాటారు. విశాఖ పోలీస్ బారెక్స్‌లో ఈ నెల 3 నుంచి 6 వరకూ జరిగిన పోటీల్లో జిల్లా క్రీడాకారులు హోరా హోరీగా తలపడి ద్వితీయస్థానం సాధించారు, ఆటలో నైపుణ్యం కనబరిచిన ఎస్.అశ్విన్, సంతోష్, ప్రసా ద్‌లు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఆంధ్రా ప్రాబబుల్స్ జాబితాలో చోటు దక్కించుకున్నారు. క్రీడాకారులను పలువురు అభినందించారు.



సత్తాచాటిన క్రీడాకారులు వీరే

చంద్రన్న కానుకలను సద్వినియోగం చేసుకోండి

గార , జనవరి 6 : రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని గార ఎంపీటీసీ సభ్యుడు జల్లు రాజీవ్ పేర్కొన్నారు. శనివారం తాళ్లవలసలో చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ మాట్లాడుతూ పేదలు సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలన్న ఆశయంతో చంద్రబాబు కానుకలను అందజేశారని చెప్పారు. రైతు రుణమాఫీ, మహిళా సంఘాలకు రుణాలు, రైతు సంక్షేమం కోసం పథకాలు దేశానికే ఆదర్శమన్నారు.



కానుకలు అందిస్తున్న రాజీవ్

నరసన్నపేట



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈవో

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

సుందరాపురం/ వీఎన్‌పురం (నరసన్నపేట) జనవరి6: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నూతన విధానాన్ని అనుసరిస్తోందని డీఈవో ఎం.సాయిరాం అన్నారు. శనివారం సుందరాపురం ఉన్నత పాఠశాల, వీఎన్‌పురం ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. పదో తరగతిలో ఉత్తీర్ణత పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

సమస్యల పరిష్కార వేదిక 'జన్మభూమి'

ఉర్లాం/ సుందరాపురం/ తెలగవలస/ కేపీవలస (నరసన్నపేట) జనవరి6: గ్రామాల్లో సమస్యలు పరిష్కరించి, సర్పంచ్‌లకు గౌరవ స్థానాన్ని కల్పించడానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు జల్లు చంద్రమౌళి అన్నారు. శనివారం ఉర్లాం గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. డీఆర్డీఏ పీడీ కిషోర్‌బాబు మాట్లాడుతూ అధికారులు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సుందరాపురం, తెలగవలస గ్రామాల్లో పింఛన్లు మంజూరు చేయాలని కొందరు రగడ చేశారు. ఆధార్‌లో వయస్సు మార్పుడంతో పింఛన్లు రావడంలేదని అధికారులు చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ శిమ్మపార్వతి, జడ్పీటీసీ సభ్యురాలు చింతు శకుంతల, మండల ప్రత్యేకాహ్వానితులు శిమ్మ పాపినాయుడు, మండల ఉపాధ్యాక్షుడు చమళ్ల వామనమూర్తి, ఎంపీటీసీ సభ్యులు కొంక్యాన చలపతరావు, జన్మభూమి కమిటీ సభ్యులు అడపా చంద్రశేఖర్, పీస కృష్ణ, జామి వెంకట్రావు, శిమ్మ జగన్నాథం, బలగ భారతి, బలగ నాగేశ్వరరావు, సర్పంచ్‌లు ధర్మాన లక్ష్మి, సడగాన రమణమ్మ, జల్లు తిరుమలరావు ,వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.







ఉర్లాం జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న జల్లు చంద్రమౌళి, సారవకోట... మాట్లాడుతున్న డీపీవో కోటేశ్వరరావు, జలుమూరు..కూర్మనాథపురం జన్మభూమిలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి సాయిరాం

సారవకోట, జనవరి 6: సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమం ప్రభుత్వం అమలు చేసిందని మండల ప్రత్యేకాధికారి, జిల్లా పంచాయతీ అధికారి బి.కోటేశ్వరరావు అన్నారు. కేలవలస గ్రామంలో శనివారం నిర్వహించిన జన్మభూమి సభలో ఆయన పాల్గొని పాల్గొన్నారు. జన్మభూమి సందర్భంగా కోదడ్డపనసలో ఎంపీడీవో ఎ.జగదీశ్వరరావు ఆద్వర్యంలో స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దారు జామి ఈశ్వరమ్మ, సర్పంచ్‌లు, టీడీపీ నాయకులు సాదు చిన్నికృష్ణంనాయుడు, ఎం.చిన్నయ్య, కత్తిరి వెంకటరమణ, ఎస్.తిరుపతిరావు, పొడ్డిని రత్నాలునాయుడు పాల్గొన్నారు.

చీడివలస(పోలాకి), జనవరి 06: గ్రామాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించే వేదిక జన్మభూమి అని జిల్లా ప్రత్యేకాధికారి బాలకృష్ణ అన్నారు. శనివారం చీడివలస పంచాయతీలో సర్పంచ్ ముద్దాడ రాముసరోజిని అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అర్జీదారులు ఆందోళన చెందవద్దన్నారు. తహసీల్దార్ జెన్ని రామారావు, వ్యవసాయ శాఖ ఏవో సీహెచ్ వెంకటరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.ఆది నారాయణ, పంచాయతీ, రెవెన్యూ కార్యదర్శులు సరోజిని, ప్రగడ వేణు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేకాధికారి చేతుల మీదుగా చంద్రన్న సరకులు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు అధికారులు బహుమతులు అందజేశారు.

కూర్మనాథపురం (జలుమూరు), జనవరి 6: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే జన్మభూమి నిర్వహిస్తున్నట్టు మండల ప్రత్యేకాధికారి ఎం.సాయిరాం చెప్పారు. కూర్మనాథపురం గ్రామంలో శనివారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. రామయ్యవలసలో నిర్వహించిన కార్యక్రమంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.వాసుదేవరావు, ఈవోపీఆర్డీ కె.అప్పలనాయుడు, విద్యుత్ ఏఈ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎ.నాగభూషణరావు, ఏపీవో ప్రేమలత, కూర్మనాధపురం రామయ్యవలస సర్పంచ్‌లు రామలక్ష్మి, శిమ్మ గరికమ్మ, జన్మభూమి కమిటీ సభ్యులు బి.బాలకృష్ణ పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతే...

మర్రివలస (జలుమూరు), జనవరి 6: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జన్మభూమి కమిటీ మండల సభ్యుడు బగ్గు గోవిందరావు అన్నారు. మర్రివలస గ్రామంలో శనివారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చంద్రన్న సరుకులు పంపిణీ చేశారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి బగ్గు లక్ష్మణరావు, తహసీల్దారు కె.ప్రవల్లికప్రియ, ఏఎస్వో బి.సుధాకర్, విద్యుత్ సబ్‌ఇంజనీరు రమేష్, పశు వైద్యాధికారి ఎస్.లీలారాణి, ఎంఈవో బి.మాధవరావు, హౌసింగ్ వర్క్‌ఇన్‌స్పెక్టరు రామకృష్ణ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రియంవద పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ఉర్లాం (నరసన్నపేట) జనవరి 6: జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం ఉర్లాం ఉన్నత పాఠశాలలో చేపట్టిన సాంస్కృతిక కార్యాక్రమాలు అలరించాయి. తెలుగు జానపదగేయాలకు విద్యార్థులు చేసిన అభినయాలు ఆకట్టుకున్నాయి. కూచిపూడి, భరతనాట్యాలు అలరించాయి. అలాగే వివిద పోటీల్లో గెలుపొందని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కిషోర్‌బాబు తోపాటు వివిధ శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థినుల నృత్య ప్రదర్శన

శిలాశాసనాన్ని సందర్శించిన కలెక్టర్

దీర్ఘాశి (పోలాకి) జనవరి 6: దీర్ఘాశి జన్మభూమి కార్యక్రమానికి విచ్చేసిన కలెక్టర్ ధనుంజయరెడ్డి ఎమ్మెల్యే బగ్గుతో కలిసి 9వ శతాబ్దం నాటి శిలాశాసనాన్ని పరిశీలించారు. ప్రత్యేకాధికారి దామోదరరావు, ఎంపీడీవో అలివేలు మంగమ్మ ఆయన వెంట ఉన్నారు. శిలా శాసన ప్రాంతంలో జ్ఞానమందిరం కోసం నిధులు మంజూరు చేయాలని గ్రామపెద్దలు కలెక్టర్‌కు వినతి సమర్పించారు. అలాగే భవానీ దుర్గాగిరి అమ్మవారిని కలెక్టర్, ఎమ్మెల్యే దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే స్థానిక ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన నిర్వహణపై ఆరా తీశారు. అలాగే సాధికార మిత్రలకు ప్రభుత్వం అందించిన పుస్తకాలను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీమంతం కార్యక్రమంలో కలెక్టర్, ఎమ్మెల్యే పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడికి సన్మానం

దీర్ఘాశి గ్రామ విశ్రాంత ఉపాధ్యాయుడు, రామలింగేశ్వర ఆధ్యాత్మిక సత్సంగ సంఘం కార్యదర్శి మెండ సన్యాసిరాజును కలెక్టర్ ధనుంజయరెడ్డి, ఎమ్మెల్యే సన్మానించారు.

స్థానికంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి దామోదరరావు, డీఎంహెచ్‌వో తిరుపతిరావు, డైరెక్టర్ ఎస్.వసంతకుమారి, డా.ప్రవీణ్‌కుమార్, వంశధార ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు ఎంవీ నాయుడు, పార్టీ అధ్యక్షుడు కిల్లివేణు, ఏఎంసీ చైర్మన్ బైరి భాస్కరరావు, సర్పంచ్ పల్లి ఝాన్సీరాణి పాల్గొన్నారు.



సన్యాసిరాజును సన్మానిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

మరుగుదొడ్ల నిర్మాణానికి సహకరించండి

మండల సర్వసభ్య సమావేశం

సారవకోట, జనవరి 6: మండలంలో శత శాతం మరుగుదొడ్ల నిర్మాణానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు సహకరించాలని ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించి బిల్లులు పెండింగ్‌లో లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 2,058 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మంజూరయ్యాయని వెలుగు ఏపీఎం కె.ఈశ్వరరావు చెప్పారు. పంచాయతీ సర్పంచ్‌లకు గౌరవ వేతనాలు మంజూరు చేయాలని బద్రి సర్పంచ్ మెండ బాలసూర్యప్రసాదరావు కోరారు. ఇంకుడు గుంతలకు, మరుగుదొడ్ల నిర్మాణాలకు బిల్లులు చెల్లించకపోవడం శోచనీయమని పలువురు సభ్యులు ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి రూ.1.23 కోట్లు రావల్సి ఉందని, ఈ నిధులు విడుదలైన వెంటనే బిల్లులు చెల్లిస్తామని ఉపాధి ఏపీవో సమాధానమిచ్చారు. సమావేశంలో ఎంపీడీవో ఎ.జగదీశ్వరరావు, తహసీల్దారు జామి ఈశ్వరమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కొండాల జయలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగభూషణరావు ఏవో ఎల్.మురళీధర్, ఐసీడీఎస్ సీడీపీవో చింతాడ ఇందిర, నీటిపారుదల శాఖ ఏఈ శిమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ కూర్మినాయుడు

సంక్షిప్తం



ప్రాజెక్టు పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మార్చి నాటికి ఇంటింటా తాగునీరు

అచ్యుతాపురం (జలుమూరు) జనవరి 6: అచ్యుతాపురం వద్ద నిర్మిస్తున్న తాగునీటి ప్రాజెక్టు పనులు వేగవంతం చేసి మార్చి నాటికి గ్రామాల్లో ఇంటింటా కుళాయిలు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆదేశించారు. రూ.28 కోట్లతో నిర్మిస్తున్న తాగునీటి ప్రాజెక్టు పనులను ఆయన శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వచ్చే వేసవి నాటికి గ్రామాలకు పూర్తి స్థాయిలో తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని గుత్తేదారుకు, సంబంధిత అధికారులకు ఆదేశించారు.



రికార్డులు పరిశీలిస్తున్న శోభన్

రుణమాఫీ వర్తించని రైతులు దరఖాస్తు చేసుకోండి

అల్లాడ (జలుమూరు), జనవరి 6: బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు తీసుకుని, రుణమాఫీ వర్తించని రైతులు ఈనెల 11 లోగా సంబంధిత ఏవోకు దరఖాస్తు చేసుకోవాలని రైతు సాధికార సంస్థ ప్రత్యేక అధికారి కె.ఎస్.శోభన్ తెలిపారు. అల్లాడ ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకులో వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతుల వివరాలు శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అల్లాడ ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకులో వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులకు బ్యాంకు మేనేజరు తప్పిదం వల్ల రుణమాఫీ వర్తించలేదన్నారు. ప్రజాప్రతినిధులు చేసిన సూచనల మేరకు బ్యాంకును సందర్శించి పరిస్థితులను సమీక్షిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ పరిశీలనలో వ్యవసాయాశాఖ జేడీ కార్యాలయ ఏవో వెంకటరమణ, జలుమూరు ఏవో డి.విజయభాస్కరరావు, అల్లాడ ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు మేనేజరు ఎస్‌వీఎన్ పట్నాయక్ ఉన్నారు.

బాలకృష్ణమ్మ ఉపాధ్యాయలోకానికే ఆదర్శం

నరసన్నపేట, జనవరి 6: మార్పు బాలకృష్ణమ్మను ప్రతి ఉపాధ్యాయుడు ఆదర్శంగా తీసుకోవాలని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యాక్షుడు బి.కేశవరావు అన్నారు. శనివారం మార్పు బాలకృష్ణమ్మ ఐదో వర్ధంతి స్థానిక బోర్డు ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నిర్మలమ్మ, సంఘ నాయకులు రామారావు, లక్ష్మీనారాయణ, రామదాసు, వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు



సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

తెలగవలస (నరసన్నపేట) జనవరి 6: తెలగవలస గ్రామంలో ఎంపీపీ శిమ్మ పార్వతీ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు చింతు శకుంతల, ఎంపీడీవో విద్యాసాగర్, సర్పంచ్ ధర్మాన లక్ష్మి, శిమ్మ పాపినాయుడు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులకు ఈనెల 3న, ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు ఈనెల 1న బుక్ చేసినవారికి శుక్రవారం పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి ఏసీ/డీటీఎస్ - 10
రాజేశ్వరి ఏసీ/డీటీఎస్ - ఎంసీఏ
శ్రీవెంకటేశ్వర ఏసీ/డీటీఎస్ - మెంటల్
శ్రీలక్ష్మి ఏసీ/డీటీఎస్ - 2కంట్రీస్